ఆంధ్ర సచిత్ర వారపత్రిక

18-5-79
75 పైసలు





జగపతి ఆర్ట్ పిక్చర్స్
ముద్దుల కొడుకు
ఈస్ట్‌మన్‌కలర్
నిర్మాత-దర్శకుడు: వి.బి. రాజేంద్రప్రసాద్ B.Sc.,
SAGAPATHI
అన్నపూర్ణ

NEW!
NON-SOGGY
BLUE DETERGENT CAKE
AVIX







అదనంగా తెల్లదనాన్ని అందిస్తుంది

ముద్దగా అయిపోని
ఎవిక్స్
నీలిరంగు డిటర్జెంట్ కేక్
చాలాకాలం ఆటివచ్చేది

ఎవిక్స్ బట్టలకు తెల్లదనాన్ని, తళతళను
కలిగించేందుకు సరికొత్త మార్గం.
ఎవిక్స్ తో మురికి వదిలి పోతుంది.
ఎవిక్స్ లో తెల్లదనాన్ని అందజేసే శక్తి
వంతమైన పదార్థం ఉంది. అది మీ
బట్టలకు అంతకు ముందెన్నడూ లేనంత
తెల్లదనాన్ని, తళతళను సమకూరుస్తుంది.
ఎవిక్స్ ప్రత్యేకంగా [illegible]
అది ముద్దగా కాదు, గరుకుగా అయిపోదు.
ఎవిక్స్ ఒకే ముక్కలా ఉంటుంది గనక
పూర్తిగా అరిగిపోయేదాకా [illegible]
ఎవిక్స్ తో మీరు ఎక్కువ బట్టలను ఉతికి
[illegible] పొదుపుచేసే అనువు. నిజానికి
డిటర్జెంట్ సబ్బు బిళ్ళలు అలా ఉండాలనేగా
మీరు కోరుకునేది—అందుకే [illegible] కొనండి.

CHAITRA-G-57 TEL







ఆంధ్రపత్రిక వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులు గారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
[1938 - 1972]

శుక్రవారం : 18-5-'79
సిద్ధార్థి నామ సం. వైశాఖ బ. సప్తమి
సంపుటము 72 : సంచిక 36

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

*

పోస్టేజీతో ఏడాది చందా రు. 41-60
ఆరు మాసాల చందా రు. 20-80
విడి ప్రతి వెల 75 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక



విముక్తి ...
ఇది ఒక పొందరాని ... 16
జీవిత మాధుర్యం ... 20

వ్యాసాలు, శీర్షికలు :


లోకంలోకథ-4, దర్శనఫలం, ఉత్తరాలు-6, ఎరికసీటితో పొలిటిక్స్ తయారీ-10, కొత్తలం నుహా బాదం-19, ఆంధ్రాలదే అధ్యయనం-23, సినిమా-26, శ. ప. శ. పేజీ-28, బాపూ రమణతో ఇంటర్వ్యూ-30, పిల్లాజీని డైరీ-44, సామెతల కథలు, వార ఫలం-46 హైదరాబాద్ నోట్‌బుక్-48, బొమ్మల వలపోలు-49, అవీ-ఇవీ-అన్నీ-50.

"నా కుటుంబానికి తగిన సంపూర్ణ ఆరోగ్య పానీయం:

ఒక్క

కాంప్లాన్

మాత్రమే శరీరానికి కావలసిన 23 అతి ముఖ్యమైన ఆహారాలను సంపూర్ణంగా కలిగి ఉంది.



ఒక్క కాంప్లాన్ లోనే, బలం, శక్తి కోసం ప్రతి రోజూ శరీరానికి కావలసిన ప్రొటీనులు, కార్బొహైడ్రేట్లు, ఖనిజ లవణాలు, విటమినులు, ఇతర ముఖ్యమైన ఆహారాలు శాస్త్రీయంగా కూర్చబడిన పాళ్లలో ఉన్నాయి.

గుర్తుంచుకోండి, సంపూర్ణ పోషణ కోసం డాక్టర్లు కాంప్లాన్ నే ఎక్కువగా సిఫార్సు చేస్తున్నారు.


కాంప్లాన్ సాధారణ రుచిలోనూ, చాకలెట్, ఏలకాయ-కుంకుమపువ్వు, పిల్లలు ఇష్టపడే స్ట్రాబెర్రి వంటి కమ్మని రుచుల్లోనూ కూడా లభిస్తుంది!

సంపూర్ణమైనది



కాంప్లాన్ సంపూర్ణ ఆరోగ్య పానీయం

CHSGC.18-234 TEL



యోగ్యతా పరీక్ష

"ఉర్వి కపురంబు పోల్కె పొలిక నుండు" అని వేమన్న చెప్పినట్లు మనుష్యులందరూ ఒక్క మాదిరిగానే కానవస్తారు. ఎవ్వరు యోగ్యులో, ఎవ్వరు అయోగ్యులో నిర్ణయించలేము. కొందరు యోగ్యులుగా పైకి కనిపించినా, గుణాలను బట్టి అయోగ్యులు కావచ్చు. కొందరు అయోగ్యులని మనం భ్రాంతి పడినా–వాస్తవానికి వారు యోగ్యులయియే ఉండవచ్చును.

యథార్థాన్ని కనిపెట్టడానికి ఒక చక్కని సూత్రం విజ్ఞులు నిర్ణయించారు.

"యథా చతుర్భిః కనకం పరీక్ష్యతే
నికర్షణచ్ఛేదన తాప తాడనైః,
తథా చతుర్భిః పురుషః పరీక్ష్యతే
శ్రుతేన శీలేన కులేన కర్మణా"

ఆ పరీక్షావిధానం పై శ్లోకంలో చక్కని ఉదాహరణతో కూడా వివరించబడింది. బంగారపు మంచి చెడ్డలను తెలుసుకోడానికి – అంటే అది మాయ బంగారమో, మంచి బంగారమో యథార్థాన్ని గ్రహించడానికి గీటురాతిపయిగాని, పలకపైనిగాని గీటు పెట్టాలి. ముక్కలు చెయ్యాలి. నిప్పులో కాల్చాలి. అనువదిమ్మపై పెట్టి సుత్తితో సాగగొట్టాలి. ఇలా నాలుగు రీతుల పరీక్షిస్తేనేగాని దాని మంచి చెడ్డలు తెలియవు. ఆ విధంగానే మనుష్యుల యోగ్యతా యోగ్యతలను నిర్ణయించడానికి నాలుగు పద్ధతులున్నవి. అవి మంచి పాండిత్యం, శీలం, ఉత్తమవంశం, చేసే పని అనేవి. శాస్త్రాదులలో మంచి జ్ఞానం సంపాదించిన వారికి యుక్తాయుక్త వివేకం ఉంటుంది. అందువల్ల వారిలో యోగ్యత ఉండవచ్చు. కాని, కొందరు ఎంత విద్వాంసులైనా, వారి శీలం యోగ్యమైనది కాకపోతే– అట్టి విద్వాంసులను యోగ్యులని చెప్పలేము. మానవునికి యోగ్యతను కల్పించడానికి వారు జన్మించిన వంశం కూడా కారణమవుతుంది. ఉత్తమ వంశంలో – ఏ జాతిలోనైనా సరే– పుట్టినవారు ఉదారులుగాను, యోగ్యులుగాను ఉంటారు వారికి నీచమైన బుద్ధులు పట్టవు

వారు, వారుచేసే పనులనుబట్టి కూడా యోగ్యతా యోగ్యతలను నిర్ణయించడం సాధ్యపడుతుంది. అయోగ్యుడు, నలుగురూ నిందించే చెడ్డపనులనే – పరహింసాదులనే చేస్తూ ఉంటాడు. వానికి మంచి పనులు చేసే సంకల్పం ఉండదు – ఎవరైనా మంచి పని ప్రారంభిస్తే దానిని పాడుచెయ్యడానికే యత్నిస్తాడు. యోగ్యుడైనవాడు మంచి పనులనే చేస్తాడు. మంచి కార్యములు చేసేవారికి సహాయపడతాడు చెడు కార్యాల జోలికి పోనేపోడు.

పయివానిని – నాలుగింటినిబట్టి మనం మనుష్యుల యోగ్యతా యోగ్యతలను నిర్ణయించ వచ్చును. ●

ఉత్తరాలు

ముఖచిత్రం

27 4 79 'పత్రిక' పై మధుర మనోహర సుందరవారి కుమారి, దీప ముఖ చిత్రం మా హృదయాలను గిలిగింతలు పెట్టింది! అందుకే ఈ పత్రిక మా ముంగిట వాలిన వెంటనే ముఖ పత్రం ప్రేమంతో మా గోషను కుర్చుంది!

ఎం డి ఖాదర్ హుసేన్, ఎం డి పర్వేజా హుసేన్, ఎం. డి. ఫిరోజా హుసేన్, (కవలి)

* * *

27 4 79 వ తేదీ సంచిక 'దీప' ముఖచిత్రం చాలా ఆకర్షణీయముగా ఉంది.

వి. లక్ష్మణ శాస్త్రి, (భీమవరం)

* * *

27 4 79వ తేదీ సంచికపై ప్రచురించిన ముఖ చిత్రం చాలాచాలా బాగుంది. ఈ పత్రిక "నటి దీప"తో దీపంలాగ వెలిగినట్లుండి, క్రొత్త కళ వచ్చినట్లుండి, ఆకర్షనీయుంగా, మనోహరముగాఉండి, మాకళ్ల ఎదుట వచ్చినాట్లాగినట్లుంది.

వెంకుమహాంతి మన్మథపట్నాయక్,
వెంకుమహాంతి రజేష్‌పట్నాయక్, (బరంపురం)

* * *

4 5 79వ తేదీ ముఖ చిత్రం ... హాసన్‌తో వెలువడిన మా అభిమాన ఆంధ్ర సచిత్ర వార పత్రిక చాల త్వరగా ఈ వారం మాకు అందచేసి నందున మీకు మా హృదయపూర్వక ధన్యవాదాలు.

వెంకుమహాంతి రజేష్ పట్నాయక్, వెంకుమహాంతి మన్మథపట్నాయక్, భీమారావుపేట, (బరంపురం)

సీరియల్

27 4 79న వెలువడిన ఆంధ్ర సచిత్ర వార పత్రికలోని "జీవిత మాధుర్యం" యర్రగుంట్ల వరలక్ష్మీదేవిగారు రచించిన సీరియల్ కథ మాకు ఎంతగానో నచ్చుతుంది. ప్రెసిడెంటుగారి అబ్బాయి (పెద్ద కథ) బాగుంది.

ఆర్. రఘుభీర్‌సింగ్, ఆర్. సుగుణబాబు, (ఏలూరు.)

లోకం పోకడ

27 4 79 ఆంధ్ర సచిత్ర వార పత్రిక దీప ముఖచిత్రంతో వెలువడిన సంచికలో, వ్యూమెన్ గారి లోకం పోకడ, భుట్టో గురించి వ్యాసం విజ్ఞానదాయకంగా ఉంది. కార్టూన్లు కడుపుబ్బ నవ్వించాయి. కవితలు బాగున్నాయి.

కె జి. హేమలత, కె జి. సరళకుమారి (కుప్పం.)

కథలు

'దీప' ముఖ చిత్రంతో వెలువడిన ఆంధ్రసచిత్ర వార పత్రికలోని "కోటి గుణితం దివిదాయేత్" కథ చదివాను. ఈ కథలో డ్రైవర్ అప్పలరాజు పాత్రలో ఎంచితరం.చాలా ఉన్నత స్థాయిలో చిత్రీకరించబడింది. మంచితనానికి తగిన ప్రతి ఫలం ఉంటుందని ఈ కథ ద్వారా నిరూపించబడింది. రఘు యొక్క ప్రయాణం చదువుతూ చివరకు లతను ఐ ఎ ఎస్. పరీక్ష వ్రాయగలుగుతాడా లేదా అనే విషయం వరకు సస్పెన్స్‌లో ఉంచి, చక్కగా వర్ణించారు రచయిత్రి శ్రీమతి టి వీరలక్ష్మిగారు ఇలాంటి ఉదాత్తమైన, నీతిదాయకమైనటువంటి మంచి కథలకు మీ పత్రికలో ఎప్పుడూ స్థానముంటుందని ఆశిస్తున్నాను.

కాశం రమేష్, పరకాల —(వరంగల్.)


డాక్టర్ ఊర్మిళ

రాజ్యలక్ష్మి ముఖచిత్రంగా వెలువడిన 13.4.79 నాటి ఆంధ్రపత్రికలోని "ఊర్మిళతో ఇంటర్వ్యూ" ఎంతో ఆసక్తిదాయకంగా యుండినది. ఇంగ్లండ్‌లో జీవన విధానం అక్కడి పరిసరాలు మొదలగు ఎన్నో తెలియని విషయాలను ఈ ఇంటర్వ్యూల ద్వారా తెలుసుకున్నాను.

ఎ. పి. పుల్లారెడ్డి, (గుత్తి) ●

"నా కుటుంబానికి తగిన సంపూర్ణ ఆరోగ్య పానీయం:

ఒక్క కాంప్లాన్ మాత్రమే శరీరానికి కావలసిన 23 అతి ముఖ్యమైన ఆహారాలను సంపూర్ణంగా కలిగి ఉంది.



ఒక్క కాంప్లాన్ లోనే, ఎదుగుదల, శక్తి కోసం ప్రతి రోజూ శరీరానికి కావలసిన ప్రోటీనులు, కార్బోహైడ్రేట్‌లు, ఖనిజ లవణాలు, విటమినులు, ఇతర ముఖ్యమైన ఆహారాలు శాస్త్రీయంగా కూర్చబడిన మోతాదులో ఉన్నాయి.


గుర్తుంచుకోండి, సంపూర్ణ పోషణ కోసం డాక్టర్లు కాంప్లాన్‌నే ఎక్కువగా సిఫార్సు చేస్తున్నారు.

కాంప్లాన్ సాదాగా రుచిలోనూ, చాకలేట్, ఏలకులు-జీడిపప్పు, పిల్లలు ఇష్టపడే స్ట్రాబెర్రీ వంటి కమ్మని రుచుల్లోనూ కూడా లభిస్తుంది!

సంపూర్ణమైనది



కాంప్లాన్ సంపూర్ణ ఆరోగ్య పానీయం



యోగ్యతా పరీక్ష

"ఉప్పు కప్పురంబు నొక్క పోలిక నుండు" అని వేమన్న చెప్పినట్లు మనుష్యులందరూ ఒక్క మాదిరిగానే కానవస్తారు. ఎవ్వరు యోగ్యులో, ఎవ్వరు అయోగ్యులో నిర్ణయించలేము. కొందరు యోగ్యులుగా పైకి కనిపించినా, గుణాలను బట్టి అయోగ్యులు కావచ్చు. కొందరు అయోగ్యులని మనం భ్రాంతి పడినా—వాస్తవానికి వారు యోగ్యులయియే ఉండవచ్చును.

యథార్థాన్ని కనిపెట్టడానికి ఒక చక్కని సూత్రం విజ్ఞులు నిర్ణయించారు.

"యథా చతుర్భిః కనకం పరీక్ష్యతే
నికర్షణచ్ఛేదన తాప తాడనైః,
తథా చతుర్భిః పురుషః పరీక్ష్యతే
శ్రుతేన శీలేన కులేన కర్మణా"

ఆ పరీక్షావిధానం పై శ్లోకంలో చక్కని ఉదాహరణతో కూడా వివరించబడింది. బంగారపు మంచి చెడ్డలను తెలుసుకోడానికి — అంటే అది మాయ బంగారమో, మంచి బంగారమో యథార్థాన్ని గ్రహించడానికి గీటురాతిపయిగాని, పలకపైనిగాని గీటు పెట్టాలి. ముక్కలు చెయ్యాలి. నిప్పులో కాల్చాలి. అనువదిమ్మపై పెట్టి సుత్తితో సాగగొట్టాలి. ఇలా నాలుగు రీతుల పరీక్షిస్తేనేగాని దాని మంచి చెడ్డలు తెలియవు. ఆ విధంగానే మనుష్యుల యోగ్యతా యోగ్యతలను నిర్ణయించడానికి నాలుగు పద్ధతులున్నవి. అవి మంచి పాండిత్యం, శీలం, ఉత్తమవంశం, చేసే పని అనేవి. శాస్త్రాదులలో మంచి జ్ఞానం సంపాదించిన వారికి యుక్తాయుక్త వివేకం ఉంటుంది. అందువల్ల వారిలో యోగ్యత ఉండవచ్చు. కాని, కొందరు ఎంత విద్వాంసులైనా, వారి శీలం యోగ్యమైనది కాకపోతే—అట్టి విద్వాంసులను యోగ్యులని చెప్పలేము. మానవునికి యోగ్యతను కల్గించడానికి వారు జన్మించిన వంశం కూడా కారణమవుతుంది. ఉత్తమ వంశంలో - ఏ జాతిలోనైనా సరే- పుట్టినవారు ఉదారులుగాను, యోగ్యులుగాను ఉంటారు. వారికి నీచమైన బుద్ధులు పట్టవు.

వారు, వారుచేసే పనులనుబట్టి కూడా యోగ్యతా యోగ్యతలను నిర్ణయించడం సాధ్యపడుతుంది. అయోగ్యుడు, నలుగురూ నిందించే చెడ్డపనులనే - పరహింసాదులనే చేస్తూ ఉంటాడు. వానికి మంచి పనులు చేసే సంకల్పం ఉండదు — ఎవరైనా మంచి పని ప్రారంభిస్తే దానిని పాడుచెయ్యడానికే యత్నిస్తాడు. యోగ్యుడైనవాడు మంచి పనులనే చేస్తాడు. మంచి కార్యములు చేసేవారికి సహాయపడతాడు. చెడు కార్యాల జోలికి పోనేపోడు.

పయివానిని — నాలుగింటినిబట్టి మనం మనుష్యుల యోగ్యతా యోగ్యతలను నిర్ణయించవచ్చును.

ఉత్తరాలు

ముఖచిత్రం

27 4 79 "పత్రిక" పై మధుర మనోహర సుందరవారి కుమారి, దీప ముఖ చిత్రం మా హృదయాలను గిలిగింతలు పెట్టింది! అందుకే ఈ పత్రిక మా ముంగిట వాలిన వెంటనే ముఖ పత్రం ప్రేమయి మా గోష్ఠిని ఒర్పబడి!

ఎం డి ఖాదర్ హుసేన్, ఎం డి పర్వేజా హుసేన్, ఎం డి ఫిరోజా హుసేన్, (కావలి)

* * *

27 4 79 వ తేదీ సంచిక 'దీప' ముఖచిత్రం చాలా ఆకర్షణీయముగా ఉంది.

బి. లక్ష్మణ శాస్త్రి, (భీమవరం)

* * *

27 4 79వ తేదీ సంచికపై ప్రచురించిన ముఖ చిత్రం చాలాచాలా బాగుంది ఈ పత్రిక "పటి దీప"తో దీపంలాగ వెలిగినట్లుండి, క్రొత్త కళ వచ్చినట్లుండి, ఆకర్షణీయంగా, మనోహరముగాఉండి, మాకళ్ళ ఎదుట వచ్చినాట్లాగినట్లుంది.

వెంకుమహంతి మన్మథపట్నాయక్,
వెంకుమహంతి రజేష్‌పట్నాయిక్, (బరంపురం)

* * *

4 5 79వ తేదీ ముఖ చిత్రం కంహాసన్‌తో వెలువడిన మా అభిమాన ఆంధ్ర సచిత్ర వార పత్రిక చాల త్వరగా ఈ వారం మాకు అందచేసినందున మీకు మా హృదయపూర్వక ధన్యవాదాలు.

వెంకుమహంతి రజేష్ పట్నాయక్, వెంకుమహంతి మన్మథపట్నాయక్, భీమారావుపేట, (బరంపురం)

సీరియల్

27 4 79న వెలువడిన ఆంధ్ర సచిత్ర వార పత్రికలోని "జీవిత మాధుర్యం" యర్రగుంట్ల వరలక్ష్మీదేవిగారు రచించిన సీరియల్ కథ మాకు ఎంతగానో నచ్చుతుంది. ప్రెసిడెంటుగారి అబ్బాయి (పెద్ద కథ) బాగుంది.

ఆర్. రఘుబీర్‌సింగ్, ఆర్ సుగుణబాబు, (ఏలూరు)

లోకం పోకడ

27 4 79 ఆంధ్ర సచిత్ర వార పత్రిక దీప ముఖచిత్రంతో వెలువడిన సంచికలో, వుమెన్ గారి లోకం పోకడ, భుట్టో గురించి వ్యాసం విజ్ఞానదాయకంగా ఉంది. కార్టూన్లు కడుపుబ్బ నవ్వించాయి. కవితలు బాగున్నాయి.

కె జి. హేమలత, కె జి. సరళకుమారి (కుప్పం.)

కథలు


'దీప' ముఖ చిత్రంతో వెలువడిన ఆంధ్రసచిత్ర వార పత్రికలోని "కోటి గుణితం దివిదాయత్" కథ చదివాను. ఈ కథలో డ్రైవర్ అప్పలరాజు పాత్రలో మంచితనం, చాలా ఉన్నత స్థాయిలో చిత్రించబడింది. మంచితనానికి తగిన ప్రతి ఫలం ఉంటుందని ఈ కథ ద్వారా నిరూపించబడింది. రఘుయొక్క ప్రయాణం చదువుతూ చివరకు లతను ఐ ఏ ఎస్ పరీక్ష వ్రాయగలుగుతాడా లేదా అనే విషయం వరకు సస్పెన్స్‌లో ఉంచి, చక్కగా వర్ణించారు రచయిత్రి శ్రీమతి టి వరలక్ష్మిగారు. ఇలాంటి ఉదాత్తమైన, నీతిదాయకమైన పటువంటి మంచి కథలకు మీ పత్రికలో ఎప్పుడూ స్థానముంటుందని ఆశిస్తున్నాను.

కాశం రమేష్, పరకాల —(వరంగల్.)

డాక్టర్ ఊర్మిళ

రాజ్యలక్ష్మి ముఖచిత్రంగా వెలువడిన 13.4.79 నాటి ఆంధ్రపత్రికలోని "ఊర్మిళతో ఇంటర్వ్యూ" ఎంతో ఆసక్తిదాయకంగా యుండినది. ఇంగ్లండ్‌లో జీవనవిధానం అక్కడి పరిసరాలు మొదలగు ఎన్నో తెలియని విషయాలను ఈ ఇంటర్వ్యూలద్వారా తెలుసుకున్నాను.

ఎ. పి. పుల్లారెడ్డి, (గుత్తి)



ఓ ఎలిమెంటరీ స్కూలు అది-

గ్రంటబెల్ మోగింది.

పిల్లలంతా తమ తమ పుస్తకాలు వదిలేసి బయటకు వెళ్ళారు విరామం కోసం.

ఆ క్లాస్ రూం కూడా ఖాళీ అయింది. అప్పటివరకు పాఠం చెప్పిన పుస్తకం క్రింద వడేశారు శివయ్య మాస్టారు. చుట్టూ చూశారు అప్పటివరకు బయట, కన్పిస్తూ ఉన్న రాణి పిల్లల మధ్యలో మరి కన్పించకుండా పోయింది. రకరకాల చిరుతిళ్ళను అమ్మే బళ్ళ చుట్టూ మూగి ఉన్నారు పిల్లలు.

శివయ్య మాస్టారి ఇంటి ఎదురుగా ఉన్న పెద్ద మేడలో ఉండే రంజనరావు గారి అమ్మాయి రాణి మాస్టారు పని చేసే స్కూలు కనుక ఆ అమ్మాయిని అక్కడే చేర్పించారు. రాణి అంత వయస్సు గల కూతురే శివయ్య మాస్టారుకీ ఉంది ఆ అమ్మాయి కూడా ఆ క్లాసే. వాళ్ళ ఇద్దరి వయస్సులూ ఒకటే అయినప్పటికీ పెంపకాలలో మాత్రం తేడా. ఆ తేడాకు కారణం ఆయన అంతరాత్మకు తెలుసు. అంతస్తుల వల్ల వచ్చిన భేదం అది. తన కూతురుకు రాణికి లాగా మంచి గుడ్డలు లేవు. వాళ్ళ అంత గర్వాంగా తన కూతురును పెంచలేం. కానీ మనస్సులో మాత్రం ఉంటుంది కోరిక. అయితే, ఓ సామాన్యమైన బడిపంతులికి అదెలా సాధ్యం ?

నాలుగు రోజుల క్రితం రాణి పుట్టిన రోజు జరిగింది. ఆ పండుగను వాళ్ళు ఎంతో వైభవంగా జరుపుకున్నారు. అసలు ప్రతిసారీ అలానే జరుపుకుంటారు. ఆ రోజునే రాణి మెడలో ఓ గొలుసు వేశారు రంజనరావుగారు. పుట్టిన రోజు బహుమతిగా. ఆ గొలుసు వేసుకునే బడికి వచ్చింది రాణి గొప్పగా చూశారు అంతా. తన కూతురూ అదే క్లాసు అయినప్పటికీ, మాస్టారుగారి అమ్మాయి కంటే గొప్పింటి పిల్ల రాణికే స్వతహాగా గుర్తింపు ఎక్కువ. ఆరోజు మరీ. పిల్లలంతా ఏదో ఆశ్చర్యంగా, గొప్పగా – ఇంకా మరెన్నో భావాలతో చూశారు రాణిని. వారిలో తన కూతురూ ఉంది. దాని చూపు అంతా రాణి గొలుసు పైనే. ఎందుకనో బాధ కలిగింది. ఒక్క గదమాయింపుతో ఆ పరిస్థితిని చటాపంచలు చేసేశాడు. ఆరోజు మంచీ రోజూ గొలుసు వేసుకు వస్తూనే ఉంది రాణి బడికి. ఇంకా మోజు తీరలేదు కాబోయి లేకపోతే, తోటి పిల్లల చూపును పూర్తిగా ఆకట్టుకోవాలనో మరి.

తిట్టుకొన్నారు శివయ్య మాస్టారు.

బంగారు గొలుసు పిల్ల మెడలో వేసి పంపటం మంచిది కాదని తెలుసు వాళ్ళకు. తనూ చెప్పాడు తన బాధ్యతగా. 'పోనీండి పసిపిల్ల మోజు పడుతుంది. అయినా మీరు ఉంటారుగా. కాస్త గమనించి ఉండండి' అన్నారు రంజనరావుగారు.

ఇంకా. బెల్ మోగలేదు. పిల్లలు లోపలికి రాలేదు. ఇంతలో శివయ్య మాస్టారి చూపు ఒకచోట– నేలమీద– పుస్తకాల మధ్య పడి నిలిచిపోయింది. అది రాణి కూర్చునే చోటు. తన కుర్చీకి దగ్గరలోనే. పుస్తకాల నడుమ, నేలమీద, బంగారు గొలుసు !!!

అది రాణి గొలుసు. ఎలా పడిపోయింది? కొక్కెం జారిందేమో– కుర్చీలో నుండి వంగి దాన్ని చేతిలోకి తీసుకున్నారు. కొత్త గొలుసు. ఇంకా మెరుపు తగ్గలేదు అందంగా, ముచ్చటగా ఉంది. తన భార్యకు కూడా లేదు అలాంటి గొలుసు. అసలు ఎలాంటి గొలుసు లేదు మీనాక్షికి.

ఆ గొలుసును గుప్పిట్లో పట్టుకుంటే వెన్నులో నుండి సన్నని జలదరింపు బయలుదేరింది శివయ్య మాస్టారిలో. బాగా ఖరీదే ఉంటుంది. తన జీవితంలో ఇంత వరకు చేయించలేదు– భార్యకి, పిల్లలకి. ఇంక చేయించలేడు.

బయటకు చూశారు.

పిల్లలు గోలగా అరుస్తూ, మాట్లాడుతూ, నవ్వుతూ, తింటూ – తిరుగుతున్నారు. ఎవరూ ఇటుకేసి చూడటంలేదు. రాణి కన్పించలేదు బంగారు గొలుసు దగ్గరుంచుకొని కూడా అంత నిర్లక్ష్యమా ? బయట ఎక్కడయినా. జారి పడితే ఏమయ్యేది? అప్పుడు. ఏమవుతుంది ? ఇప్పుడు మాత్రం ఏమయింది. అంతే అలాగ ఎందుకు కాకూడదు? ఏదో ఆలోచన మెరిసింది అంతరంగంలో.

నైతిక విలువలు వెన్నుమీద హెచ్చరికగా ఒక్కసారి చరిచాయి. లాభం లేక పోయింది.

చివరకు స్వార్థం జయించింది

ఆ గొలుసు నెమ్మదిగా శివయ్యమాస్టారి

విముక్తి

లాల్చీ జేబులోకి జారింది చుట్టూ చూశారు మళ్ళీ.

'అహ. ఎవరూ చూడటం లేదు.'

'అమ్మయ్య!'

ఆలోచన మొదలైంది. చేసిన పనిని సమర్థించు కోనెందుకా? అవును అందుకే మరి- 'డబ్బు ఉన్నవాళ్ళు అంతా ఇలాగే ఉంటారు. తమస్థాయి ఎక్కువదని అనుక్షణం ఎదుటి వారికి గుర్తుకు తేవాలని తాపత్రయ పడతారు. ఎందుకంత ఆరాటం వాళ్ళకి? అంతే కావాలి. లేకపోతే అంత అహంకారమా? తన కూతురు, ఆ గొలుసు రాణి మెడలో ఉండగా ఎంత ఆశగా చూసింది? మిగిలిన పిల్లలూ అంతేగా. ఈ వయస్సులోనుంచే వాళ్ళలో ఈర్ష్య, అసూయ పరోక్షంగా రేపటం కాదూ, వీళ్ళు చేసే పనులు! ఆయన ఆలోచనలు అలా కొనసాగుతూనే ఉన్నాయి. శివయ్య మాస్టారిలోని 'మరోమనిషి' ఆయన ఆలోచనా ప్రవాహాన్ని నిలబెట్టి సూటిగా ప్రశ్నిస్తున్నాడు.

—'ఏమిటి శివయ్యా, అలా ఆలోచిస్తున్నావేమిటి? ఇంతకు క్రితం నిమిషం దాకా నీ మనస్సులో ఇలాంటి భావాల్లేవు. మరి ఎందుకిప్పుడు ఇలా ఆలోచిస్తూ, ఇంతగా సమర్థించుకో జూస్తున్నావు? తప్పు చేయటం వల్లనా? దానివల్ల కల్గిన భయాన్ని దూరంగా తరమాలనా?' అందు కాయన సమాధానం చెప్పుకోలేక పోయారు వెంటనే. తర్వాత గొణుక్కున్నారు నెమ్మదిగా —"తప్పుచేశానా?...తప్పా ఇది ..., ఉహూం. కాదు...తప్పే ఇది ... లేకపోతే వాళ్ళు ... ఇలా" సమర్థన పూర్తిగా అయిపోలేదు.

బెల్ మ్రోగింది.

పిల్లలు అంతా లోపలికి వచ్చేశారు.

రాణి కూడా వచ్చింది.

అప్పటికి చూసుకున్నది ఆ పిల్ల మెడలో గొలుసు లేకపోవటం.

"మాస్టారూ...మాస్టారూ. నా గొలుసు కనపడటంలేదు. పోయింది" అన్నది ఏడుపు ముఖం పెట్టి.

పిల్లలు అంతా గోలచేసి రాణిని చూశారు తర్వాత మాస్టారు వైపు చూశారు. శివయ్యగారికి వెంటనే ఏమని చెప్పాలో అర్థంకాలేదు. అవును మరి. ఆయన

ముసలివాడైన శివయ్య కాదు అంతరంగంలో తుఫాను చెలరేగి అల్లకల్లోలం చేస్తుంది.

చాలా ప్రయత్నం మీద, కొద్ది సేపటి తర్వాత అనగలిగారు.

"ఏమిటీ? నీ గొలుసు పోయిందా? ఎక్కడ? బయట తిరిగి వస్తున్నావుగా. చూసుకోలేదా..."

"ఊహూఁ"

అప్పటికి ఆ అమ్మాయి ఏడవటం మొదలు పెట్టింది.

లేచారు మాస్టారు కుర్చీలో నుండి. రాణి చేయి పట్టుకున్నారు. బయటకు తీసుకొచ్చి ఆ ప్రదేశమంతా వెదక సాగారు. పిల్లలు అంతా క్లాసు గుమ్మంలో నిలబడి వింతగా చూస్తున్నారు. శివయ్యగారు అడుగుతునే ఉన్నారు – 'ఎక్కడ తిరిగావు? ... ఇక్కడ నిలబడ్డావా?' అంటూ. ఆ తతంగాన్ని హెడ్‌మాస్టరుగారు కూడా గమనించారు లోపల నుండి. ఆయనా బయటకు వచ్చారు 'ఏం జరిగింది' అంటూ.

"ఈ అమ్మాయి మెడలో ఉన్న బంగారు గొలుసు జారిపోయింది." చెప్పారు శివయ్య మేస్టారు.

ఆ మాటలు చెబుతుంటే గొంతులో ఏదో అడ్డం పడ్డట్టుగా తోస్తుంది. 'నువ్వు చాలా పెద్ద నటుడివి శివయ్యా!' అంటూ లోపలి మరో మనిషి హెచ్చరిస్తున్నట్టుగా అనిపించింది.

అంతా కలిసి వెదికారు. గొలుసు కనబడ లేదు. రాణి ఏడుస్తూనే ఉంది. హెడ్ మాస్టరుగారు విసుక్కుంటూ ఇలా అన్నారు:

"ఈ పిల్లలకు బంగారు నగలు పెట్టి పంపవద్దని మొత్తుకుంటూనే ఉంటాము. అయినా వినరు వాళ్ళు. ఇంకా ఎక్కడ అది ఉంటుంది? ఏ దారినపోయే దానయ్యో తీసుకునే ఉంటాడు. అసలు ఈ తల్లిదండ్రులు బొత్తిగా అర్థం లేకుండా ప్రవర్తిస్తున్నారు." తల ఊపారు శివయ్య మాస్టారు.

"అవును. నేను అప్పటికీ చెప్పాను వాళ్ళ నాన్నకి, గొలుసు అమ్మాయికి బడిలోకి వచ్చేటప్పుడు వెయ్యవద్దండీ అని. వింటేనా???..." ఇంక మాటలు పెగల లేదు శివయ్యగారికి.

ఓ పిల్లాడిని తోడు ఇచ్చి పంపేశారు రాణిని – వాళ్ళ పెద్ద వాళ్ళకు చెప్పమని.

విముక్తి

'క్లాసులో పిల్లలని అడగండి ఎవరికైనా కన్పించిందేమో. నేనూ కనుక్కుంటాను' అన్నారు హెడ్‌మాస్టరుగారు. తలూపారు శివయ్య మాస్టారు. తర్వాత క్లాసులోకి వచ్చేశారు. పిల్లలు ఇంకా దాని గురించే మాట్లాడుకుంటూ ఉన్నారు..

"ష్... అరవకండి. రాణి గొలుసు మీకు ఎవరికయినా కన్పించిందా రోడ్డుమీద?"

"లేదండీ" అరిచారు పిల్లలు.

"దొరికితే ఇచ్చెయ్యండి. ఇతరుల వస్తువులు దాచుకోవటం చాలా తప్పు..."

సన్నగా వచ్చాయి మాటలు. మాతిలో నుండి వస్తున్నట్లున్నాయేకానీ గాంభీర్యత లేదు. రోడ్డు మీద ఆ గొలుసును ఎవరూ చూడలేదని ఆయనకు తెలుసు. అదే విధంగా అన్ని క్లాసుల పిల్లలనూ అడిగారు టీచర్లు. గొలుసు జాడలేదు.

పిల్లవాళ్ళకి పాఠం చెప్పలేక పోయారు శివయ్య మాస్టారు. జేబులో చేసిన పాపం తాలూకు చిహ్నం భారంగా ఉన్నట్టు అనిపించింది. గుండె వేగంగా కొట్టుకుంటుంది. తనలో వచ్చిన తేడా ఆ పసివాళ్ళకు కూడా తెల్సిపోతుందని భయం. ఏదో వ్రాతపని ఇచ్చేశారు చేయమని.

చివరకు మళ్ళీ బెల్ మోగింది.

'హోలో' మంటూ బయలుదేరారు పిల్లలు ఇళ్ళకు.

జేబులో చేయిపెట్టి తడిమి చూసుకున్నారు శివయ్య మాస్టారు ఓ సారి. చల్లగా తగిలింది గొలుసు.

ఇంటికి వచ్చేసరికి మీనాక్షి ఎదురయింది వాకిట్లో.

"రాణి గొలుసు పోయిందంటగా బడిలో?" అన్నది.

"బడిలో కాదు. బడిబయట... రోడ్డు మీద!"


నొక్కి చెప్పారు శివయ్యగారు భార్య ముఖంలోకి చూడకుండా. కాదు. చూడలేక. వింతగా చూసిందామె ఆయన సమాధానానికి.

పుస్తకాలు లోపలపడేసి రాణి వాళ్ళ ఇంటికి వెళ్ళారు. జరిగింది చెప్పటం – గొలుసు పోయిన విషయం – తన ధర్మం. తన మీద భరోసాతోనే స్కూలుకి పంపారు. తనమీద అనుమానం రాకూడదు. రాణి వాళ్ళ అమ్మ ఎదురయింది హాలులో. ముఖం దిగులుగా ఉంది.

"రాణి చెప్పింది. గొలుసు పోయిందంటగా"

గొంతు సవరించుకున్నారు శివయ్యగారు.

"ఇంట్రవల్ కొట్టాడు. పిల్లలు అంతా బయటకు వెళ్ళారు. వారితోపాటే రాణి కూడా వెళ్ళింది. మళ్ళీ బెల్ కొట్టి లోపలకు వచ్చేసరికి గొలుసు లేదు. జారిపోయిందేమో ఎక్కడ అయినా! తర్వాత వెతికాము. కనబడలేదు. నేను ముందే మీకు చెప్పానుకదా – అలా పిల్లలకు – బంగారు



మురికి నీటితో పాలిథిలిన్ తయారీ

ప్రపంచ వ్యాప్తంగా అదనపు నీటి వనరుల కోసం నిపుణులు అన్వేషణ సాగిస్తున్నారు. మురికి నీటిని మంచి నీరుగా మార్చి వాడుకొనటం ఇందుకొక మార్గమని సూచిస్తున్నారు.

బొంబాయి పరిసరాలలోని ట్రాంబేలో యూనియన్ కార్బైడ్ కంపెనీ శుద్ధ పాలిథిలిన్ గ్రాన్యూల్స్ తయారు చేయటానికి మురికి కాలువలలోని నీటిని వినియోగించుకొంటున్నది. కొన్నాళ్ళ క్రితం యూనియన్ కార్బైడ్ నీటి యెద్దడికి గురి అయింది. సముద్ర జలం ఇందుకు పనికిరాదు. సాగర జలాన్ని వాడినట్లయితే యంత్ర పరికరాలను ఉప్పుతినేసే ప్రమాదం ఉన్నది. ఉప్పునీటిని శుద్ధి కోసం యంత్రాలను విదేశాల నుంచి తెప్పించుకోవలసి ఉంటుంది.

డ్రయినేజీ కాల్వలలో ప్రవహించే అపారమైన మురుగు నీరు యూనియన్ కార్బైడ్‌కి ఒక వరప్రసాదంగా లభించింది. బొంబాయి నగరం నుంచి వచ్చే ఈ మురుగు నీటిలో 98 శాతాన్ని యూనియన్ కార్బైడ్ ఉపయోగించుకొనగలుగుతుందని పరిశీలనలవల్ల తేలింది. ఇందుకు అయ్యే ఖర్చు కూడా తక్కువే.

యూనియన్ కార్బైడ్ బొంబాయి మురుగు నీటి నుంచి రోజూ 50 లక్షల లీటర్ల మంచి నీటిని తయారు చేసుకోగలుగుతున్నది. ఇండియాలో తొలిసారిగా మురుగు నీటిని శుద్ధి చేసే పథకాన్ని చేపట్టింది. ఈ నీరు త్రాగటానికి పనికి రాకపోవచ్చుగాని, శుద్ధమైన పాలిథిలిన్ గ్రాన్యూల్సు తయారు చేయటానికి బాగా పనికి వస్తున్నది.

పగ్గలు వేసి పంపవద్దని. జాగ్రత్త అసలు తెలీదు వాళ్ళకి..."

తర్వాత కొద్దిసేపు ఉండి వచ్చేశారు ఇంటికి.

* * *

రాత్రి చాలాసేపు అయింది.

వంట ఇల్లు కడుగుతుంది మీనాక్షి. నులక మంచంమీద పడుకున్నారు శివయ్య మాస్టారు. మనస్సు అంతా ఏదోగా ఉంది అసలు ఉదయం నుండీ. ఆ గొలుసు తాను జేబులో వేసుకొన్న దగ్గరనుండీ అలాగే ఉంది.

మధ్యాన్నం తను ఇంటికి వచ్చాడు. ఆ గొలుసు ఎక్కడ దాచాలో తనకు అర్థం కాలేదు. దాని గురించే ఆలోచిస్తూ ఉంటే, మనస్సు కలుక్కుమంది. తనకంటూ ఇంతవరకూ ఇంట్లో ఏ రహస్యమూ లేదు. కానీ ఇప్పుడా పరిస్థితి ఎదురయింది. దొంగలా, తన ఇంట్లోనే తాను భయపడుతుంటే మనస్సుకు ఏదో చిన్నతనం అనిపించింది. అందుకు కారణం మీనాక్షి. ఈ నిజాన్ని ఒక్కసారిగా చెబితే భరించలేదు ఆమె. నెమ్మదిగా పరిస్థితి సర్దుమణిగాక చెప్పాలి. తన పుస్తకాల పెట్టెలో పెట్టాలని – నిశ్చయించుకున్నాడు. గొలుసును కాగితంలో పొట్లంకట్టి అందులో పడేశాడు. అప్పుడే–

విముక్తి

తను ఆ పెట్టె దగ్గర ఉండగానే వచ్చింది మీనాక్షి అక్కడికి. 'ఏం కావాలండీ పెట్టెలో?' అన్నది. అవును. తను ఎక్కువగా ఆ పెట్టె ముట్టుకోడు. ఎప్పుడయినా ఏదయినా కావల్సివస్తే, చెప్పి, మీనాక్షినే తెచ్చి ఇవ్వమంటాడు. మరి, అలాంటిది, తనకు తాను స్వయంగా తీస్తే అడగటంలో అర్థం ఉంది. 'ఏం లేదు' అంటూ తను గభాల్న పెట్టె మూసి ఇవతలకు వచ్చాడు. అదోలా చూసింది మీనాక్షి. తను కంగారు పడ్డాడా ఆ సమయంలో? ఏమో. మరి ఎందుకు అట్లా చూసింది మీనాక్షి?

అయినా తనేం తప్పు చేశాడని? అదే, రోడ్డుమీద జారిపోతే ఎవడయినా తీసుకోకుండా ఉంటాడా? తప్పకుండా తీసుకునే వాడు. అయినా, తనొక్కడేనా తప్పు చేసింది లోకంలో. లక్షలమంది. తనెందుకు భయపడాలి? అసలూ, తప్పేమిటి, ఒప్పేమిటి. ప్రతి విషయాన్నీ ఎవరూ అలా విభజించి చూపలేరు. ఆరు నెలలుగా తనకి జీతాలు సరిగ్గా అందటం లేదు. దానికి ఎవరిని తప్పు పట్టాలి? మునిసిపల్ ఆఫీసులో క్లర్కు పబ్లిక్‌గా లంచం తీసుకుంటాడు జీతం రోజున. అతను భయపడడేం? అవును. అంతే. తను ఏమీ తప్పు చేయలేదు. ఆ కాస్సేపు తాను గురువునని మర్చిపోయాడు. అంతేగా జరిగింది.

ఆయన ఆలోచన అలా సాగుతూనే ఉంది.

ఇంతలో మీనాక్షి వచ్చింది – తడిచేతులు కొంగుకు తుడుచుకుంటూ. "మీరు ఇంకా పడుకోలేదూ?"

"అహాఁ..."

"నిద్ర రావటంలా?"

ఉలిక్కిపడి చూశారు శివయ్య మాస్టారు మీనాక్షిని.

ఏమిటి ఇప్పుడు అన్నది? ఏ ఉద్దేశ్యంతో అన్నదా మాటలు?... లేదు... ఏం లేదు. మామూలుగానే ఉన్నాయి ఆమె కళ్ళు. అంతే జరిగింది. ఉత్తినే అంది. మామూలుగానే అడిగింది.

"వస్తుంది. పడుకుంటున్నా."

కళ్ళు మూసుకున్నారు శివయ్యగారు.

అర్థం కానట్లుగా చూసింది మీనాక్షి.

* * *

రిజిష్టరులో సంతకం చేశారు శివయ్యగారు.

తర్వాత తలెత్తి చూస్తే– హెడ్ మాస్టారు గారు, ఆయననే తదేకంగా చూస్తూ కన్పించారు. గాభరా పడ్డారు.

అదేమిటి? ఆయన ఎందుకలా చూస్తున్నారు? తెలిసిందా ఆయనకి తనే ఆ గొలుసు తీసుకున్నాడని? అదే జరిగితే... అమ్మో!... ఇక ఏమన్నా వుందా? ఎంత చిన్నతనం తనకి!... లేదు... అలా జరిగి వుండదు. మరెందుకు అలా చూస్తున్నారు? అసలు అయినా తనే ఆ గొలుసు తీసుకున్నాడని ఆయనకు ఎలా తెలుస్తుంది? ఎవరూ చూడలేదు అప్పుడు. అవును.. తెలిసి వుండదు. మరెందుకో చూస్తున్నారు అట్లా. అవును అంతే.

"ఏమిటి చూస్తున్నారు?"— ముఖం పైకి బలవంతగా నవ్వుని లాక్కుంటూ తూచి, తూచి అడిగారు.

నవ్వారు హెడ్‌మాస్టర్‌గారు.

"ఏం లేదు. మిమ్మల్ని చూస్తుంటే నా చిన్నప్పటి స్నేహితుని మాటలు జ్ఞాపకం వస్తున్నాయి. ఎవరికయినాసరే ఎలిమెంటరీ స్కూలు టీచర్లు అసలయిన గురువులురా అనేవాడు. ఎందుకని అడిగితే, ఆ వయస్సులో మంచి టీచరు చేతిలో పిల్లలు మంచి

మనస్సును మలుచుకోగలుగుతారు అనేవాడు. స్కూలు మొత్తం మీద పిల్లలకి మీరు అంటే ప్రత్యేకమయిన అభిమానం ఉంది. అదే మీలోని ప్రత్యేకత. పిల్లల మనస్సును బాగా ఆకట్టుకోగలిగారు మీరు."

తల దించుకున్నారు శివయ్య మాస్టారు.

"నేను చెబుతున్నది నిజమే. ఉదాహరణకు నా విషయం చూడండి. నేను అంటే భయం తప్ప అభిమానం తక్కువ వాళ్ళకి. అందుకనే మీరంటే అప్పుడప్పుడు కొంచెంగా అసూయ పడుతుంటాను." నవ్వుతూనే అన్నారు హెడ్‌మాస్టారు.

సిగ్గుతో తల మరింత ముందుకు వొరిగిపోయింది.

ఎందుకనో తనకి ఆ ప్రశంశలు ఆనందాన్ని ఇవ్వలేకపోతున్నాయి. తనని ఎగతాళి పట్టిస్తున్నట్లు భుజాలు తడుము కొనవలసి వస్తుంది. అది నిజంగానే అంటున్నారని తెలుసు. కానీ, ఎందుకనో — ఆ ప్రశంశలకు తాను అర్హుడు కాడని పిస్తుంది. ఎందుకట్లా? తనలో అపరాధ భావన బలంగా పేరుకు పోయిందా ఈ ఒక్క రోజులోనే?

చివరగా అడిగారు—

"గొలుసు పోయిన సంగతి ఏమయింది?"

"దొరకలేదుగా. ఇంట్లో అరుస్తారని ఆ అమ్మాయికి భయంతో జ్వరం వచ్చింది. ఈపూట బడికి రాలేదు" గబగబా చెప్పేశారు శివయ్య మాస్టారు.

"పాపం! పసిపిల్ల. కొట్టుడుతారని అనుకుని ఉంటుంది. అసలు ఈ తల్లిదండ్రులంతా ఇంతే. ముందేమో గారాబం చేసి నెత్తికెక్కించుకుంటారు. తీరా తర్వాత ఏదయినా జరిగితే పిల్లల్ని తెగ భయపెడతారు...ప్చ్!" పెదవి విరిచారు ఆయన.

"అవును" అంటూ క్లాసులోకి వచ్చేశారు శివయ్య మాస్టారు

క్లాసులో పాఠం చెబుతుంటే తన గొంతు తనకే ఎబ్బెట్టుగా ఉన్నట్టు అనిపించింది. మాటలు ఏవో అపస్వరాలలా తోచాయి. ఎందుకట్లా? తను పిల్లవాళ్ళకి పాఠాలు బోధిస్తున్నాడు. తన గురించి వాళ్ళు అంతా ఏమనుకుంటూ ఉంటారు? మాస్టారు ఎంతో గొప్పవాడని, ఆయనకు అన్నీ తెలుసునని, తామంతా ఆయన దగ్గర నేర్చుకోవలసింది చాలా ఉందనీ... ఇట్లా అనుకుంటూ ఉండరూ? అలాంటివాడు ఓ దొంగ అని వాళ్ళకి తెలిస్తే? తాను అసలు ఈ స్థానానికి తగునో... ఛీ... ఎందుకింత దుర్బలమయి పోతుంది మనస్సు? అసలు ఇప్పుడు ఏం జరిగిందని? గొలుసు ఎక్కడో పోయింది. వెదికారు అంతా. కానీ కనపడలేదు. అంతా సద్దుమణిగింది కూడా. ఇంకా ఎందుకు అంతా బెదురు తనలో? బెదురా అది?... కాదు... మరి?... అది... అది... ఏమో... సమాధానం తోచటం లేదు

కాసు అంతా అలాగే గడిపారు శివయ్య మాస్టారు అన్యమనస్కంగా, అస్తవ్యస్తమయిన ఆలోచనలతో. ఇంతలో రాముడు లేచి నిలబడ్డాడు.

"మాస్టారూ... హెడ్‌మాస్టారి గదిలో గోడకి 'సత్యం వద' రాసి ఉంది. అంటే ఏమిటండీ?" అడిగాడు.

రాముడు స్వతహాగా చురుకయినవాడు. వాడిలో ఆసక్తి అనేది ఎక్కువ. అది ఎన్నో సార్లు వాడిని మాస్టారుగారి దగ్గర మెప్పుదలకు గురిచేసింది. కానీ... ఈ సమయంలో మాత్రం అయిష్టతను రేపింది శివయ్య మాస్టారుగారిలో. 'వీడికెందుకు అవన్నీ?' అనుకున్నారు. ఆ మాట తాను అనకూడదు. అంటే తనలోని మార్పు తెల్సిపోతుంది వాళ్ళకి. ఆశ్చర్యపోతారు. ఆలోచిస్తారు. అదంతా ఎందుకు జరగాలి?

బలవంతంగా నవ్వారు.

"నిజం పలుకు అని. అంటే, పరోక్షంగా ఎక్కడా అబద్ధాలు ఆడవద్దని కూడా అర్థం."

అంతటితో ఆపేశారు— ఇంక ఏమీ చెప్పలేదు. 'సత్యం' అన్న పదాన్ని గురించి విపులంగా చెప్పగలిగే ధైర్యాన్ని ఆయన కోల్పోయారు. ఆయనను పీడిస్తున్న అపరాధభావన నైతికమైన అర్హతనీ, నిర్భీతిని తినేసింది. అదే ఇదివరలో అయితే— దాని గురించి ఎన్నో విషయాలు కుతూహలాన్ని కల్గించేలా చెప్పేవారు. అసలు రాముడు ఊహించినది కూడా దాన్నే. కానీ సమాధాన స్వరూపం మారింది. ఎందుకలా జరిగిందో అర్థం కాలేదు వాడికి— వారికి. వారి ఆలోచనలు ఒక రూపానికి రాలేదు ఇంకా.

ఇంతలోనే, తొట్రుపాటుని అణాచుకుంటూ అరిచేశారు ఆయన— "లెక్కలు చెయ్యండి అందరూ."

* * *


మూడు రోజులు గడిచిపోయాయి.

కానీ—

ఆయనలో సంచలనం మాత్రం తగ్గలేదు.

రోజుకు రెండు, మూడుసార్లు పెట్టె తెరిచి గొలుసును చూస్తున్నారు. దాన్ని ఇప్పుడు ఏంచెయ్యాలి అన్నది ఆలోచన.

అమ్మాలంటే అనుమానిస్తారేమో. తన వాలకం ఓ ఖరీదయిన బంగారు గొలుసును కలిగి ఉండేంతగా సౌఖ్యం ఇవ్వలేదు వారి



విముక్తి

కళ్ళకి. అయినా కూడా విస్తారం చేసుకున్నారు. అది మాతుడకి పెడితే తిరగటానికి వీలులేదు. మార్చుకున్నందే తప్పుదు. అంతగా వివరయినా (?)స్తే తన భార్యది, పెళ్ళినాటిది, అని చెప్పొచ్చు. కాని ఇది తనం ఆ కాలంనాటిది కాదని గుర్తుపడితే, ఎలా? పోకపోతే... ... బాగుంటుంది. తన కూతురికి స్నేహితురాలిగా పుట్టిన రోజు బహుమతిగా ఇవ్వవచ్చు. అంతే. అదే బాగుంటుంది. దిక్కులేనివాళ్ళయిన స్నేహితులు తనకు ఉన్నారేమో ఎవరికి తెలుసు?

గొలుసు జేబులో వేసుకుని బజారు బయలుదేరారు శివయ్యమాస్టారు. ఆ గొలుసు కొన్న, ... అటూ ఇటూ తారట్లాడుతోంటే. ఆలోచన ఇంకా పూర్తిగా రాలేదు. ఇంతలో రోడ్డుమీద ఏదో గొడవ జరిగింది.

జనం గుంపులుగా మూగుతున్నారు.

తనూ వెళ్ళారు దగ్గరికి.

ఓ కుర్రాడిని జనమంతా కలిసి చావ కొడుతున్నారు. ఆ దెబ్బలు తట్టుకుని నిలబడలేక వాడు నేలకూలబడి. జాలేసింది అతని పరిస్థితికి శివయ్యగారికి.

“ఏం జరిగింది అసలు?”

అడిగారు ఎవరినో. అతను చెప్పాడు వెంటనే.

“దొంగతనం. సైకిలుని నాలుగు ... తీసి ఎత్తుకుపోతున్నాడు.”

సూటిగా తాకింది శివయ్య మాస్టారికి. ‘దొంగతనం! ... ఎంత అసహ్యంగా ఉందా మాట!’ ఇంకోసారి మనస్సు నిసిరింది. చివరి గొంతో —

“రోజులు మారిపోతున్నాయండీ. ఈ దొంగవెధవల్ని గుర్తుపట్టడం కూడా కష్టంగా ఉంది”

ముఖాన నెత్తురు చుక్కలేదు శివయ్య గారికి. తనని ఉద్దేశించే ఆ మాటలు అన్నట్టుగా అనుభూతి పొందింది మనస్సు.

వెనక్కి తిరిగి వడివడిగా అడుగులేస్తూ ఇంటిదారి పట్టారు.

* * *

ఉదయం నుండీ మీనాక్షి ముభావంగా ఉంటుంది.

ఎందుకో అర్థం కాలేదు శివయ్య మాస్టారికి. మీనాక్షి అలా ఉంటే ఆయన అంతరంగంలో ఎందుకో బాధ కలిగింది. సాయంత్రం దాకా ఎదురు చూశారు కారణం తెలుస్తుందేమోనని. ఊహూ. లాభం లేకపోయింది.

చీకటి పడింది.

పిల్లలు భోజనాలు చేసి నిద్రపోయారు. పని ముగించుకుని మీనాక్షి కూడా పడుకో బోతుంది పిల్లల మధ్య.

శివయ్యమాస్టారు పిలిచారు “మీనాక్షీ!”

మౌనంగా వచ్చి నిలబడింది.

“ఏమిటి ఉదయం నుండీ అలా ఉన్నావు?”

మాట్లాడలేదు మీనాక్షి.

“నాకు చెప్పకూడదా?”

ఈసారి వెంటనే సమాధానం వచ్చింది.

“మీరు అన్నీ నాకు చెప్పి చేస్తున్నారా? లేక చేసి అయినా చెబుతున్నారా?”

ఆ మాటల్లో శ్లేష సూటిగా వచ్చి ఆయన హృదయాన్ని తాకింది. ముఖం పాలిపోయింది. ఇన్నేళ్ళ తర్వాత మొదటి సారిగ భార్యముందు తల ఎత్తుకోలేని చిన్నతనం అనిపించింది. మాట్లాడలేదు ఆయన చాలా సేపటివరకు.

ఆయన ప్రక్కన కూర్చుంది మీనాక్షి. నెమ్మదిగా అడిగింది.

“దేనికండీ మాట్లాడరు?”

“ఏం మాట్లాడమంటావు?”

“ఆ గొలుసు మీరే తీశారా?” ఎంతో బాధ ధ్వనించింది ఆ మాటల్లో.

నిర్ఘాంతపోయారు శివయ్య మాస్టారు. మీనాక్షి మాటల్లో ఎందుకు అంత బాధ ఉందో తెలుసు. తన భర్త ఒక ‘దొంగ’ అని తెలిస్తే బాధగా ఉండదామరి?

గొణుక్కుంటున్నట్టుగా అన్నారాయన.

“తప్పు చేశాను మీనాక్షీ ... తప్పు చేశాను.”

కొంచెంసేపు మాట్లాడలేదు ఆమె. చివరకు అన్నది.

“మీగురించి నేను ఎంతగానో గర్వ పడుతూ ఉండేదాన్ని. ఎందుకండీ అలాంటి పని చేశారు? చెప్పాలంటే మనస్సుని అంత కల్మషంగా ఎందుకు మార్చుకున్నారు? పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పే గురువు లు మీరు. మీరే అలాంటి పనులు చేయవచ్చా?

...అసలు మీరేకాదు... ఎవరయినా ఎందుకు చేయాలి? రాత్రి చూశాను మీ పెట్టెలో ఆ గొలుసును. ఈ నాలుగు రోజుల నుండీ మీ ప్రవర్తనకు కారణం తెలిసింది. చూడండి, ఈ నాలుగు రోజులలో మానసికంగా మీరు ఎంతగా కుంగిపోయారో. ఎంతగా భయపడి పోయారో"

మాట్లాడలేకపోయారు శివయ్యగారు. తలవంచుకున్నారు. అది గమనించి ఇంకా ఇలా అంది మీనాక్షి:

"పిల్లలకు మీ నోటివెంట ఎన్నిసార్లు చెప్పి ఉంటారో–'సత్యం చెప్పాలని, వినటానికి అది చాలా చిన్న వాక్యమండీ. కానీ అది ఆచరించటానికి ఎంతో ధైర్యం, ఆత్మ నిగ్రహం కావాలి. మీరీ నాలుగు రోజుల్లోనే ఎందుకు అంతగా అధైర్యపడి పోయారు ఏ తప్పు చేయటంవల్ల. అంటే మీరు ఏ తప్పు చెయ్యకుండా ఉంటేనే మీలో ఆ ధైర్యం, నిర్భయత తగ్గేవి కాదన్నమాట. అంటే మీరు ఎప్పుడయితే తప్పు చెయ్యరో అప్పుడు మీరు ఎవరికీ భయపడాల్సిన అవసరం ఉండదు. అదుగో ... అప్పుడే మీకు తెలిసిన సత్యాన్ని, నిజాన్ని ధైర్యంగా వెల్లడిచేయగలుగుతారు. అప్పుడే, మీ మాటల్లో, చేతల్లో, సర్వత్రా సత్యమే కనబడుతుంది...మీకు చెప్పగలదాన్ని కాదు నేను. కానీ మన అబ్బాయి కృష్ణ ఎలాగో మీరు నాకు అంతే. వాడు తప్పు దోవలో పోతుంటే, మంచి మార్గాన పెట్టవలసిన బాధ్యత నాకు ఎలా ఉన్నదో, మీ పట్ల అంతే"

వెంటనే ఏమీ అనలేక పోయారు శివయ్యమాస్టారు. చివరకు –

"తప్పు జరిగిపోయింది మీనాక్షీ ఆ క్షణంలో స్వార్థం కట్లు తెంచుకుంది. మన అమ్మాయి ఆ గొలుసుకేసి ఆశగా చూసిన చూపు, తండ్రిగా వారి ఆనందాన్ని తీర్చలేని నా అశక్తత – ఆ గొలుసును నాదిగా చేసుకోవాలన్న ఆరాటాన్ని పుట్టించాయి ఫలితంగా నేను 'దొంగ' నయి పోయాను. ఇన్నాళ్ళుగా నీ భర్త ఉన్నతుడని భావిస్తూ వచ్చావు – ఇంక నన్ను నువ్వు ప్రేమగా ఎలా చూడగలవు మీనాక్షీ?" అన్నారు బొంగురుపోయిన గొంతుతో.

శివయ్యగారి వీపుమీద చేయివేసి ధైర్యం చెప్పింది మీనాక్షి.

"తప్పు చెయ్యకుండా ఉండటం ఎంత గొప్పో, చేసినతప్పు తెలుసుకుని దిద్దుకోవటమూ అంతే గొప్పండీ. నాకు, మన పిల్లలకీ, మీరు అన్నీ సమకూర్చలేక పోతున్నారని బాధ పడవద్దు. నిజాయితీగా మీరు తెచ్చిపెట్టే ఒక పూట అన్నం అయినా సంతృప్తిగా తిందాము. దాన్ని మించిన ధనం లేదు నిజానికి. మీరంటే నాకు కోపమూ, చిన్నతనమూ లేదు. మీకు తెలుసు. తప్పు చేసిన ప్రతివాడూ ఎవరో ఒకరికి, ఎప్పుడో అప్పుడు భయపడి తీరతాడు. ఏమండీ! ఆ తప్పును కప్పిపుచ్చుకో లేక ఒక్కసారిగా బయట పడితే ఇన్నేళ్ళ గుర్తింపు, సమాజంలో గౌరవనీయమైన ఉనికీ రూపుమాసిపోయి ఆ వ్యక్తి 'నేరస్తు డు'గా మిగులుతాడు. మీరు జరిగిన తప్పు తెలుసుకున్నారు. నాకు అదే సంతోషం. రేపు ఉదయం వెళ్ళి ఆ గొలుసు ఇచ్చేసి రండి."

మళ్ళీ భయం తొంగి చూసింది శివయ్య మాస్టారి ముఖంలో. ఎన్నో ప్రశ్నలు మళ్ళీ ఉదయించాయి.

"ఎట్లా మీనాక్షి? ఏ ముఖం పెట్టుకుని వెళ్ళి ఇవ్వను? ఏమని చెప్పను? వాళ్ళు ఏమనుకుంటారు?"

నవ్వింది మీనాక్షి.

"ఆ స్థితి పట్ల మీకు భయం కలగటం సహజం. కాని మీరు చేసిన తప్పును దిద్దుకుంటున్నారు ఇప్పుడు. ఆ భయాన్ని మీ నుండీ దూరం చేసుకోవటానికే ఆ గొలుసును తిరిగి ఇచ్చెయ్యటానికి వెళుతున్నారు. భయపడకండి. సిగ్గుపడకండి. ఇది గర్వించ వలసిన విషయం. మీలోని మానసిక మార్పును గుర్తిస్తే వారూ గొప్పవారు అవుతారు; లేదని మిమ్మల్ని అవమానిస్తే– ఆ అవమానాన్ని మోసిన మీలో రెట్టింపు గొప్పదనాన్ని చూస్తాను నేను."


వెన్నెముక నిటారు అయింది శివయ్య మాస్టారుకి. అనుమానాలు పటాపంచలు అయినాయి. కృతజ్ఞతా పూర్వకంగా మీనాక్షి కళ్ళల్లోకి చూసి, దగ్గరకు తీసుకున్నారు.


* * *

రంజనరావుగారి ఇంట్లో నుండీ బయటకు వచ్చారు శివయ్య మాస్టారు.

మనస్సంతా తేలికగా ఉంది. జరిగినది చెప్పి గొలుసు ఇచ్చేశారు. వాళ్ళు అవమానకరంగా ఏమీ అనలేదు. ఏదో కొత్త ఉత్సాహం తనలో ప్రవేశించినట్టు అనిపించింది ఆయనకు. ఈ నాలుగు రోజులనుండీ అపరాధ భావన, భయం తనకు చూపించిన నరకంలో నుండీ, శాశ్వతంగా విముక్తి పొంది స్వేచ్ఛా, ధైర్యాలు ప్రసాదించిన స్వర్గంలోకి అడుగు పెట్టారు.

ఈ తన భయ రాహిత్య స్థితికి కారణ భూతురాలు అయిన భార్య మీనాక్షి మీద ఒక్కసారిగా ప్రేమ పొంగింది. గబగబా అడుగులు పడ్డాయి ఇంటివైపు.



పండ్లరసపానాన్ని తృటిలో ఆస్వాదించండి
సీసామూత
తీయండి
ఆస్వాదించండి
Spencer's
స్పెన్సర్స్
పండ్లరస పానీయాలు
మ్యాంగో
అరెంజ్
పైనాపిల్
గ్రేప్
స్పెన్సర్ & కం. లిమిటెడ్

సీరియల్

ఇదీ ఒక పొంధారాత్రి

శ్యామల

"అన్యాయం లేదు. గొంగూరలేదు! హాయిగా ఉన్న ప్రాణాన్ని ఇరుకున పెట్టాలనే ప్రయత్నం కాకపోతే, మీకు మిలటరీ జాబ్ ఎందుకండీ ?"

"నేను మీ అక్కకోసం మీ యింటికి పెళ్ళి చూపులకి వచ్చి, నిన్ను చూసి మనసు పారేసుకోవటం గుర్తుంది కదూ? ఆ మర్నాడే పేపర్లో ఆర్మీ ఇంజనీర్ల కొరకు అడ్వర్ టైజ్‌మెంట్ చూశాను. నిన్ను పెళ్ళి చేసుకోవాలని అప్పటికే నిర్ణయానికి వచ్చాను కదా — నిన్ను నిజంగా సుఖపెట్టాలంటే ఈ జీతం, ఆ ఉద్యోగం లాభం లేదనిపించింది. వెంటనే అప్లికేషను పంపించాను. ఇంటర్వ్యూకి పిలుపు రావటేసు చూశావా ?"

"సంతోషంగా ఉండాలంటే డబ్బు కావాలనేసిటిసి మీరు ఎక్కడో దూరాన ఉండి, దిగదిన గుండంగా కాలం గడుపుతుంటే నాకు సుఖం, శాంతి ఉంటాయా? ఆ జీతం మనకి చాలుగా సరిపోతున్నది. అవసరమనిపిస్తే ఉద్యోగం చేయటానికి నాకూ డిగ్రీ వస్తుంది త్వరలోనే! ఆర్మీలోకి వెళ్ళాలనే పిచ్చి ఆలోచనలు మానేయండి!" ఖచ్చితంగా చెప్పింది.

నవ్వాడు విజయ్ "అందరూ నీలాగే ఆలోచిస్తే అసలు మనకు సైన్యమే ఉండదు! అయినా నేను అప్లై చేసింది సిగ్నల్ కోర్స్‌లో గ్రౌండ్ ఇంజనీర్ జాబ్‌కి. అందులో రిస్కు ప్రసక్తే లేదు."

"అయినా మీ మనస్తత్వం నాకు అర్థం కావటంలేదు విజయ్! వేదాంతంలో అపరిమితమైన శ్రద్ధ ఉంది ఓ ప్రక్కన. వేదాంతం గురించి అసలు ఆలోచించనే వద్దు అన్న గౌతమ బుద్ధుడు ఫేవరెట్ క్యారెక్టరు మరొకప్రక్కన! అహింస గురించి బోధించిన ఆ మహనీయుని ఆరాధిస్తూనే, సైన్యంలో చేరాలనే ఆకాంక్ష మరొకప్రక్క!

(గత సంచిక తరువాయి)

విలా అర్థం చేసుకోవటం ఈ వ్యతిరేభావాల్ని ?"

"మంచి ప్రశ్నలే అడిగావు సంధ్యా! కాని జవాబులు మరోసారి. ఇంక బజారుకి వెళ్దామా ?" అంటూ టాపిక్ మార్చేసాడు విజయ్.

తన దగ్గరున్న డబ్బులో సగం పెట్టి, చలువరాతి గౌతమ బుద్ధుడి విగ్రహం కొన్నది సంధ్య, తను పెళ్ళినాడు ఆబొమ్మ పట్ల విజయ్ మక్కువ చూపటం గుర్తుంది ఆమెకి. ఇంటికి వచ్చాక చాలాసేపు ఆలోచించి మూలనున్న చిన్నబల్ల మీద అమర్చారు ఆ బొమ్మని.

"కాలేజీలో ఉండగా ఓ మారు మేము అజంతా, ఎల్లోరాలకు విహారయాత్రకు వెళ్ళాం సంధ్యా! అక్కడ చూసిన శిల్పాలు నన్నెంతగా కదిలించాయో, ముఖ్యంగా అజంతాలో 'పద్మపాణి' అనే 'ఫ్రెస్కో' ఇప్పటికీ కనులముందు మెదులుతున్నట్లే ఉంటుంది. నిన్నుకూడా తీసుకు వెళ్ళి చూపించగలిగితే ఎంత బాగుంటుందో!"

"వచ్చే నెలలో మాకు క్రిస్టమస్ హాలి

జరిగినకథ: 2అక్క నిర్మల, బావ రవిల సంరక్షణలో ఉంటున్న సంధ్యకు 'అట్లాంటా'లో ఉద్యోగం రాగా విజయ్‌కి తనకు జరిగిన వివాహ పూర్వాపరాలు గుర్తుకు వస్తాయి. నిర్మలను చూడటానికి వచ్చినప్పుడే మనసులు కలిసి రిజిస్టరు మేరేజి చేసుకున్న విజయ్, సంధ్యల జీవితం సాఫీగా సాగుతుండగా, విజయ్ మిలటరీలో ఉద్యోగానికి లోగడ దరఖాస్తు చేసాడని తెలుసుకొని నిస్తుపోతుంది సంధ్య.

డేస్ ఉన్నాయి. అప్పుడు వెళ్దాం!" ఉత్సాహంగా అంది సంధ్య.

విజయ్ స్నేహితులందరితోనూ సంధ్యకి మంచి స్నేహం ఏర్పడింది. భర్త సాహచర్యంలో సంధ్యకు బెంకు గొంకులు బాగా వదిలాయి.

స్వస్థలం విజయవాడలోని మిత్రుడు రవి ఇప్పుడు హైదరాబాదులో కాలేజి లెక్చరర్‌గా ఉంటున్నాడు. విజయ్‌కి పెళ్ళికాక ముందు వాళ్ళిద్దరూ రూమ్‌మేట్స్. తరచు హైదరాబాదు విజయ్, సంధ్యలతో గడపటం అతని అలవాటు.

విజయ్‌కు బి. ఇ లో క్లాస్‌మేట్ సునీల్ — పంజాబ్ అతను. హైదరాబాదులోనే ఒక ప్రైవేట్ ఫ్యాక్టరీ ఉద్యోగం. విజయ్‌కు అతను ముఖ్య స్నేహితుడు. ఆదివారాల్లో, శెలవరోజుల్లో విజయ్ యింట్లోనే భోజనం చేసి రోజంతా గడుపుతూంటాడు అతను.

ఆదివారం మధ్యాహ్నం భోజనాలు చేసి తీరికగా కూర్చున్నారు సంధ్య, విజయ్, రవి, సునీల్.

తమలపాకుల ఈనెలు తీస్తున్నది సంధ్య, సున్నితమైన చేతుల్లో సుకుమారమయిన ఆకులు!

మురిపెంగా ఆమె చేతులవే చూస్తున్నాడు విజయ్.

"సంధ్యా, నీ వేళ్ళు ఎంత అందంగా ఉన్నాయి!" అని మెచ్చుకున్నాడు.

"ఆడవాళ్ళ సౌకుమార్యం చూడాలంటే అరచేతులు, పాదాలు చూడాలిట" అన్నాడు రవి.

"నా మీదా ఏంచేస్తుందో" సునీల్‌కి ఫిలాసఫీ గుర్తొచ్చింది. అతనికి నాలుగు నెలల క్రితమే పెళ్ళి స్థిరపడింది. ఎంగేజిమెంటు అయిన కొద్దిరోజులకే మీనా బంధువు లెవరో పోవటంతో, ఈ సంవత్సరం పెళ్ళి చేయటానికి వీల్లేదన్నారు. ఉత్తరాలు రాసుకుంటూ, ఫోటోలు చూసుకు ఊరడిల్లుతూ రోజులు లెక్కపెట్టుకుంటూ కాలం గడుపుతున్నారు.

"నిన్నే తలచుకుంటూ ఉంటుందిలే" నవ్వుతూ సునీల్ భుజం చరిచాడు విజయ్.

రేడియోలో సుశీల మధురంగా పాడుతున్నది.

"నీవు రావు - నిదురరాదు—"

అంతా పిన్ వేసుకున్న సునీల్ వేసుకో


రూపానికి రూపం-గుణానికి గుణం!

కొత్త ఫిలిప్స్ వేలియంట్

4 బ్యాండ్ల ట్రాన్సిస్టర్లలో అపూర్వమైనది : టోన్ కూడా అపూర్వం!

అరుదైన సౌకర్యాలు

పుష్ ఫాయిల్ ప్రింటెడ్ గ్రిల్	టోన్ మరియు సౌండ్ కొరకు ఆకర్షణీయమైన కంట్రోల్స్	బ్యాండ్‌ను సులభంగా మార్చుకునేందుకు డీలక్స్, క్రోమ్ పుష్ బటన్లు	లాంగ్ నాబ్



సర్వశ్రేష్ఠమైనదానినే
మీరు పొందాలని మా వాంఛ.

ఫిలిప్స్ రూ.540/-*

* చిల్లరగా అమ్మే గరిష్ఠ వెల, ఎక్సైజ్ డ్యూటీతో సహా.
రాష్ట్ర అమ్మకం పన్ను, ఇతర స్థానిక పన్నులు అదనం.



CASPR-565-344 TL

లేదు భోజనం చేశాక 'టీ' త్రాగటం అతని అలవాటు

"సంధ్యా, గెట్ టీ" అంటూ గుర్తు చేశాడు.

"ష్యూర్' అంటూ లోనికి వెళ్ళింది సంధ్య

"ఈ వింత అలవాటేమిటోయ్" అన్నాడు రవి

"పంజాబ్‌లో మా యింటి దగ్గరే ఓ అమెరికన్ ఉండేవాడు – లారెన్స్ అని భోజనం చేస్తూనే 'టీ' త్రాగేవాడు. అతని దగ్గర అయిందీ అలవాటు." చెప్పాడు సునీల్.

"అతను ఇండియాలో ఏం చేసేవాడు?"

ఇది ఒక పాంథశాల

"అతనిది ఒక ట్రాజిడీ ... అతనికి ఒక్కడే కొడుకు కొడుకు పుట్టిన కొద్ది కాలానికే చనిపోయింది భార్య. పేదరైతు అయినా ప్రాణప్రదంగా కొడుకుని పెంచి పెద్ద చేశాడు. కొడుకు కాలేజీలో చదువుకొని, సిటీలో ఉద్యోగం సంపాదించుకున్నాడు - పెళ్ళి కూడా చేసుకున్నాడు.

ముసలి తండ్రి పల్లెలోనే ఉండి పొలం పనులు చేసుకునేవాడు కొడుకు కోసం ప్రాణం కొట్టుకునేది ఎప్పుడగా నెలకొకసారి అయినా కొడుకు దగ్గరకు వెళ్ళి రెండు రోజులు గడిపేవాడక్కడ సిటీలో పుట్టి పెరిగిన కోడలికి మామగారి వాలకం నచ్చేది కాదు ఆయన వడుస్తేనే తమ 'కార్పెట్' మాసిపోతుందని, ఆయన కూర్చుంటే తమ సోఫాలు అరిగిపోతాయని అన్నట్లు ప్రవర్తించింది కొడుకుకి మాత్రం తండ్రి పట్ల ఎనలేని గౌరవం, అభిమానం తను లేనప్పుడు అన్యోన్యంగా ఉండే కొడుకు, కోడలు తను రాగానే కీచులాడుకోవటం ఆ ముసలాయనకి బాధగా ఉండేది. అందుకే రెండు రోజులకు మించి వారి యింట ఉండలేక పోయేవాడు

కొంతకాలానికి మనవడు కలిగాడు ఇక ఆ వృద్ధుని ఆనందానికి అంతులేదు ఆ పసివాడిని చూసుకొని మురిసిపోయేవాడు. అభిమానం చంపుకొని అక్కడే ఉండసాగాడు. వాడి పేరు రాబర్ట్. ముద్దుగా బాబీ అని పిలిచేవారందరూ

బాబీకి సీసాతో పాలు పట్టటం, డ్రెస్ చేయటం, నిద్రపుచ్చటం, తోపుడు బండిలో పడుకోబెట్టి షికారు త్రిప్పటం - అన్నీ చేసేవాడు లారెన్స్. చిన్నప్పుడు కొడుకుకయినా అంత సేవ చేశాడో లేదో, బాబీ వలనతో కోడలికి సాయంగా ఉండటం వలన, కోడలు కూడా ఆయనని వెనకటి వలె సాధించటం లేదు కానీ ఆయన పల్లెటూరి మనిషని, అనాగరికుడని ఎప్పుడయినా అనక మానేదికాదు ఏదయినా అన్నా దులిపేసుకొని, బాబీని చూస్తూ ఆనందంగా కాలం గడుపుతున్నాడు ఆయన.

విక్టర్ హ్యూగో ఒకమారు అన్నాడు – బిడ్డలను ప్రేమించని తల్లితండ్రులు ఎక్కడయినా ఉంటారేమో కాని, మనుమలను ప్రేమించని వాళ్ళు మాత్రం ఉండ(లే)రు!


బాబీకి ఏడాది వెళ్ళింది తెలవారు ఝామున ఇంట్లో ఎవరూ నిద్రలేవకముందే లేవటం లారెన్స్‌కి అలవాటు కాయకష్టం చేయుటం అలవాటయిన శరీరం అతనిది ఇంటిముందున్న స్థలంలో గార్డెన్ వేయాలని సంకల్పిస్తే కొడుకు మట్టి తెప్పించి పోయించాడు అంతకు ముందు రోజే.

ఆ మట్టి కుప్పను స్థలమంతా లెవల్‌గా సర్దటానికి వాకిట్లోకి వచ్చాడాయన తెల్లవారక ఆపని చేద్దామంటే బాబీ అడ్డం వస్తాడు. ఈ పని కోసమే ఆయన మట్టి తెచ్చిన ట్రక్‌ని ఖాళీ చేశాక కూడా రెండు రోజులు ఉంచమని చెప్పాడు. పొలం పనులకు ట్రక్కు, ట్రాక్టర్లు వాడటం ఆ దేశాల్లో బాగా ఎక్కువ కదా!

ట్రక్‌లో కూర్చొని మట్టికుప్ప మీదగా పోనిచ్చాడు మట్టి రెండు వైపులకు వ్యాపించింది అప్పుడు వ్యాపించిన మట్టి పైకి ట్రక్‌ని బాక్ చేశాడు దానితో మట్టి ఇంకా వ్యాపించింది ఇటా కొంతసేపు ట్రక్‌తో చేశాక, తర్వాత పారతో సరి చేయాలని అతని ఆలోచన.


అప్పుడే తెల్లవారుతున్నది చల్లని గాలి హాయిగా శరీరాన్ని స్పృశిస్తుంటే, ఆయన మనసుకి ఉల్లాసంగా ఉంది అది ఏప్రిల్ నెల వసంత ఋతువు. ఆనాటి ఉదయం మనోహరంగా ఉంది క్రితం రోజు

(36వ పేజీ చూడండి)



(గత సంచిక తరువాయి)


ఆ!.. వీడా భీముడు! నా అన్న బకాసురుని నా స్నేహితుడు హిడింబాసురుని జంపిన పాపాత్ముడు నిన్ను నమలి వేచెదనురా.


నిన్ను జంపి నా యన్న ఆత్మకు శాంతి కల్గింతును.
రాక్షసాధమా! రమ్ము నీ యంతము సమీపించినది కనుకనే నాకంట బడితివిరా
2-21
235


ఓరీ! మానవా! ..ఆ..ఆ! అ ఆ ఆ..
నీవు తిన్న మానవ మాంస పిండముల క్రక్కించెదనురా! .. దుర్మార్గుడా ..చావుము..హు!


2-22
236
పాపాత్ముడా పొమ్ము పోయి నీ యన్నను నీ స్నేహితుని కలిసికొనుము..


ధృతరాష్ట్ర మహారాజా! అలా కిమ్మీరుని జంపి కామ్యక వన ప్రాంతమును రాక్షస భయం లేకుండా చేసెను భీముడు


1-23
237
కొంతకాలము తరువాత, శ్రీకృష్ణుడు, ధృష్టద్యుమ్నుడు మొదలగు యాదవ, పాంచాల ప్రముఖులు పాండవులను జూచుటకు కామ్యక వనమునకు వచ్చిరి.


వాసుదేవ ప్రముఖులకు ప్రణామములు
పాండవులను జూచి పాంచాల యాదవ వృష్ణి భోజాంధక వీర వర్గమంతయు విచారించిరి.
[ఇంకా వుంది]

జీవిత మాధుర్యం



సీరియల్

యర్రగుంట్ల వరలక్ష్మీదేవి

(గత సంచిక తరువాయి)

రాజభూషణం, వినోద్ వెళ్ళిందగ్గర్నుండి అతడికి డబ్బు పంపమని ఏనాడు వ్రాయలేదు, సుకుమార్ చేత వ్రాయించనూ లేదు ఎందువల్లనంటే ఫౌండ్రీ, ఫారమ్ బాగానే లాభాలు గడించిపెడ్తున్నాయి ముఖ్యంగా ఫౌండ్రీ వారి ఆర్థికపరిస్థితిని బాగా మెరుగుపర్చింది వినోదమూర్తి ప్రోద్బలంవల్ల కొన్ని కంపెనీలు సుకుమార్ ఇండస్ట్రీస్‌కి వారి ఆర్డర్లు పంపేయి అంతేగాక చుట్టుప్రక్కల ఊర్లకు వీరి ఫౌండ్రీ గురించి తెల్సి ఆర్డర్లు బాగానే వచ్చిపడ్తున్నాయి ఏడాదిపొడవునా చేతినిండా పని తగిలింది ఫారమూ బాగానే వర్థిల్లుతూంది ఈ సంవత్సరాంతానికి లాభాల పరిగణనచేసి వినోద్ వంతుకు ఎంత పంపాలో లేక అతని పేరున బాంకిలో ఎంత డబ్బు వేయాలో తేల్చుకోవాలి

విశాలాక్షి, పిల్లలు కులాసాగానే వున్నారు వారి ఆరోగ్యం బాగుంది విశాలాక్షి ఉత్సాహం కొస్త కుంటుపడింది లావణ్య ధోరణి ఆమెకు కొస్త చింతగా వుంది లావణ్య ఉల్లాసంగాలేదు ఇంట్లో మామూలుగా మెసలుతున్నట్లు కనుపించినా ఎప్పుడూ ఏదో ఆలోచిస్తున్నట్లు దేనిగురించో వ్యథచెందుతున్నట్లు కనిపిస్తుంది. ప్రెయివేటు విద్యార్థిగా బి ఏ. కు కట్టాలని పుస్తకాలను కొనితెచ్చుకుంది ఎక్కువకాలం గదిలో పుస్తకాలతో గడుపుతుంది తన విచారాన్ని మరచిపోవడానికి అదే సరైన ఔషధం అనుకుంది లావణ్య విశాలాక్షి కూతురికి ఎన్నోసార్లు చెప్పిచూచింది అన్నీ వివరించి క్షమాపణ కోరుతూ వినోద్‌కి ఉత్తరం వ్రాయమని

"ఇది మరీ బాగుంది అమ్మా! — తప్పు చేస్తున్నది అతనూ, క్షమాపణ కోరేది నేనూనా ఇదెక్కడి న్యాయం? పోనీ నేనే పొరబాటుపడితే అతను హైదరాబాదుకు వెళ్ళింతరువాత విషయాన్ని వివరించి నాకు ఉత్తరం వ్రాయొచ్చుగా ఆలా రాయలేదంటే అతని చర్యలో ఏదో దోషమున్నట్లేగా!" అని విసురుగా వెళ్ళిపోయేది — లావణ్య మనస్సులో ఆ సందేహం వుండిపోయింది తనకి వినోద్ ఎందుకు వ్రాయడు? తండ్రికి వ్రాసిన లేఖలలో తన పేరును ఎందుకు ఎత్తడు అంటే తన ఊహ నిజమేనన్నమాట! అయి- వినోద్ తనని ఎందుకు మోసం చేసినట్లు? లావణ్య మనస్సులో ఎన్నో ఘర్షణలు

విశాలాక్షి అటుగా వచ్చినప్పుడు హాలులో కూర్చున్న రాజభూషణం అతని చేతిలో ఓ పొడుగాటి కవర్ను చూసింది దగ్గరగా వచ్చి —

"ఎక్కడనుంచండి ఆ ఉత్తరం — ఇంకా ఆ కవరు విప్పలేదేం?" అని అడిగింది రాజభూషణం గతుక్కుమని తన ఊహలలోనుండి బయటపడి -

"వినోదమూర్తి హైదరాబాదునుండి వ్రాసేడు — ఏమి వ్రాసాడో!", అని కవర్ను చివరికి సన్నగా చింపి అందులోనున్న కాగితాలను తీసేడు అన్ని కాగితాలను చూసేసరికి విశాలాక్షికి కుతూహలం యెక్కువైంది ఎదురుగానున్న మరో కుర్చీలో కూర్చుంది మొట్టమొదట అందులోని ఉత్తరాన్ని రాజభూషణం తీసి పైకి చదివేడు, విశాలాక్షికూడ వినేటట్లు

"శ్రీ రాజభూషణంగార్కి, నమస్కారములు— నేను నా కంపెనీ వ్యవహారంపైన కొన్నాళ్ళు విదేశాలకు వెళ్ళవలసివుంది పైగా నా కంపెనీ పనులు ఇక్కడ వత్తిడిగానే ఉన్నాయి అందువల్ల నేను మీ ఫౌండ్రీ విషయంగాని, మీ ఫారమ్ విషయంగాని ఇకమీదట అంతగా పట్టించుకోలేను ఇంతకీ ఈ సంవత్సర అనుభవంవల్ల మీరు మీ అబ్బాయి సుకుమార్ నా సలహా సంప్రదింపులు లేకపోయినా సురక్షితంగా ఆ రెండింటిని నడప గలరన్న నమ్మకం నాకుంది

మీ స్థితిగతులను తెలిపే దస్తావేజులను ఇందులో పంపిస్తున్నాను వీటివల్ల మీ కార్యక్రమాలు లీగల్‌గా అయితేనేం, వ్యాపారరీత్యా అయితేనేం సులభసాధ్యమవుతాయి

మొదటిది — సుకుమార్ ఇండస్ట్రీస్ ఆ ఫౌండ్రీకి మీరు, మీ పెద్దబ్బాయి సుకుమార్, మీ చిన్నబ్బాయి గోపీ భాగస్వాములు. మీది మాటికి ఏభైయోశాతం, సుకుమార్‌ది ఇరవైఅయిదోశాతం, గోపీది మిగిలిన ఇరవైఅయిదోశాతం ఆ విధంగా ఆ ఫౌండ్రీని మీ ముగ్గురి పేరున రిజిస్ట్రేషను చేయించేను దాని యాజమాన్య భారాన్ని సుకుమార్ మేనేజరుగా తీసుకున్నందుకు అతడికి నెలకు అయిదు వందల రూపాయల జీతం విడిగా ఇచ్చేటట్లు ఆ డీడ్‌లో వ్రాయించడమైంది నాకు, ఆ ఫౌండ్రీ ఆస్తిపాస్తులకు యాజమాన్యానికి ఎట్టి సంబంధము లేదు

రెండవది — విశాల వెజిటబుల్ ఫారమ్

జరిగిన కథ - 76 బ్రతికిచెడ్డ భూషణం కుటుంబం చేసుకోబోయిన ఆత్మహత్యా ప్రయత్నం వినోదమూర్తి రాకవల్ల విఫలమవుతుంది వాళ్లను ఆదుకొనటానికి తోటను కౌలుకు తీసుకొని కొన్నాళ్ళు అక్కడే వుండాలనుకుంటాడు వినోదమూర్తి లోగడ ఆస్తిలో తన వాటా తీసుకొని దుర్వ్యసనాలకు లోనై, సినీతార తిలోత్తమ వ్యామోహంలో పడతాడు భూషణం తమ్ముడు చక్రవర్తి ఆస్తి అంతా హరించగా భార్య నిరాదరణతో కృశించి మరణిస్తాడు వ్యాపారంలో కలిసిరాక భూషణం అప్పులపాలవుతాడు కౌలుకి తీసుకున్న స్థలంలో కొంతమేర కూరగాయలకు కేటాయించి, మిగిలిన స్థలంలో ఫౌండ్రీ పెట్టడానికి ప్రయత్నాలు చేస్తూంటాడు వినోదమూర్తి 'విశాలా వెజిటబుల్ ఫారం', 'సుకుమార్ ఇండస్ట్రీస్'ల ప్రారంభోత్సవ సన్నాహాలతోపాటు, వినోదమూర్తి, లావణ్యల మధ్య ప్రేమ వికసిస్తూంటుంది వారి ప్రేమ ఏ విధంగా పరిణమిస్తుందోనని భూషణం దంపతులు ఆందోళన చెందుతారు ఇరువురి కుటుంబ విషయాలూ పరస్పరం తెలుసుకున్న అనంతరం వినోద్ లావణ్యను పెండ్లి చేసుకుంటానని మాట యిస్తాడు ఈలోగా ఇంటినుండి వచ్చిన ఉత్తరాలను అందుకుంటాడు లోగడ ఇచ్చిన అప్పును తనద్వారా వసూలుచేయ ప్రయత్నించిన మదన్‌లాల్‌ను అతను మందలిస్తాడు అప్పు తీర్చి తనఖా దస్తావేజులు తీసుకొని, మేనమామ కూతురు అరుణ వ్రాసిన ఉత్తరం చూచిన లావణ్య తనని నిందించగా వినోద్ తన యింటికి వెళ్ళిపోతాడు తమ్ముడు అశోక్‌పట్ల అరుణ విముఖముగా ఉన్నదని తెలుసుకొని, పాత స్నేహితులను కలవటానికి క్లబ్బుకు వెళ్తాడు వినోద్ భూషణం మనస్సులో వినోద్‌పై రామలింగం నాటిన విషబీజాన్ని విశాల, సుకుమార్‌లు త్రుంచేస్తారు లావణ్యపై గల ప్రేమ కారణంగా అరుణను వివాహమాడలేనని తల్లి కమలాదేవికి, అశోక్‌కి వినోద్ ఖండితంగా చెప్పిన విషయాన్నే అరుణకు చెప్తూ తానామెను ప్రేమిస్తున్నానని తెలియజేస్తాడు అశోక్ వినోద్ లావణ్యను తప్ప వివాహమాడడని తెలుసుకున్న మేనమామ నందనరావు కక్షకట్టాడు మనస్సు బాగోక త్రాగి మత్తులోనున్న వినోద్‌ను తన కోర్కె తీర్చుకునే ఉద్దేశ్యంతో తనని యింటికి తీసుకువెళ్లమంటుంది అరుంధతి కమలాదేవి, కేశవరావుల ప్రార్థనలవల్ల మనస్సు మార్చుకున్న నందనరావు, అరుణ అశోక్ యెడల సుముఖంగా ఉన్నదని తెలుసుకొని ఆనందిస్తాడు

ఆ ఫారమ్‌కి మీరు, విశాలాక్షిగారు సమభాగస్తులుగా మీ ఇద్దరి పేరున రిజిస్ట్రేషను చేయించేను ఆ డాక్యుమెంటునుకూడ మీకు ఇందులో పంపేను ఈ ఫారమ్ విషయంలోకూడా నాకు ఏ చర స్థిరాస్తులపై ఎట్టి హక్కు లేదు ఆ హక్కంతా మీదే

ఇక మూడవది మీ ఇల్లు— మదనలాల్ దగ్గర మూడు దఫాలుగ మొత్తం మీరు పుచ్చుకున్న అప్పు నలభై వేల రూపాయలు, దానిపైన అయిన వడ్డీ అయిదువేలు నేను మీ తరఫున మదనలాల్‌కి చెల్లించి ఆ అప్పును పూర్తిగా తీర్చడమైంది దస్తావేజులపై ఆ తనఖా రద్దు చేయడమైంది ఇక ఆ ఇంటిపైన చుట్టూ ఉన్న ఆ తోటపైన ఒక్క పైసా కూడా అప్పులేదు సంపూర్ణ హక్కు మళ్ళీ మీకు సంప్రాప్తమైంది అందువల్ల మీరు మరే భయాందోళనలకు గురికానవసరంలేదు

నేను, భగవంతుడు నాకు శక్తినిచ్చినందువల్ల మీకు సహాయం చేయగల్గేను ఆ నా పాత్ర నిష్క్రమించవల్సిన సమయం రాగానే నేను ఆ రంగంనుండి తప్పుకున్నాను మీకిప్పుడు అప్పు అన్నది లేదు ఉన్నదంతా ఆస్తే జీవనోపాధికి లాభాలు గడించే ఆ ఫౌండ్రీ, ఆ ఫారమ్ ఉన్నాయి కార్యకలాపాలకు వాటిపైన యాజమాన్యముంది

మీకు, మీ భార్యకు, మీ పిల్లలకు ఆ భగవంతుడు ఆయువు ఆరోగ్య ఐశ్వర్యాలనిచ్చి ఆదుకోవాలని ప్రార్థిస్తున్నాను — ఇట్లు, వినోదమూర్తి ''

రాజభూషణం ఆ డాక్యుమెంట్సును తీసి చదివేడు ఏ డాక్యుమెంటులోను వినోదమూర్తి ప్రస్తావనే లేదు ఫౌండ్రీ, ఫారమ్‌ల రిజిస్ట్రేషన్నాడు వినోద్ తెచ్చిన ప్లీడరు ఎక్కడ సంతకాలను పెట్టమంటే అక్కడ తనూ, విశాలాక్షి, పిల్లలు సంతకాలను చేసేరుగాని ఆ డాక్యుమెంట్లలో వ్రాసిన ఆ వివరాలను తెల్సుకుందుకు కుతూహలం గాని, ధైర్యంగాని లేకపోయింది ఎందువల్లనంటే రాజభూషణంకు ఆనాడు చిల్లిగవ్వకూడా ఆస్తి మిగలలేదు ఉన్నదంతా అప్పుల్లో మునిగి ఉంది అందుకే వినోద్ ఏం చేసినా తెల్సుకునేందుకు ఉత్సుకతలేకపోయింది

రాజభూషణం ఆనాడు వినోదమూర్తిని సంశయించినందుకు చాలా సిగ్గుపడిపోయేడు తలెత్తి భార్య ముఖంలోకి చూడడానికికూడా బిడియపడిపోయేడు విశాలాక్షి చాలా తీక్షణంగా భూషణం ముఖంలోకి చూచింది

''ఏమండీ! ఆనాడు నేను వినోద్ దేముడంటే నమ్మేరు కాదు పైగా ఏవో కుచ్చితమైన సందేహాలను వెలిబుచ్చేరు ఇప్పుడు నిజం తెల్సింది కదా! ఏ స్వలాభం ఆశించకుండా కొన్ని లక్షల విలువగల ఆస్తిని మన పేర వ్రాసి ఎలా నిశ్చింతగా తప్పుకున్నాడో! అంత త్యాగం మనకోసం యెందుకు చేసినట్లు, ఏ ఫలాపేక్ష లేదే మనం వినోద్‌కి ప్రత్యుపకారం ఏం చెయ్యగలం? మనకు ప్రాణం పోసి, ఆస్తి ఇచ్చి మనల్ని మరలా గౌరవంగా బ్రతకమన్నాడు అతడు దేముడు కాకపోతే, వేరే దేముడెక్కడున్నాడండి?''

''నిజమే విశాలా—ఆనాడు ఎంత దుర్దినమో గాని నాకు అట్లాంటి సంశయం కల్గడమే మహాపాపం వినోద్‌కి నా తరఫున, మన కుటుంబం తరఫున ఎలా కృతజ్ఞతలు తెల్పుకోవాలో తెలియడం లేదు

ఈలోగా లావణ్య, సుకుమార్ అక్కడకు వచ్చేరు భోజన సమయమయిందని విశాలాక్షి చిరుకోపంతో లావణ్యను చూసి ఆ ఉత్తరాన్ని అందుకుని లావణ్య చేతిలో పెట్టింది

''చూడమ్మా లావణ్యా — ఒకనాడు నువ్వు మీ నాన్నగారిలా దైవంలాంటి వినోద్‌ని అనుమానించేవు ఈ ఉత్తరం చదువు అతని త్యాగం నీకు పూర్తిగా తెల్సివస్తుంది''

లావణ్య ఆ ఉత్తరాన్ని సాంతంగ చదివి, తండ్రి అందించిన ఆ దస్తావేజులను చదివి, వాటన్నిటిని టేబిలుమీద పెట్టేసి మారుమాట్లాడక వంటింటివైపు వెళ్ళిపోయింది మనస్సులో ఏదో తుఫాను చెలరేగుతుంటే లావణ్య తన పేరును ఆ లేఖలో ఎక్కడా వినోద్ రాయకపోయేసరికి ఆమె దుఃఖం పెల్లుబకసాగింది వంటింట్లో నుండి పెరటివైపుకుపోయి వినోద్ వేయించిన మల్లెపొద క్రిందకు చేరి ఎవ్వరూ చూడకుండా దుఃఖించసాగింది వినోద్ తనపై కోపగించి తరువాత తనను మరచిపోయినందుకు ఆమె హృదయాన్ని ఎవరో కోస్తున్నట్లు చాలా వ్యధను పొందింది

ఆ లేఖను తండ్రి అందించగా కుమార్ చదివేడు

''నేనానాడు చెప్పేనుకదా నాన్నా వినోద్‌గారు


మనపాలిటి దేముడని!'' అని ఎంతో ఆరాధనా భావంతో అన్నాడు విశాలాక్షి భర్తను కోరింది అందరి తరఫున కృతజ్ఞతలు తెల్పుతూ వినోదమూర్తికి ఉత్తరం వ్రాయమని, లావణ్య విషయంకూడ వ్రాసి వినోద్ ఉద్దేశం కనుక్కోమని ప్రశాంతంగా ఆలోచించి ఆ మరునాడు వినోద్‌కి జవాబు వ్రాస్తానన్నాడు రాజభూషణం

జీవిత మాధుర్యం

ఆ మరునాడు పోస్టులో లావణ్య పేరున ఓ ఉత్తరం వచ్చింది అందరూ ఆశ్చర్యపోయేరు ఎవరు వ్రాసుంటారో ఊహాగానాలు చేయసాగేరు లావణ్య ఆ ఉత్తరాన్ని అందుకుని ఉద్వేగపూరిత హృదయంతో గబగబా మేడమీదకు పోయి తన గదిలోకి చేరి ఉత్తరం చింపి చూచింది అందులో ఓ శుభలేఖ వుంది ఆ శుభలేఖను చదివింది అందులో అశోక్‌కి, అరుణాదేవికి వివాహమని వుంది శుభలేఖలో పెండ్లికొడుకు, పెండ్లికూతురు ఫోటోలు ముచ్చటగా ముద్రించివున్నాయి అరుణాదేవిని ఫోటోలో లావణ్య పోల్చుకుంది తను ఆనాడు వినోద్ టేబిలుపైన చూసిన ఫోటోలోని

సౌదీ అరేబియాలో

'ఆడపిల్లల తండ్రులదే అదృష్టం!'



డెహ్రాన్‌లో వున్న పెట్రోలియం, ఖనిజాల విశ్వవిద్యాలయం

"మగవాళ్ళు మంచి దుస్తులు ఆడవాళ్ళు 'బండెడు బంగారం' నగలు ధరించే, పెట్రోలియం దేశం సౌదీ అరేబియాలో ఆడపిల్లల్ని కన్న తల్లిదండ్రులు అదృష్టవంతులు ఎందుకంటే వరకట్నం అనే ఆచారం లేదిక్కడ — కన్యాశుల్కం చెల్లిస్తేనే పెళ్ళి జనాభా చాలా తక్కువ వున్న సౌదీ అరేబియాలో స్త్రీలకు భారత స్త్రీల్లాగ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు లేవు — బంగారంమీద మోజు తప్ప 'బురఖా' తప్పనిసరి — యుక్త వయస్సు వచ్చిన ఆడపిల్లలకి విద్యాలయాలు వేరు చేస్తారు కట్టుడి యెక్కువ — నియమాలు జాస్తి చట్టాలు పకడ్బందీగా వుంటాయి

ఆ మాటకొస్తే 'సెక్సు' నేరాలు అసలు సహించరు సౌదీ అరేబియా ప్రభుత్వంవారు సెక్సు సినిమాలకు అలవాటుపడ్డ యితర దేశస్థులు యిక్కడ 'మోహం' వాచిపోవాల్సిందే — 'మందు' అంటే మరో అర్థం లేదు దొంగతనంగా త్రాగినా వ్యభిచారం చేసినా కాలో చెయ్యో తీసేస్తారు" — అంటూ ఆంధ్ర సచిత్ర వార పత్రిక పాఠకుడు శ్రీ తోట వీర వెంకట సత్యనారాయణ సౌదీ అరేబియాలో 'డెహరాన్' పట్టణం నుంచి తెలియ చేస్తున్నారు - ఈయన అక్కడ ఒక యింగ్లీషు కంపెనీలో అకవుంట్స్ విభాగంలో పనిచేస్తున్నారు పట్టభద్రుడు

ఆ దేశంలో 'కారు' చౌకగా దొరికేది కారు నడిపే యింధనం అదే పెట్రోలు — మన లెక్కలో 50 పైసలు పైకం "పారేస్తే" లీటర్ పెట్రోలు వస్తుంది!! అందుకే పది పదిహేను సంవత్సరాల బాలలు కూడా బురుబుర్రున కార్లు నడుపుతూ కనపడతారు

"ఐతే బియ్యం దగ్గర్నుంచి వేపలదాకా అన్నీ ఎళ్ళ దిగుమతి చేసుకోవాల్సిందే" "పాలు హాలెండు నుంచి" "బసుమతి" బియ్యం పాకిస్తాన్ నుంచి వస్తాయి" లని అక్కడ వారి కంపెనీవారు యిచ్చిన రెండంతస్తుల భవనంలోని వాటాలో వుంటున్న శ్రీ సత్యనారాయణ రాస్తున్నారు అయితే ఆదే భవంతిలో కేవలం భారతీయులేగాదు, ఫిలిప్పీను దేశస్థులు, అరేబియావాసులు గూడా కాపురాలు వుంటున్నారు

ఆయన మరికొన్ని ప్రశ్నలకు యిచ్చిన సమాధానాలు యిలా వున్నాయి "సౌదీ అరేబియాలో భారతీయులు చాలామందే వున్నారు వీరిలో అన్ని రాష్ట్రాలవారూ వున్నారు తెలుగువారు అంటే ఎక్కువ హైదరాబాదు ముస్లిములున్నారు కాని వారు మనతో తెలుగు ఎప్పుడో మాట్లాడినా ఎక్కువగా కలవరు "స్థానికుల" తోనే స్నేహం కట్టాలని ప్రయత్నాలు చేస్తుంటారు!

"ఐతే తెనుగువాళ్ళంతా శుక్రవారంనాడు (సౌదీ అరేబియాలో ఆదివారం పని దినం) సరదాగా కల్సుకుని కాలక్షేపం చేస్తారు"

"గుడిమెళ్ళంకలో పుట్టి పెరిగి దూరదేశానికి వెళ్ళిన సత్యనారాయణగారికి అక్కడి భోజన సదుపాయాలపట్ల ఫిర్యాదులులేవు కాని ఎక్కువ వినోద కాలక్షేపాలు లేవక్కడ — కాలం బాగనే గడుస్తుంది కాని హాబీలు తక్కువ సినిమాహాళ్ళు లేవు చూస్తే టెలివిషన్ అంతే పైగా వాతావరణం ఒకటి చికాకుగానే వుంటుంది" అంటారు సౌదీ అరేబియా వాతావరణం విచిత్రంగా వుంటుంది రెండే కాలాలు ఎండాకాలం, శీతాకాలం చిన్న చిన్న వానజల్లులు, పెద్ద పెద్ద ఇసుక తుఫాన్‌లు సంభవిస్తుంటాయి ఇసక అలా అలా ఎగురుతూవుంటుంది అక్టోబర్ దాకా ఎండలు మండుతుంటాయి

"మనం గౌరవం యిస్తే వారూ యిస్తారు ఇక్కడి ప్రజలు! తెనుగు సాంస్కృతిక సంఘాలు లాంటివి లేవు అసలంత తీరిక ఎక్కడ? పని చేయడానికికదా అక్కడికి మనవాళ్ళు పోయేది - ఉపన్యాసాలు చేయడానిక్కాదుగ!" ఈయనకి అరబ్బీ భాష యింకా అలవడలేదుకాని హిందీ, యింగ్లీషు వచ్చు కనుక జీవితం సుళువుగానే గడిచిపోతోంది ఐతే అరబ్బీ భాష అభ్యాసం మాత్రం వదల్లేదుట "జీతాలు చాలా ఎక్కువే కనుక ఖర్చులు ఎక్కువే మాకు" అని ఆంధ్ర సచిత్ర వార పత్రిక అభిమాని, పాఠకుడైన శ్రీ సత్యనారాయణ అనేక మరికలు తెలిసి తీరుగ తెలియజేశారు పెట్రోలు, బంగారం, ఇసుక యింక పుష్కలంగా కనపడే దేశంలో వుంటున్న ఈ తెనుగు యువకుడు "డెహరాన్"లో ప్రపంచంలోని ఇతర భాషల వారెందరితోనో సహజీవనం గడుపు తున్నారు ✪

దేశదేశాల తెనుగువారి అనుభవాలు

...రుణ ఈమే అంటే — ఆ అరుణాదేవిని ... అశోక్ ఎవరో పెండ్లాడుతున్నారు వినోద్ పెండ్లాడడంలేదన్నమాట! శుభలేఖలోని పెండ్లి తారీఖు చూసింది క్రితంరోజే పెండ్లి జరిగిపోయి వుండాలి ఉత్తరంపైనున్న పోస్టు ముద్రలు చూసింది అశోక్ ఊరు పేరు వ్రాసి పిన్‌కోడ్ నంబరు వ్రాయలేదు అందువల్ల అదే పేరు గల మరో ఊరికి పోయి తిరిగి సరైన చిరునామాకు ఆలస్యంగా చేరింది

ఒమరు ఇవ్వ ... తొందరగా లోనున్న ఉత్తరాన్ని తీసి చదవనారంభించింది

"మై డియర్ వదిన లావణ్య!

నమస్తే — నా సంబోధనకి మీరేమీ గాభరా పడకండి నేను మీ వినోదమూర్తికి తమ్ముణ్ని అతడు నా పెదతల్లి కొడుకు వృత్తిరీత్యా నేను లాయర్ని వినోద్ ఇండస్ట్రీస్‌లో భాగస్వామిని వినోద్ ప్రాణస్నేహితుణ్ని అందుకే మీ విషయమంతా వినోద్ నాతో చెప్పేడు వినోద్ మిమ్మల్ని యెంత గాఢంగా ప్రేమిస్తున్నాడో మీకు తెలియకుంది ఇప్పుడు రాత్రి పగలు మిమ్మల్ని మీ ప్రేమను ఎంతగా తలచుకుని మనోవేదన చెందుతున్నాడో మీకు తెలియదు మీరు వినోద్‌ని చాలా తప్పుగా అర్థం చేసుకున్నారు వినోదమూర్తి చాలా ఉత్తముడు, ఉదారుడు, నిస్వార్థుడు

అతడు తన మేనమామ కూతురైన అరుణాదేవితో బంధుత్వంవల్ల చనువుగా తిరిగే వాడు, కాని ఎన్నడూ ఆమెను ప్రేమించలేదు ... పరిధిని దాటి మాట్లాడంగాని, ప్రవర్తించడం గాని చేయలేదు వారిరువురి నిర్మలమైన స్నేహం

నాకు తెల్సు. అదె, వారిరువురి పవిత్రమైన మనస్సులపై నాకు పూర్తి విశ్వాసం ఉండబట్టే ఆ అరుణాదేవిని నేనిప్పుడు వివాహం చేసుకుంటున్నాను. వినోద్ తమ్ముణ్నయిన నేను అరుణాదేవిని చాలా కాలంనుంచి ప్రేమిస్తూవచ్చేను. ఆమెను నీడలా ఎప్పుడూ వెంటాడేవాణ్ని. మా అన్నయ్యకు నా ఈ ప్రేమ తెల్సు. అతడి ప్రోత్సాహంవల్లే నేను అరుణమీద ఆశలు పెంచుకోగల్గేను. అట్లాంటి వినోద్‌ని మీరు తప్పుగా అంచనావేసి అతడు అరుణను ప్రేమిస్తున్నాడని ఆమెను పెండ్లాడుతాడని అనుకోడం చాలా అసమంజసం. ఈ శుభలేఖను చూస్తే మీకే ఈ వాస్తవం తెలియగలదు.

ఇంకో విషయం మీకు నేను చెప్పాలి. మా ఈ సొసయిటీలో క్లబ్బుల్లో పరిచయమైన అమ్మాయిలతో సరదాగా మాట్లాడడం, పరిహాసాలాడడం, కలసి డాన్సు చేయడం మాకు చాలా సహజంగా జరుగుతుంది. అంతమాత్రాన వికృతంగా ఊహించుకోడం భావ్యంకాదు. ముఖ్యంగా వినోద్ చాలా నీతి, నిజాయితీ గల మనిషి. అతడు మీరు భ్రమ చెందినట్లు పువ్వు పువ్వుకు వ్రాలే తుమ్మెద కాదు.

వినోద్ ఇంతమంది సన్నిహితులైన అందమైన అమ్మాయిలందరిలోకి ఏరికోరి మిమ్మల్నే ప్రేమించడం మీ అదృష్టమనే చెప్పాలి. మిమ్మల్ని నేను చూసింతరువాత, మీ మాటల్ని విన్న తరువాతగాని వినోద్ ఎంత అదృష్టవంతుడో చెప్పలేను. వినోద్ మిమ్మల్ని ఆరాధిస్తున్నాడు. మీరు ఒక్క చల్లని, ప్రేమపూరితమైన లేఖను వినోద్‌కి వ్రాస్తే అతడి తల్లడిల్లిన హృదయం ఊరట చెందుతుంది. అతడి మంచిమనస్సును, మీ అవివేకమైన మౌనంతో మరింత గాయపరుస్తే అతడి పట్టుదల మరింత ఎక్కువై, ఆఖరికి అతడి మనస్సు మీయెందు విరిగిపోవచ్చు. అది తెల్సుకుని జాగ్రత్తపడండి. మీతోటిదే అతడి ప్రపంచం — అది గ్రహించండి.

మా శుభలేఖను చూసింతరువాత మీ సందేహాలు, అపోహలు తొలగిపోతాయని

జీవిత మాధుర్యం

విశ్వసిస్తున్నాను వదినగారూ! మీరు వినోద్‌కి ఉత్తరం వ్రాయడం ఆలస్యంచేస్తే అతడు విదేశాలకు వచ్చే నెల రెండవ తారీఖున వెళ్ళిపోతాడని తెల్సుకోండి. తిరిగి ఎన్నాళ్ళకు వస్తాడో చెప్పలేము. మీరు ఓ నిర్ణయానికి రావడంలో జాప్యంచేస్తే మొదటికే ముప్పురాగల అవకాశముంది — ఇక మీ ఇష్టం.

ఇట్లు — అశోక్‌వర్ధన్

ఆ ఉత్తరం చదువుతున్నంతసేపూ ఆమె కంటివెంట నీరు వరదలై కారుతుంది. ఆమె ఇన్నాళ్ళు పొందిన సందేహ వ్యధంతా కరిగి ప్రవాహమై పారనారంభించింది. ఆ ఉత్తరాన్ని ఆ శుభలేఖను తీసుకుని ఏడుస్తూనే క్రింద హాలులోనికి పరుగెత్తింది. హాలులో కూర్చున్న తల్లి మెడను కౌగిలించుకుని —

"అమ్మా! అన్యాయం చేసేసేనమ్మా — దేముడిలాంటి వినోద్‌గార్ని నా మూర్ఖత్వంవల్ల దూరం చేసుకున్నానమ్మా. అతన్ని అనవసరంగా అనుమానించి దుర్భాషలాడి అతని మనస్సును గాయపర్చేను. అందుకే అతను నాకు ఏ ఉత్తరం వ్రాయడంలేదు, నాన్నగార్కి వ్రాసిన ఉత్తరాలలో కూడ నా పేరును వ్రాయడంలేదు, నా ప్రసక్తి తేవడంలేదు. చూడమ్మా — ఈ శుభలేఖను చూడు. నేనెంత అవివేకినో నీకే తెలుస్తుంది. ఈ ఉత్తరం చదువమ్మా — నా పాపానికి నిష్కృతి లేదని నీకే తెలుస్తుంది," అని ఏడుస్తూ చెప్పింది.

"ఊరుకో అమ్మా ఊరుకో," అని విశాలాక్షి ఆ శుభలేఖను చదివింది. తరువాత ఆ ఉత్తరాన్ని చదివింది. చదవడం పూర్తయ్యేక కాస్సేపు మౌనంగా ఊరుకుంది. తరువాత వంట గదిలోకి వెళ్ళి ఓ గ్లాసుడు చల్లని నీళ్ళు తెచ్చి లావణ్యచేత త్రాగించింది. ఆ సమయంలో రాజభూషణం అక్కడికి వచ్చేడు. తోటలోనుండి. అతడి చేతికి విశాలాక్షి ఆ శుభలేఖను, ఆ ఉత్తరాన్ని అందించింది. తరువాత తను ఓ తువ్వాలు కొసను తడిపి తెచ్చి లావణ్య ముఖాన్ని తుడిచి, లావణ్యను సాంత్వపరిచింది.

"చూడమ్మా లావణ్యా! దుఃఖించి ప్రయోజనంలేదు. ముందు సంగతి ఆలోచించాలి. వినోద్ నీకు మరీ దూరమైపోకుండా నువ్వు వెంటనే అతనికి ఉత్తరం వ్రాయి. దానితో నాన్నగారి ఉత్తరం జతచేసి పంపుదాం. అన్నీ సవ్యంగానే జరుగుతాయి—నా మనస్సు చెబుతూంది. వినోద్ నిదానం గల వ్యక్తి. తొందరపడి మనని విడిచివెళ్ళడు. అతడు మనకింత మేలు చేసి, మన కృతజ్ఞత అందుకోక ఎక్కడికీ వెళ్ళడు."

"అదికాదమ్మా — ఇవాళ ఒకటవ తారీఖు. రేపే రెండవ తారీఖు. అంటే అతడు విదేశాలకు పోయే రోజు. నేను ఉత్తరం వ్రాస్తే అతడికి రేపు అందదు. ఉత్తరంలో నేనెంత క్షమాపణ కోరుతూ వ్రాసినా అతడి మనస్సులో ఏ మూలో నామీద కోపం ఉండవచ్చు — అతడు సమాధానపడకపోనూవచ్చు. అందుచేత నేను వెంటనే హైదరాబాదుకు వెళ్ళి అతను విదేశాలకు పోయే ముందు అతన్ని కలసి మాట్లాడాలమ్మా. ఇన్ని నెలలు నేను పడ్డ మనోవేదన నీకు తెలియదమ్మా! నేను వెంటనే అతన్ని చూడాలి. అతనికి నా మొర విన్నవించుకోవాలి. అప్పుడే నా హృదయానికి ఉపశమనం. నేను వెంటనే హైదరాబాదుకు వెళ్ళేటట్లు చూడమ్మా," అని తల్లిని బ్రతిమాలుకుంది.

విశాలాక్షి లావణ్య మనస్సులోని ఆరాటాన్ని గ్రహించింది.

"అలాగే వెళ్దామమ్మా. నేనూ నీవెంట వస్తాను. ఏమండీ మీరు, నేను అమ్మాయి ఈ రాత్రి గోదావరి ఎక్స్‌ప్రెస్‌లో హైదరాబాదు వెళ్దాం. వినోద్ విదేశాలకు వెళ్ళిపోయేముందు అతడ్ని కలసి స్వయంగా మన కృతజ్ఞతల్ని తెల్పుకుందాం. అమ్మాయి మనస్సు కుదుటపడుతుంది — ఏమంటారు?"


"ఇట్లాంటి పరిస్థితిలో మనం వెంటనే వెళ్ళి వినోద్‌ని కలియడమే మంచిది. అలాగే ఈ రాత్రి బండికే వెళ్దాం. ప్రయాణానికి బట్టలు, అవీ సర్ది ఉంచు — నేను మిగతా విషయాలను చూస్తా."

22

అనుకున్న రెండవ తారీఖు రానేవచ్చింది. కమలాదేవి మనస్సు ఆదోళాగుంది. మూడు వారాలలో తిరిగివచ్చేస్తానని చెప్పి క్రిందటిమారు ఆంధ్రప్రదేశ్ పర్యటనకు బయలుదేరి ఆరు నెలల తరువాత వినోదమూర్తి వచ్చేడు. ఇప్పుడు నాలుగు వారాలు విదేశాలలో పర్యటించి వస్తానంటున్నాడు. మరి ఎన్నాళ్ళకు తిరిగివస్తాడోనని కమలాదేవికి దిగులుపట్టుకుంది. ఆఫీసు వ్యవహారాలు చూడడానికి నందనరావు ఒప్పుకున్నాడు.

నందనరావు స్వయంగా వచ్చి పిలవకపోయినా, పెండ్లికూతురు అరుణ, పెండ్లికొడుకు అశోక్ వచ్చి పెండ్లికి పిలచేరుగనుక కమలాదేవి, వాసంతి పెండ్లికూతురు తరఫున వినోదమూర్తి పెండ్లి

[32వ పేజీ చూడండి]



నవరక్తిని, నవశక్తిని కలిగించే

నెస్కాఫే®





ప్రపంచంలోకల్లా
అత్యధికంగా
అమ్ముడుపోయే
ఇన్‌స్టెంట్ కాఫీ

నూటికి నూరుపాళ్లు స్వచ్ఛమైన కాఫీతో
తయారయ్యే ఒకే ఒక ఇన్‌స్టెంట్ కాఫీ

NS/CAS-1/79 TEL



'ప్రియ బాంధవి'లో సుంకర లక్ష్మి, శారద

శారదకు సంసారపక్షంగా సన్మాన సమావేశం

మన "శారద"కు రెండుసార్లు "ఊర్వశి" వచ్చిన విజం పాఠకులకు తెలుసు. కేరళ భాషా చిత్రాలలో ఆమె నెగ్గింది.

ఈ సంవత్సరం తెలుగు చిత్రం "నిమజ్జనం"లో, శారదకు ఉత్తమనటి బహుమతి లభించింది.

ఒక నటికి మూడుసార్లు జాతీయ స్థాయిలో ఉత్తమనటి అవార్డు రావడం, శారదకు మాత్రమే పేలుపడింది. ఇప్పుడు శారదను అద్వితీయ నటి అని ఘంటాపథంగా చెప్పొచ్చు.

శ్రీపతి ఫిలింస్ నిర్మిస్తున్న "ప్రియబాంధవి" షూటింగు జరుగుతున్నప్పుడు ... శారదకు అవార్డు వచ్చిన శుభవార్త తెలిసింది.

నిర్మాత శ్రీపతిరావుగారు తన చిత్ర నాయికకు స్థానిక తాజ్ హోటల్‌లో సంసారపక్ష సన్మాన సమావేశాన్ని ఏర్పాటుచేశారు.

ముఖ్య అతిథిగా శ్రీ శోభన్‌బాబు పాల్గొన్న శారద సన్మాన సమావేశంలో కృష్ణంరాజు, కాంతారావు, దర్శకుడు దుర్గై, పాత్రికేయులు శ్రీనివాస్ ... ఇంటూరి ... పాండ్యన్, గాయని జానకి, దర్శకుడు దీపక్, నిర్మాత ఎం. ఎస్. రెడ్డి, నటుడు నాగేష్‌గార్లు ... ఆమె నటనా ప్రాభవాన్ని, ఆమె మంచితనాన్ని ... వినమ్ర విధేయతలను ప్రశంసించారు. దర్శకుడు శ్రీ బి. ఎస్. నారాయణ "నిమజ్జనం" చిత్రంలో ఆమె పాత్రను గూర్చి, ఆ పాత్రకు ఆమె యిచ్చిన రూపకల్పనను గూర్చి వెల్లడించారు. నటుడు శ్రీ రంగనాథ్ ఈ సమావేశాన్ని తియ్యగా నిర్వహించారు.

తనకు మూడుసార్లు ఉత్తమనటి అవార్డు వచ్చినా, ఎప్పటివలె ఆత్మీయంగా ... ఆప్యాయంగా పలకరించవలసిందిగా, ఆమె కోరింది.

"నిమజ్జనం" చిత్రంలో నటించడానికి, దర్శకుడు శ్రీ బి. ఎస్. నారాయణ పొత్తిడి, తన కార్యదర్శి అమరనాథ్, కాస్ట్యూమ్ మేకర్ పొత్తిడి కారణమని, శ్రీమతి శారద సభాముఖంగా తెలిపింది.

శ్రీపతి ఫిలింస్ మేనేజరు వెంకటేశ్వరరావు గారి వందనసమర్పణతో సభ జయప్రదంగా ముగిసింది.

"ప్రియబాంధవి" - ఒక మంచి చిత్రం

పరిశ్రమతో పదేండ్ల అనుబంధం వున్నా... నిర్మాతగా, శ్రీపతిరావుగారికి "ప్రియబాంధవి" చిత్రం తొలి ప్రయత్నమే. హైదరాబాదులో "విజయ్‌షీస్"లో ఒకరుగా శ్రీపతిరావుగారిని పేర్కొనాలి.

శ్రీపతి ఫిలింస్ పతాకంపై ఆయన ఓ చక్కటి చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇటీవల ఓ రోజున "ప్రియబాంధవి" చిత్రం తాలూకు రషస్‌ను, కొందరు చూశారు.

వీక్షకులు... వున్నది వున్నట్టు చెప్పేవాళ్ళ చిత్రం చూచిన తరువాత వారందరి అభిప్రాయాన్ని, మా విలేఖరి అడిగాడు.

హృదయాన్ని కదిలించిన కథగా, మనసుకు హత్తుకునే కథగా, మధురానుభూతిని కలిగించే కథగా "ప్రియబాంధవి"ని, వారు ప్రశంసించారు.

అసభ్యత లేని నీట్ ట్రీట్‌మెంటల్ చిత్రంగా, రూపొందించిన దర్శకుడు దుర్గైగారిని అభినందించారు.

"ప్రియబాంధవి" పాత్రధారిణి శ్రీమతి శారద నటనకు "ఏవన్" సర్టిఫికేటునిచ్చి... ఆమె కనిపించిన ప్రతి సన్నివేశం... అపురూపంగా వుందని మెచ్చుకున్నారు.

సంసారపక్షంగా సాగిన ఓ మంచి చిత్రం "ప్రియబాంధవి" అని... సినిమాను చూచిన వీక్షకులు చెప్పారు.

తొలి ప్రయత్నంలో... నిర్మాత శ్రీపతిరావు గారికి యింత మంచి పేరు రావడానికి కారణం... "ప్రియబాంధవి" కథనంలోని మహాత్మ్యం.

ఈ చిత్రంలో శారద, రంగనాథ్, రూప, ధూళిపాళ. నాగేష్ ప్రధాన పాత్రధారులు. ఈ కుటుంబగాథా చిత్రానికి సముద్రాల రచనను, పెండ్యాల సంగీతాన్ని, వరదారెడ్డి శిల్పాన్ని, రామకృష్ణ సహదర్శకత్వాన్ని, రంగా ఛాయాగ్రహణాన్ని నిర్వహించారు.

శ్రీపతిరావుగారికి నిర్మాణ నిర్వాహకుడిగా వెంకటేశ్వర్లు సంపూర్ణ న్యాయాన్ని చేకూర్చిన "ప్రియబాంధవి"కి ప్రేక్షకుల రక్షణ తప్పక లభిస్తుంది.

"రావినూతల"లో ముద్దు-ముచ్చట

ప్రముఖ నటుడు శ్రీ గిరిబాబుకు వెరైటీ కథలను అందించాలనే అభిలాష మెండు. తన మొదటి చిత్రం "దేవతలారా దీవించండి"లో కొంత క్రైమ్‌ను, కొంత సెంటిమెంటును, చూపెట్టారు. తన రెండవ చిత్రం "సింహ గర్జన"లో రాజ్యకాంక్ష, కలహాలు, కత్తియుద్ధాలు చూపెట్టారు. తన మూడవ చిత్రం "ముద్దు-ముచ్చట"లో ఫామిలీ సెంటిమెంట్స్‌ను, రాగాను రాగాలను చూపెడుతున్నారు. గిరిబాబుగారి సమర్పణలో శ్రీమతి వై. శ్రీదేవి నిర్మిస్తున్న మాధవీ చిత్రవారి "ముద్దు-ముచ్చట" వర్ణచిత్రం ఏప్రిల్ 10వ తేదీ శ్రీ గిరిబాబు స్వగ్రామమైన "రావినూతల"లో ప్రారంభమైంది. మే 10కి చిత్రం పూర్తవుతుంది.

మూడుసార్లు ఉత్తమ నటి పట్టాన్ని సంపాదించిన శ్రీమతి శారద ప్రధాన పాత్రధారిణిగా యువదర్శకుడు శ్రీ కె. వాసు దర్శకత్వంలో రూపొందే "ముద్దు-ముచ్చట" చిత్రంలో మురళీమోహన్, శ్రీధర్, గిరిబాబు, యం. రంగారావు, కవిత, గీత, నిర్మల ముఖ్య పాత్రలను పోషిస్తున్నారు. గిరిబాబు (కథ), జంధ్యాల (మాటలు), చక్రవర్తి (సంగీతం), వెంకట్ (ఛాయాగ్రహణం), రంగారావు (కళ), కందస్వామి (కూర్పు), శ్రీనివాస్ (ప్రొడక్షన్), యస్. రామచంద్రరావు (సహకార దర్శకత్వం) సాంకేతిక సారధ్యం వహిస్తున్నారు.



'ఇల్లాలి ముచ్చట్లు'లో ప్రభ, మురళీమోహన్

ప్రేమాలయ విదేశీ ప్రయాణం

"అందమైన అనుభవం" చిత్రాన్ని శ్రీ కె. బాలచందర్ దర్శకత్వంలో నిర్మించిన ప్రేమాలయ అధినేత శ్రీ వెంకట్రామన్ తన తదుపరి చిత్రం "పడమటి గాలి" షూటింగ్‌ను విదేశాల్లో జరపడానికి నిర్ణయించారు. ఈ నెల (ఏప్రిల్) 20న లొకేషన్స్ చూడడానికని శ్రీ బాలచందర్, శ్రీ వెంకట్రామన్, శ్రీ యం. యస్. విశ్వనాథన్, శ్రీ లోకనాథ్ ఫారిన్ వెళ్లారు. మే మొదటి వారంలో తిరిగివస్తారు. జూన్ 15 నుంచి జూలై 15 వరకూ ఒకే షెడ్యూల్లో చిత్రాన్ని పూర్తిచేయదలచామని దర్శక, కథకుడు శ్రీ బాలచందర్ చెప్పారు. కమలహాసన్, శ్రీదేవి ముఖ్య జంటగా కన్పించే ఈ చిత్రానికి "అందమైన అనుభవం" యూనిట్టే పనిచేస్తుంది. ఈ చిత్రాన్ని కూడా శ్రీ రావుల అంకయ్యగౌడ్ తీసుకునే అవకాశం లేకపోలేదు.

మంచిమనిషి కొత్త సంస్థ

తెలుగు చిత్రరంగంలో అందరితో మైత్రిగా వుంటూ ... ప్రతి వ్యక్తిని తన మంచిమనసుతో ఆకర్షించుకునే స్నేహశీలి శ్రీ హరికృష్ణ ... తెలుగువాళ్ళ పర్వదినాన ఒక కొత్త బాధ్యతను ప్రారంభించారు.

నైజాంలో చిత్ర చిత్ర ప్రవర్ధమానంగా వెలుగొందుతున్న లక్ష్మి చిత్రను ... కోస్తా ప్రాంతంలో కూడా నిర్వహించడానికి నిశ్చయించి... విజయవాడలో ఆఫీసు స్థాపించారు.


ఈ సంస్థలో ఒక అగ్రశ్రేణి నటుడు... ఒక ప్రముఖ నిర్మాత ... ఒక విఖ్యాత దర్శకుడు ... ఒక ప్రముఖ వ్యాపారవేత్త భాగస్వాములుగా వున్నారని తెలిసింది.

వ్యాపారదక్షత, వ్యవహారదక్షత, ఆలోచన శక్తి వంటి వుత్తను ఆయుధాలను గొన్న శ్రీ హరికృష్ణకు ... ఈ కొత్త ప్రయత్నం శుభయోగాన్ని ఇస్తుందని ఈ కలం నమ్ముతూంది.

శ్రీ హరికృష్ణ నెలకొల్పిన పంపిణీ సంస్థ... ప్రథమంగా విడుదలచెయ్యనున్న చిత్రం మరో మంచిమనిషి శ్రీ చటర్జీ నిర్మిస్తున్న "జూదగాడు" చిత్రం గావడం ... గమనార్హం.

ఈ సంస్థ ద్వారా పంపిణీకాబడే చిత్రాల వివరాలు: "శ్రీ లక్ష్మి ప్రొడక్షన్స్, సురేష్ మూవీస్, రాధాకృష్ణ మూవీస్, శ్రీ రాజలక్ష్మి ఆర్ట్ పిక్చర్స్, వెంకటేశ్వర మూవీ క్రియేషన్స్, విజయ క్రియేషన్స్, టాగూర్ ఆర్ట్స్".

పరిశ్రమకు ... ఎగ్జిబిటర్లకు నడుమ సత్సంబంధాలను పెంచే గురుతర బాధ్యతను నిర్వహించగల శక్తిని ఆ దేవుడు చిరంజీవి హరికృష్ణకు ప్రసాదించాలని ఈ కలం కోరుతూంది.



'కొత్త అల్లుడు'లో ఒక దృశ్యం

ఇది విన్నారా?

★ నవశక్తి పిక్చర్స్ పతాకం క్రింద శ్రీ పి. గంగాధరరావు సూపర్‌స్టార్ శ్రీ ఎన్. టి. ఆర్‌తో నిర్మిస్తున్న భారీ చిత్రంలో వారికి జంటగా హిందీ నటి రాధా సలూజాను ఎన్నిక చేసినట్టు తెలుస్తూంది. కుమారి సుభాషిణి కూడా ఒక ముఖ్య పాత్రను పోషిస్తున్న ఈ చిత్రం షూటింగ్ హైదరాబాద్‌లో శరవేగంగా జరుగుతూంది. శ్రీ నందమూరి రమేష్ దర్శకత్వంలో తయారవుతున్న ఈ వర్ణ చిత్రంలో శ్రీ ఎన్. టి. ఆర్. కాంబినేషన్‌లో తొలిసారిగా రజనీకాంత్ నటించడం మరొక విశేషం.

★ రూపశిల్పి శ్రీ జయకృష్ణ దాదాపు 40 లక్షల వ్యయంతోకూడిన "అల్లావుద్దీన్ అద్భుతదీపం" చిత్రాన్ని జయకృష్ణ ఫిలింస్ బ్యానరుపై నిర్మిస్తున్నారు. జూన్ నుంచి "సీతారాములు" అనే సాంఘిక చిత్రాన్ని నిర్మించే ప్రయత్నంలో వున్నట్టు, ఆ చిత్రానికి దర్శకుడెవరు అనేది ఇంకా తేలనట్టు చెప్పారు శ్రీ జయకృష్ణ.

★ ప్రముఖ నిర్మాత శ్రీ రంజిత్‌కుమార్ రంజిత్ ఆర్ట్స్ బ్యానరుపై ప్రముఖ దర్శకుడు శ్రీ కె. బాలచందర్ దర్శకత్వంలో ద్విభాషా చిత్రాన్ని (తెలుగు, తమిళం) నిర్మిస్తున్నారు. ఆ చిత్రాలకు సంబంధించిన సాంగ్ రికార్డింగ్ ఉగాది పర్వదినాన ఏ. వి. యం. లో జరిగింది. శ్రీ ఆత్రేయ వ్రాసిన పాటను శ్రీ యం. యస్. విశ్వనాథన్ సంగీత దర్శకత్వంలో సుశీల, బాలసుబ్రమణ్యం పాడారు. ఈ చిత్రం షూటింగ్ త్వరలో ప్రారంభం.

— శ్రీనివాస్ ★

'నేను నిన్ను మరువలేను'లో లక్ష్మి

పంచభూతాలులో ... నిక్షేపాలు

గ్రామపెద్దలు గుడిలోకి ప్రవేశించారు. పంతులు తాళపత్ర గ్రంథాన్ని తీసి చదవసాగాడు : "చంద్రగిరి సామ్రాజ్యాధినేత శ్రీ శ్రీ వీర తుళువ నరసింహరాయ ప్రభువులవారు – రామాపురంలో నెలకొల్పియున్న శ్రీ శక్తిపరమేశ్వరీ ఆలయంలో శ్రీ అమ్మవారి రత్న ఖచిత మణి మాణిక్య వజ్ర

జి. వి. జి. పేజీ

వైఢూర్య సంశోభితమైన సువర్ణాభరణములను, పది లక్షల టంకముల విలువైన నిధిని – తెలుగు సామ్రాజ్యపు ఎల్లలపై దండెత్తి వచ్చిన ఈ తురుష్కుల బారి నుండి రక్షించుటకు శ్రీ అమ్మవారికి కానుకగా దేవాలయ ప్రాంగణంలో శ్రీ శక్తిపరమేశ్వరీ – ఇక్కడే – పదిహేను మూరలలో నిక్షేపింపజేసిరి..."

"టంకాలంటే ఎన్ని రూపాయలండి?" అన్నాడు భుజంగం.

"ఇంతకీ, ఆ నిధి ఎక్కడున్నట్టు?" అడిగాడు రంగారావు.

"అదేనండీ! ఏ దిక్కున వున్నదీ స్పష్టంగా తెలియడంలేదు," అన్నాడు పంతులు.

"ఏమయ్యా, పూజారీ! మాకు తాటాకు రాతలు చదవడం రాదని ఆ లైన్ తప్పించాలని చూస్తున్నావా?" అన్నాడు రంగారావు.

"శివ శివా! ఇలా చూడండి. ఇక్కడే సరిగ్గా చెద పట్టేసిందండి. హమ్మా! వీటి సిగతరగా! ఆ తినేదేదో రాయలవారినో, శక్తిపరమేశ్వరినో తినెయ్యక, మనకు కావలసిచోటే తినేసిందండీ పాపిష్టి చెద..."

"మన వీరబ్రహ్మం బంగారు పనివాడు. ఏ మూల బంగారం వున్నదో ఆ మాత్రం వాసన పట్టరాదా?" అన్నాడు ప్రసాద్.

"అయ్యా, చేతిలో బంగారం తేడాపాడాలు చెప్పగలను గాని – ఎక్కడ పాతేసింది, ఎలా వుందీ నేనెలా చెప్పను?" అన్నాడు వీరబ్రహ్మం.

"ఏడిశావులే. దిక్కు తెలిసిపోయింది. తవ్వాలి ... పలుగూ, పారా అందుకో," అన్నాడు రంగారావు రంగంలోకి దూకుతూ.

రావుగోపాలరావు (రంగారావు), శరత్‌బాబు (ప్రసాద్), త్యాగరాజు (భుజంగం), కె. కె. శర్మ (పంతులు), సి. హెచ్. కృష్ణమూర్తి (వీరబ్రహ్మం) పాల్గొన్న విజయకళా ఆర్ట్స్ "పంచభూతాలు" వర్ణ చిత్రాన్ని పి. సి. రెడ్డి దర్శకత్వంలో ఎం. పీతాంబరం నిర్మించారు.

జె ఎస్ వి ప్రొడక్షన్స్ చిత్రంలో మధుర గాయని విజయలక్ష్మీశర్మ గానం

"యశోదకృష్ణ" చిత్రం ద్వారా పరిచయం గావింపబడిన గాయని విజయలక్ష్మీశర్మ ఎ వి. ఎం. స్టూడియోలో జె. వి. ఎస్. ప్రొడక్షన్స్ చిత్రం కోసం "ఆగాలి ... ఆగిపోవాలి, చూడమంటే మాచిపోవాలి" అనే కొసరాజు గీతాన్ని శ్రావ్యంగా గానం చేస్తూంటే, ఆమె ఆంధ్రావనికే కాక అచిరకాలంలో అఖిలభారతావనికే సునాయాసంగా అలరించగలదేమో అనిపించింది అప్పుడక్కడున్న వారికి. 'జానపది' పాడినా, జయదేవుని 'అష్టపది' పలికినా ఆమె స్వరఝరి అవ్యక్తమాధురీలహరి. కొత్తగా ఆమె "నరుడా ఏమి నీ కోరిక, సృష్టిరహస్యాలు, మనిషి – మృగం, భారత వారసులు, భావిపౌరులు, కథ మారింది, శ్రీనివాస కల్యాణం, ఛాయ, తల్లి దీవెన," వగైరా చిత్రాలలో పాడారు.

పి. ఎం. వెంకటేశ్వరరావు దర్శకత్వంలో జె. ఎస్. వి. ప్రొడక్షన్స్ నిర్మించే చిత్రంలో సుధాకర్, రంజిత్‌కుమార్, లక్ష్మీచిత్ర (వైజయంతి), శంకర్‌నారాయణ పాత్రధారులు. ఏప్రిల్ 25 నుంచి మే 20 వరకు చిత్తూరు, కాళహస్తి, హైదరాబాద్ ప్రాంతాల్లో ఒకే షెడ్యూల్‌లో చిత్రీకరణ పూర్తవుతుంది. పినిసెట్టి రచయిత. శ్యామ్ సంగీత దర్శకుడు. సురేష్ ఛాయాగ్రాహకుడు. కూర్పు : విజయా జయరాం. సహనిర్మాత : పి. వి. జానకిరాం. సమర్పణ : శోభారమణయ్య.



స్క్రీన్‌ప్లే దర్శకత్వం **దీపక్** కథ **డా॥ప్రభాకరరెడ్డి** నిర్మాతలు **జి రాధాదేవిగుప్త, ఎ కృష్ణయ్య** **లక్ష్మీచిత్ర**

హిందీ దర్శకుడు బాసూ చటర్జితో ఇంటర్వ్యూ

ప్రముఖ హిందీ దర్శకుడు బాసూ చటర్జీ ఒకప్పుడు పత్రికా రచయిత అని చాలామందికి తెలియదు. ఆగ్రా విశ్వవిద్యాలయంలో పట్టా పుచ్చుకున్న అనంతరం 19 సంవత్సరాలపాటు రాజకీయ కార్టూనిస్టుగా ఫ్రీ ప్రెస్, బ్లిట్జ్ పత్రికల్లో పనిచేశారాయన.

1966లో ఆయన బొంబాయిలో స్థాపించిన "ఫిలింఫోరం" ఆయనకి విదేశీ చిత్రాలనేకం చూసే అవకాశం కల్పించింది. వాటి ప్రభావంవల్ల ఆయన చిత్రరంగంలో ప్రవేశించారు.

1970లో ఆయన చిత్రం "సారా ఆకాశ్" విడుదలైంది.

"రజనీగంధా" చిత్ర రంగంలో అపూర్వ విజయాన్ని సాధించి బాసూ కీర్తిని దశదిశలా వ్యాపింపచేసింది. "ఖట్టా మీటా" 12 భారతీయ చిత్రాల్లో అగ్రస్థానాన్నలంకరించింది.

ఇటీవల నేనాయన్ని కల్సుకున్నప్పుడు అనేక విషయాలపై మా చర్చ సాగింది.

"మీ చిత్రాల్లో ఎక్కువగా విదేశీ భావాలే కన్పిస్తాయి" అన్నాను.

"అన్నిట్లో అలా ఉండదు. కొన్నిటిలో మాత్రం అలాగే ఉంటాయని నేనూ అంగీకరిస్తాను. విదేశీ చిత్రాల్లోని కల్పన నన్ను ప్రభావితం చేస్తుంది. అంతమాత్రాన వాటిని మన ప్రేక్షకుల మీద రుద్దటం నా అభిమతం కాదు. నా భావాలు, కల్పన ప్రేక్షకులకు నచ్చటం నాకెంతో ఆనందాన్నిస్తుంది" అన్నారాయన.

"మిమ్మల్ని ఏ చిత్రాలు ఉత్తేజితుల్ని చేశాయి ?"

"అడాప్షన్, కారవాన్, థర్టీనైన్ స్టెప్స్ చిత్రాలు నాకు నచ్చాయి. నాకు మరీ నచ్చింది 'థర్టీనైన్ స్టెప్స్'. దాని ఆధారంగా 'చక్రవ్యూహ' నిర్మించాను, త్వరలోనే విడుదలవుతుంది. రాజేష్, నీతూ ముఖ్య పాత్రధారులు. ఇక 'మై ఫెయిర్ లేడీ' ఆధారంగా 'మన్ పసంద్' తీస్తున్నాను. దేవ్, టీనా నాయకా నాయికలు. నాకు నచ్చిన యితివృత్తాన్ని నా భావాలకు అనుగుణంగా మార్చి వాస్తవికతకు ప్రాధాన్యతనిస్తాను. 'మేక్ బిలీవ్' హీరోలంటే నాకు యిష్టం ఉండదు. అందుకే నా చిత్రాలు ప్రేక్షకులకు నచ్చుతాయని నా నమ్మకం." అంటారు బాసూచటర్జీ.

ప్రస్తుతం ఆయన 'జీనాయహా', 'రత్నదీప్', 'సారాజహా' చిత్రాలకు దర్శకత్వం వహిస్తున్నారు.

కొత్త మొహాలు !

"మీరు ఎన్నుకున్న కొత్త ముఖాలు ప్రేక్షకుల ఆదరణ పొందటంలో రహస్యం ఏమిటి ?" అన్న నా ప్రశ్నకు —

"అదంతా భగవదనుగ్రహం. నా చిత్రాలకు స్వయంగా నేనే కథ వ్రాసుకుంటాను. అందులో



పాత్రలన్నీ నా కళ్లముందు స్పష్టంగా కన్పిస్తుంటాయి. వాటికి సరిపోయే ముఖాల్ని మాత్రమే ఎన్నుకుంటాను. 'సారా ఆకాశ్' చిత్రానికి డజను మందిని చూశాను. ఒకరు నచ్చారు. "స్వామి" చిత్రానికి గిరీష్‌కర్నాడ్ కంటే ముందు సంజీవ్ కుమార్ కనిపించాడు. కానీ ఆయన ముఖం ఆ పాత్రకి సరిపోదు కాబట్టి కర్నాడ్‌చేత వేయించాను" అన్నారాయన.

నిర్మాతలు ఆయనవద్దకు వచ్చి ఎన్నో కథల్ని, యితివృత్తాల్ని చెప్పి సలహాలు అడుగుతూ ఉంటారు.

"కానీ నేను మాత్రం నాకూ, నిర్మాతలకీ నచ్చినవి మాత్రమే స్వీకరిస్తాను" అన్నారు బాసూచటర్జీ.

ఆయన మొదట్నుంచీ పట్నవాసంలోనే పెరిగినందువల్ల —

"గ్రామీణ వాతావరణంలో చిత్రం నిర్మించగలననే నమ్మకం నాకులేదు" అంటారు.

దేశంలో సినిమాహాళ్ల కొరతగురించి చెప్తూ —

"మన దేశంలో సినిమాహాళ్ల సంఖ్య చాలా తక్కువ. గత సంవత్సరంలో మొత్తం 615 చిత్రాల నిర్మాణం జరిగింది అని కేంద్ర సమాచార మంత్రిగారే అన్నారు. దేశంలో ఉన్నవి 8 లేక 9 వేల సినిమా థియేటర్లే. ఆ విషయం వారు చెప్పలేదు. చిత్ర నిర్మాణం, ప్రేక్షకుల సంఖ్య విపరీతంగా పెరిగిన దృష్ట్యా 80, 90 వేల థియేటర్లు అవసరం. ఫిలిం ఫైనాన్స్ కార్పొరేషన్ చిన్నతరహా థియేటర్లకు కోటి రూపాయల పథకాన్ని ప్రకటించింది. అలాకాక ప్రభుత్వమే స్వయంగా పూనుకుని చిన్న కళామందిరాలను నిర్మించాలని నా అభిప్రాయం" అన్నారు.

చిత్రాలు చూసేటప్పుడు బాసూచటర్జీ నిశితంగా పరిశీలిస్తూ టెక్నికల్ నోట్స్ వ్రాసుకుంటారు ఎందుకంటే —

"ఇట్ ఈజ్ ఏన్ ఆపర్ట్యూనిటీ టు ఎన్‌రిచ్ మై ఎక్స్‌పీరియన్స్" అంటారాయన.

— మాస్టర్ గచ్చు భూమేశ్వర్

* జి. వి. జి. పేజీ *

ఆణిముత్యాలులో అసలు విషయం

"మేనేజర్ గారూ ! మా బాబా, మా నాన్నగార్ని చంపారా ?" అడిగాడు రవి (చంద్రమోహన్).

"నేను మాత్రం కళ్ళతో చూశానా ? అప్పుడందరూ అలా అనుకున్నారు," అన్నాడు రంగనాథం (రావ్‌కుమార్).

"మీరది నమ్ముతున్నారా ?"

"అప్పటి పరిస్థితి నన్నుకూడా నమ్మించింది. దగ్గర బంధువులు ఎవరూ లేనందున — చివరి రోజుల్లో నాన్నగారు నమ్మి, పాపయ్య పేర పవర్‌పట్టా రాయించారు. నాన్నగారు బ్రతికి లక్షణంగా వుంటే, వారికి అధికారం రాదు గనుక, అలా చేసివుంటారని అనుకున్నాం."

"అధికారంకోసం ఇంత నీచమైన పని చేస్తాడా పాపయ్య ? గాదె కింద పందికొక్కులా మా సొమ్ము తింటూ మాకింత ద్రోహం తలపెడతాడా ? వుండు. వీడి నీ రోజే ఇంటి నుండి గెంటేస్తా."

"ఆస్తిపాస్తులతోపాటు మన వ్యాపార లావాదేవీలన్నీ ప్రస్తుతం అతని గుప్పిట్లో వున్నాయ్. తొందరపడి వున్నపళాన పంపేస్తే, నష్టపోయేది మనమే."

అదీ నిజమే—అన్నట్లు తల పంకించాడు రవి.

విద్వాన్ ప్రసాద్ రచన, దర్శకత్వంలో జాలూరి సుబ్బారావు నిర్మించిన సంగమేశ్వర పిక్చర్స్ "ఆణిముత్యాలు" చిత్రం త్వరలో విడుదలవబోతోంది.

'పెద్దిల్లు—చిన్నిల్లు'లో మోహన్‌బాబు, దీప



దొంగలకు సవాల్‌లో ఎవరు దొంగ?

రూమ్‌లోకి వచ్చిన రాజు (కృష్ణ) రేఖను చూసి, నిర్ఘాంతపోయాడు "మళ్ళీ ఇక్కడికెందు కొచ్చారు?" అన్నాడు

"మిస్టర్! మీరింత మోసగాళ్ళనుకోలేదు ఈ బాక్స్ నాది కాదు స్టేషన్‌లో మీరే నా బాక్స్‌ను ఎవరికో ఇచ్చేశారు మీరూ, అతనూ కూడబలుక్కున్నారా?" అంటూ రేఖ (జయప్రద) బాక్స్ తెరిచి చూపించింది అందులో చిత్తుకాగితాలు చూసి రాజు మరింత నివ్వెర పోయాడు "వాడెవడోకూడా నాకు తెలీదు పొరపాటున బాక్స్ మారిపోయివుంటాయి ఆల్‌రైట్! ఆ బాక్స్ విలువ ఎంతో చెప్పండి ఇచ్చేస్తాను," అన్నాడు

"ఆ బాక్స్‌లో వున్న ఆర్టికల్స్ విలువ లక్షరూపాయలు రెండు రవ్వల నెక్లెస్ లున్నాయి నాలుగుజతల బంగారుగాజు లున్నాయి పారిస్‌లో

జి. వి జి పేజీ

కొన్న బ్రోచ్, లండన్‌లో కొన్న పెండెంట్ లని రేఖ చెప్పుకుపోతూండగా "రోమ్‌లో కొన్న బ్రాకెట్," అని అందించాడు రాజు

"ఏయ్, మిస్టర్! వేళాకోళంగా వుందా నేనిప్పుడే పోలీస్ రిపోర్ట్ ఇస్తా," అంది రేఖ కోపంగా

"మిస్ మిస్ "

"మిస్సేమిటండీ మిస్సు నా పేరు రేఖ

"ఓ—కే చూడండి ఐ యామ్ రియల్లీ సారి వాడ్నెలాగైనా పట్టుకొని, మీ పెట్టె మీ కప్పగిస్తాను"

"ఈపాటికి వాడు మొత్తం అమ్మేసి వుంటాడు"

'తూర్పు వెళ్ళే రైలు'లో మోహన్, సుమంగ

'మరెలా?"

"ఈరోజు నేను చెప్పినట్టు మీరు వింటే, పోలీస్ రిపోర్ట్ ఇవ్వను," అంటూ రేఖ పెట్టె తలుపు మూసి, తృప్తిగా నవ్వుకుంది

15 భారీ సెట్లలో నిర్మించబడిన త్రిమూర్తి కంబైన్స్ "దొంగలకు సవాల్" వర్ణ చిత్రం త్వరలో విడుదలవుతుంది పి బాబ్జి, ఉప్పలపాటి సూర్యనారాయణబాబు నిర్మించిన ఈ చిత్రానికి కె ఎస్ ఆర్ దాస్ దర్శకుడు

ఇద్దరు తారల చిత్రాలు

పోల్కంపల్లి శాంతాదేవి నవల "చండీ ప్రియ"ను అంజలీ పిక్చర్స్ సంస్థ వి మధుసూదన రావు దర్శకత్వంలో తెరకెక్కిస్తోంది శోభన్‌బాబు, జయప్రద, అంజలీదేవి, చిరంజీవి, గుమ్మడి కాంతారావు, అల్లు రామలింగయ్య, సువర్ణ, విజయకళ పాల్గొంటారు సత్యానంద్ సంభాషణల కర్త కన్నప్ప ఛాయాగ్రాహకుడు సి వి రమణ సహదర్శకుడు సంగీత దర్శకుడు, నిర్మాత ఆదినారాయణరావు ఏప్రిల్ 27 నుంచి మే 5 వరకు తొలి షెడ్యూల్ జరుగుతుంది

నిర్మాత జి రాజేంద్రప్రసాద్ సారధ్యంలో విజయలలిత సమర్పించే రాజా ఆర్ట్ ఎంటర్ ప్రైజెస్ చిత్రంలో ఆమెతోపాటు శోభన్‌బాబు, వాణిశ్రీ ముఖ్య పాత్రధారులు సత్యానంద్ రచయిత చక్రవర్తి సంగీతంలో వేటూరి గీతాలు రాస్తున్నారు నిర్మాతలు డి వెంకట్రామయ్య, త్రినాధ్ మే 5న షూటింగ్ ప్రారంభమవుతుంది ★



కొడుకు తరపున పెండ్లికి వెళ్ళేరు వాళ్ళను చూడ గానే నందనరావు తన పట్టుదలను సడలించుకుని ఆనందంతో ముందుకు వచ్చి ఆ ముగ్గురిని ఆహ్వానించి వారందర్నీ సంతోషంగా ఆ పెండ్లి పందడిలో పాల్గొనేటట్లు చేసేడు

వినోదమూర్తి అరుణకు పాతికవేలు ఖరీదుచేసే డైమండు నెక్లెసు పెండ్లికానుకగా ఇచ్చేడు అశోక్‌కి ఖరీదైన ఇంపోర్టెడ్ రేడియోగ్రాము, కేసెట్లను కూడ ప్లే చేసేది, స్టీరియోఫోను ఎఫెక్టులతో నున్నది ప్రెజెంటుచేసేడు పెండ్లిలో అశోక్ సంగీతప్రియుడని వినోద్‌కి బాగా తెలుసు

ఆ పెండ్లిలో అందరు బంధువులు మళ్ళీ మనస్పర్ధలులేకుండా ఏకమయ్యేరు మరే క్రోధాలు, సంశయాలు ఉంచుకోకుండా అందరూ

జీవిత మాధుర్యం

[24వ పేజీ తరువాయి]

సరదాగా మాట్లాడుకున్నారు వినోద్ స్వయంగా మేనమామకు తన అమెరికా ప్రయాణం గురించి చెప్పేడు నందనరావు సంతోషించేడు

"మామయ్యా! మరి నువ్వు ఎప్పటిలా ఆఫీసుకు వచ్చి, మళ్ళీ రధసారధ్యం వహిస్తేగాని నేను వెళ్ళడం ఇబ్బందే దయచేసి రేపటినుండి నువ్వు మన కంపెనీ ఆఫీసుకు రావాలని నా కోరిక"

"అలాగేలేవోయ్ - ఇంట్లో కూర్చుంటే నాకు మాత్రం ఎలా తోసుపోతుంది చెప్పు అమ్మాయి అత్తవారింటికి వెళ్ళిపోతుందాయె ఇంట్లో ఒంటరిగా కూర్చుని బాధపడేకన్నా కంపెనీకి వచ్చి వ్యవహారాలు చూసుకుని కాలక్షేపం

చేయడమే నాకు మంచిది సరే రేపట్నుంచి వస్తా'

అందరూ ఆ వార్తను విని చాలా సంతోషించేరు

వాసంతి అన్నకు సూటుకేసులలో బట్టలు సర్దుకోడంలో సహాయపడ్తోంది తొమ్మిది గంటలకు అరుణ, అశోక్ వచ్చేరు ఆసరికి ఆ గదిలోనే కమలాదేవి కూర్చుని మధ్య మధ్యన కొడుక్కి సలహాలిస్తోంది

"ఏం అన్నయ్యా! బట్టల్ని సర్దుకోవడమయి పోయిందా? పాస్‌పోర్టు ప్లేను టిక్కెట్లు అన్నీ జాగ్రత్తపెట్టుకున్నావుకదా — గవర్నమెంటు పంపిన ఆ రిప్రెసెంటేషన్ను వుంచుకున్నావుకదా?" అని గుర్తుచేసేడు

"ఆ! అన్నీ సరిగానే పెట్టుకున్నాను

మళ్ళీ మీ రోజువారీ పనులు మామూలుగా చేసుకోవాలని ఆత్రుతగా ఉందా మీకు?

గ్లాక్సోస్-డి®

అలసటను ఎదుర్కొనేందుకు

వెంటనే శక్తిని సమకూరుస్తుంది.

గ్లాక్సోస్-డి తో మీరు మామూలుగా మీ ఇంటి పనులు చేసుకునేందుకు సిద్ధం కావచ్చు. గ్లాక్సోస్-డి మీ శరీరానికి కావలసిన ముఖ్యమైన శక్తిని అందజేస్తుంది డాక్టర్లచే సిఫారసు చేయబడుతున్న గ్లాక్సోస్-డి, విటమిన్ డి, కాల్షియం, భాస్వరంతో బలపరచబడిన హైగ్రేడ్ గ్లూకోజ్.

గ్లాక్సోస్-డి అలసటను దూరం చేసి మళ్ళీ మీరు ఇంటి పనులు మామూలుగా చేసుకొనేందుకు కావలసిన శక్తిని సమకూరుస్తుంది.

గ్లాక్సోస్-డి®

కుటుంబానికంతటికీ ఇట్టే శక్తినిచ్చేందుకు.



dCA/GL 54/TL/Rev

ఈ బట్టలు సర్దుకోడమే కాస్త వుండిపోయింది వాసంతి ఈ సూటు వద్దమ్మా — బీరువాలో మరో లైటు బ్లూ సూటుంటుంది అది తే''

''బావా! చిన్నపిల్ల దానికేం తెల్సు — నేను తెస్తానుండు,'' అని చిరునవ్వుతో అరుణ సహాయం చేయనారంభించింది

అశోక్ పెదతల్లి దగ్గర కూర్చుని ఆమెను ఓదారుస్తున్నాడు ''దొడ్డమ్మా! అంత భయపడవలసింది ఏమీలేదు ఈ ట్రెయిను ప్రయాణాలకన్న విమాన ప్రయాణాలే సురక్షితం అనుకో''

''మళ్ళీ ఎప్పుడొస్తాడో! ఒక రోజు అంటే ఒక వారం చేసేస్తాడు''

''లేదమ్మా — నేను నాలుగు వారాలలో తప్పకుండా తిరిగివచ్చేస్తాను ఈ నెల కాలెండరు కాగితం చింపేలోగా నేను నీ ముందర ఉంటాను నేను మాట తప్పితే ఇకముందెన్నడూ నన్ను నమ్మకు — సరేనా ?'' అని వినోద్ తల్లికి నచ్చజెప్పేడు

''అవును అత్తయ్య — విదేశాలలో బావను ప్రేమించి అట్టే పెట్టుకునేవాళ్ళు ఎవరూ ఉండరు అక్కడంతా తెల్లదొరసాన్లు ఈ నల్ల ఇండియన్ ఎవరిక్కావాలి!'' అని పరిహాసమాడింది

''ఏయ్ అరుణాదేవి — నేను నీ కళ్ళకు నల్లగా ఉన్నానా! నా తమ్ముణ్ణి చూసిన కళ్ళతో నన్ను చూడగానే నీకు రంగులు కొంత గాఢంగా అగుపిస్తున్నట్లున్నాయి కదూ!''

దాంతో అందరూ నవ్వేసేరు వినోద్ నవ్వేసినా అతడి ముఖంపై పలుచని ఛాయలు పడ్డాయి లావణ్య విషయం పరోక్షంగా రాగానే అతడి మనస్సు కాస్త బాధపడింది ఆమె జ్ఞప్తితో అది గమనించిన అరుణ, అశోక్ మనస్సులో వినోద్‌యందు ఎంతో సానుభూతితో ఊగిపోయేరు మరి ఆ ప్రస్తావన తేదల్చుకోలేదు

కమలాదేవి ముఖం వాడిపోయింది

''వివాహం చేసుకుని వినోద్ ఎక్కడకు వెళ్ళినా నాకంత బాధ ఉండకపోను — నాకు తోడుగా కోడలుండునుకదా!''

''అమ్మా! మళ్ళీ కథను మొదటికి తేకు''

''దొడ్డమ్మా — నువ్వేమీ చింతించకు అన్నయ్య విదేశాలనుండి తిరిగిరాగానే ప్లేను దిగగానే నేనే ఓ చక్కని అమ్మాయిని తెచ్చి బేగంపేట విమానాశ్రయంలోనే పెండ్లి జరిపించేస్తాను అప్పుడు భార్యతోనే ఇంట్లోకి అడుగు పెడ్తాడు — సరేనా ?''

''ఉండవయ్యా—నీ మాటలు మరీ చోద్యం!'' అని కమలాదేవి చిరునవ్వు నవ్వింది

ఇంతలో వినోద్ సామాను సర్దుకోడమైంది రెండు సూటుకేసులలోను బట్టలు సర్దుకున్నాడు ఒక బ్రీఫ్‌కేసులో కావల్సిన కాగితాలను, న్యూసు పేపర్లను, ఓ రెండు నవలలను పెట్టుకున్నాడు

డ్రయివరు వచ్చి కారును సిద్ధంచేసేడని చెప్పేడు వినోద్ తన చేతి వాచి చూసుకుని — 'అవును టైమయింది మనం ఎయిర్‌పోర్ట్‌కి పోదాం'' అన్నాను డ్రయివరు శామ్యూలు ఆ రెండు సూటుకేసులను తీసుకునివెళ్ళి కారులో పెట్టేడు

జీవిత మాధుర్యం

వెనుక సీటులో వినోద్, కమలాదేవి, వాసంతి కూర్చున్నారు అశోక్, అరుణాదేవి అశోక్ కారులో బయలుదేరేరు

* * *

రెండవ తారీఖు ప్రొద్దున్న గోదావరి ఎక్స్‌ప్రెస్‌లో రాజభూషణం, విశాలాక్షి, లావణ్య సికిందరాబాదు స్టేషనులో దిగేరు

''ఏమండీ ముందర మనం దగ్గర్లోని ఓ మంచి హోటలుకి పోయి, స్నానంచేసి బట్టలు మార్చుకుని ముస్తాబై వినోద్ ఇంటికి వెళ్ళడం మంచిదనుకుంటా — ఇలా వెళ్ళలేంకదా'' సరేనని రాజభూషణం టాక్సీని పిలిపించి తమ వెంట తెచ్చిన సామాన్లను టాక్సీలో పెట్టించి దగ్గర్లో వున్న ఓ మంచి హోటలుకి పొమ్మన్నాడు లావణ్యకు ఆలస్యమవుతున్నకొద్దీ దిగులు, ఆతృత ఎక్కువౌతున్నాయి

''అమ్మా! మనం మరీ ఆలస్యంచేస్తే అతను వెళ్ళిపోతారేమో! త్వరగా వెళ్ళాలమ్మా,'' అని తొందరచేసింది అందరూ స్నానాలుచేసి, టిఫిను తీసుకుని, మంచి బట్టలు కట్టుకుని హోటలు నుండి బయటపడేసరికి పదిగంటలైంది విశాలాక్షి లావణ్యకు మంచి సిల్కుచీర ఇచ్చి కట్టుకోమంది వాళ్ళ పరిస్థితి మెరుగుపడ్డాక పెద్దమ్మాయికి వినోద్ వున్న రోజులలోనే బోసిగా తిరగడం బాగుండదని రెండు జతల గాజులు, చెవులకు జుంకాలు, మెడలో గొలుసు కొని వేసింది లావణ్యను బాగా ముస్తాబుచేసి తృప్తిచెందింది

అందరూ టాక్సీలో వినోద్ బంగళాకి చేరేసరికి, వినోద్ వాళ్ళు విమానాశ్రయానికి వెళ్ళిపోయేరని తెల్సింది లావణ్య ఆరాటం ఎక్కువైపోయింది ఆ టాక్సీలోనే అందరూ ఎక్కి బేగంపేట విమానాశ్రయానికి పోనివ్వమన్నాడు టాక్సీని అందరి మనస్సులలో ఒకటే ఆవేదన, వినోద్ విదేశాలకు వెళ్ళేముందు తాము కలియగలమో లేదోనని

వినోద్ విమానాశ్రయం చేరి అక్కడ కౌంటర్‌లో తన ప్రయాణం చెక్‌చేసుకునేసరికి నందనరావు అక్కడకు చేరేడు మామయ్య తనకు వీడ్కోలు చెప్పడానికి విమానాశ్రయానికి వచ్చినందుకు వినోద్ సంతోషించేడు

అశోక్ వినోద్‌ని గమనిస్తున్నాడు వినోద్ అందరితో మాట్లాడుతున్నా, మర్యాదకు నవ్వుతున్నా, అతడి కళ్ళు లావణ్యకోసం వెతుకుతున్నాయి వినోద్ అంతర్యంలో లావణ్య వస్తుందన్న ఆశ మిణుకు మిణుకు మంటున్నది వినోద్‌లో తగినంత ఉత్సాహం లేదు లావణ్య జవాబు వ్రాయకపోవడం అశోక్‌కి ఆశ్చర్యంగా ఉంది ఇంతలో స్పీకర్‌లో ప్లేను సిద్ధంగా వుందని ప్రయాణీకులందర్నీ ప్లేను ఎక్కమని కోరుతూ ఎనౌన్సుమెంటు వచ్చింది కమలాదేవి కళ్ళు ఒత్తుకుని కొడుక్కి వీడ్కోలిచ్చింది

ఇంతలో బయట టాక్సీ ఆగింది లావణ్య, విశాలాక్షి గబగబ లాబీలోకి వచ్చేరు ప్లేను దగ్గరకు వెళ్ళబోతున్న వినోద్ దూరాన్నుంచి తొందరగా వస్తున్న లావణ్యను చూసేసరికి, అతడి హృదయం ఆనందంతో ఉప్పొంగింది అందరి మధ్యనుండి నడచి ముందుకు గబగబా అడుగులు వేసి చేతులు జాచేడు ఒక్క పరుగులో లావణ్య వినోద్‌ని చేరి వినోద్‌ని గాఢంగా కౌగిలించుకుంది అందరూ ఆ దృశ్యాన్ని చూసి సంభ్రమ ఆశ్చర్యాలను పొందేరు

''నా మూర్ఖత్వాన్ని క్షమించండి మీరు లేందే నేను బ్రతకలేనండీ,'' అని లావణ్య కన్నీరు కార్చనారంభించింది

''లావణ్యా! ఏడవకు — మన ఘర్షణంతా మర్చిపో నీమీద నాకేమీ కోపంలేదు నువ్వే నా ప్రాణం లావణ్యా! ఊరుకో, చూడు అందరూ మనల్ని ఎలా వింతగా చూస్తున్నారో! మావాళ్ళందర్నీ నీకు పరిచయం చేస్తానుండు'' ఈలోగా విశాలాక్షి, రాజభూషణం అక్కడికి వచ్చేరు

వినోద్ అందరివైపు తిరిగి — ''అమ్మా! ఈమే లావణ్య — నీకు కాబోయే కోడలు నేను తిరిగివచ్చేవరకు నీకు తోడుగా నీదగ్గరే ఉంచుకో రాజభూషణంగారూ వచ్చే నెల పెండ్లికి ముహూర్తం పెట్టించండి అమ్మా - ఈయన లావణ్య తండ్రి రాజభూషణంగారు ఈమె లావణ్య తల్లి విశాలాక్షిగారు''

''మిగతావారిని నేను పరిచయం చేస్తాను,'' అని అశోక్ ముందుకు వచ్చేడు ఈలోగా లావణ్య కమలాదేవి పాదాలను తాకి నమస్కరించింది తను ఊహించుకున్నదానికంటే అందంగా అపరంజి బొమ్మలాగున్న లావణ్యను చూసి కమలాదేవి సంతోషంతో లావణ్య తల నిమిరింది

''నేను అశోకవర్ధనుణ్ణి, వినోద్ తమ్ముణ్ణి ఈమె నా సతీమణి అరుణాదేవి ఇతను నా మామగారు నందనరావుగారు''

ఆఖరుసారిగా స్పీకరునుండి హెచ్చరిక వచ్చింది, ప్రయాణీకులందర్నీ వెంటనే ప్లేను ఎక్కమని, ప్లేను బయలుదేరనున్నదని వినోద్ లావణ్య చేతుల్ని మృదువుగా ముద్దులాడి, అందరికి బైబై చెప్పేసి ఆనందంతో ప్లేను వద్దకు వెళ్ళిపోయేడు విశాలాక్షి, రాజభూషణం ఆనందంతో కళ్ళు చెమర్చగా కృతజ్ఞతాపూర్వకంగా వినోద్‌కి నమస్కరించేరు


''పదమ్మా లావణ్యా—మనింటికి పోదాంపద,'' అని కమలాదేవి ఆప్యాయంగా ఆ చక్కని కోడలుపిల్ల చేతిని అందుకుని కారువైపుకు ఠీవిగా నడిచింది ఆమె ఆహ్వానంపై కాఫీ తీసుకునేందుకు అందరూ కమలాదేవిగారి ఇంటికి బయలుదేరేరు

(అయిపోయింది)

అంకితం

అమ్మలగన్న అమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ, తల్లి మాయమ్మ' యైన నా ఇలవేలుపు కనకదుర్గమ్మకు నా యీ తొలి కానుక భక్తితో సమర్పిస్తున్నాను — *రచయిత్రి*

మిరమిట్లు గొల్పే తెలుపు
చూడగానే
అందరి నోట ఒకే మాట...



ఇది తప్పక

డెట్

డిటర్జెంట్

బిళ్ల వుతుకే



Shilpi DM 30A/79 Tel

సాయంత్రం బజారుకి వెళ్ళి బాబీ కోసం బొమ్మలు కొన్నాడు. ఇంటికి వచ్చేసరికి బాబీ నిద్ర పోతున్నాడు లేవగానే బొమ్మలు చూపించాలి అనుకున్నాడు. కీ ఇస్తే తిరిగే బొమ్మలంటే బాబీకి మహా సరదా. అవి తిరుగుతుంటే వాడు చప్పట్లు కొడుతూ సంబర పడటం ఊహించుకుంటున్నాడాయన

ట్రక్ ముందుకి, వెనక్కి పోతూనే ఉంది.

చటుక్కున ఒక పసిగొంతు దెబ్బ తిన్నట్లు కేక—

ఆ పైన అతి సన్నగా మూలుగు -

గుండె ఆగిపోతుంటే ట్రక్ దిగి వెనక్కి వచ్చాడు.

బాబీ ఎప్పుడు నిద్రలేచి బయటకు వచ్చాడో ట్రక్ బాక్ చేస్తుంటే, చక్రం క్రింద నలిగిపోయాడు

మాంసం ముద్దలా, రక్తం స్రవిస్తూ పడివున్నాడు మట్టిలో

బాబీ కేకవిని ఆ క్షణాన్నే కొడుకు, కోడలు కూడా బయటకి వచ్చారు

విషయం అర్థం చేసుకున్న కొడుకు లోనికి పరిగెత్తాడు, డాక్టరుకు ఫోన్ చేయటానికి.

కోడలు ఒక్క పరుగున బాబీ వద్దకు వచ్చింది ఏడుస్తూ

"హనీ! బాబీ! ఏమయిందిరా నీకు? లేవరా!" అని వెక్కి వెక్కి ఏడుస్తున్నది.

ఇది ఒక పాంథశాల

(18 వ పేజీ తరువాయి)

చటుక్కున స్థాణువువలె నిలబడి ఉన్న మామగారివైపు మళ్ళింది ఆమె దృష్టి.

"దుర్మార్గుడా! నా బిడ్డ ప్రాణం హరించావు! నిన్ను నా యింటలో చేరనివ్వటం పొరపాటయింది! నువ్వు హంతకుడివి!" కసిగా అరవసాగింది.

డాక్టర్లు వచ్చారు. అంబులెన్సులు వచ్చాయి. కాని వీటి అవసరమూ లేని లోకానికి అప్పటికే వెళ్ళిపోయాడు బాబీ

కొడుకు రెండు చేతుల్లో ముఖం దాచుకొని మట్టిలో కూలబడ్డాడు

కోడలి కడుపు మంట అసహజమేమీ కాదు. కాసేపు కసిగా అరుస్తూ కాసేపు ఏడుస్తూ ఉంది ఆమె

షాక్ నించి తేరుకోలేక పోతున్నాడు ఆ వృద్ధుడు. చిన్నగా కొడుకు ప్రక్కనే కూర్చున్నాడు.

బిడ్డ చనిపోవడం ఒక బాధ దానికి కారణం తానవటం మరొక బాధ గుండెలు పిండేసే బాధ.

కోడలి మాటలు ఈటెల్లాగా గుచ్చుకుంటున్నాయి.

కొడుకు తలెత్తాడు. 'వాడు మా బిడ్డే కాదు, నీ మనుమడు కూడా .. వాడు తెలుసు' అన్నట్లు చూస్తాడేమోనని చిన్న ఆశ.

ఊహూ ..

అతని ముఖంలో నూ ద్వేషమే

విధివశాత్తూ మనుమడిని కోల్పోయాడు మరొక విధంగా కొడుకుని కోల్పోయాడు.

బాబీ చిన్నారి బుగ్గను ఒక్కసారి చేత్తో నిమిరి, లేచి నడిచేశాడు

ఏవేవో ఊళ్ళు తిరుగుతూ గడిపాడు కొన్నాళ్ళు ఎక్కడ తిరిగినా, ఏం చేసినా బాబీ మృతదేహం, కొడుకు కళ్ళలోని అసహ్యం వెంటాడుతూనే ఉన్నాయి.

సాంత్వన దొరుకుతుందేమోననే ఆశతో ఇండియా వచ్చాడు. మనది కర్మభూమి అని పేరు పొందిన దేశం మన ఫిలాసఫీ ఏదయినా ఓదార్పు ఇస్తుందేమోనని వెతుకుతూ వచ్చాడు"

కథ వింటున్న సంధ్య కళ్ళలో నీళ్ళు తిరిగాయి.

"అతనికి మన దేశంలో ఏదయినా సాంత్వన లభించిందా ?"

"లభించిందనే అంటాడు దేనికీ మనం బాధ్యులం కాము, అనే కర్మ సిద్ధాంతం అతని మనసుకి కొంత ఊరటనిచ్చింది. మెడిటేషన్, గీతా పఠనం రెగ్యులర్‌గా చేస్తాడు పంజాబ్‌లోని ఓ మారుమూల పల్లెలో ఉంటూ, అక్కడి పిల్లలకు చదువు చెప్తూ, పల్లెవాసులకు సాయం చేస్తూ ప్రశాంతంగా జీవితం గడుపుతున్నాడు"

"పాపం !"

"మానవుడిగా పుట్టాక కష్టాలనేవి తప్పవు సంధ్యా ? ఇతరుల కష్టాలకే నువ్వు చలించిపోయి కన్నీళ్ళు పెట్టుకుంటున్నావే— నీకే ఓ కష్టం ఎదుర్కోవలసివస్తే ఏం చేస్తావు ?" అన్నాడు విజయ్

"కొండంత మొగుడివి నీవుండగా నాకిక కష్టాలు ఎదుర్కోవటమేమిటి ? భార్య మల్లెపూవయితే భర్త రక్షకపత్రంలా ఏ ఆపద రాకుండా చూసుకోవాలి-" నవ్వి

"అసలు భర్తలవలననే ఎన్నో కష్టాలు భార్యలకి. కట్టుకుని తాగివచ్చి సంసారం గుల్లచేసే వాళ్ళు మోజు తీరిపోయాక వదిలేసి మరో పెళ్ళి చేసుకునేవాళ్ళు ... కర్మకాలి యవ్వనంలోనే భార్యను విధవను చేసేవాళ్ళు ..."

సంధ్య కళ్ళల్లో నీళ్ళు కారిపోతున్నాయి.



రామ్‌కో విశ్వాసం:

ప్రపంచ విపణి వీధుల్లో మేలు రకానికి మాత్రమే స్వాగతం లభిస్తుంది.

ఏమాత్రం నాణ్యత లోపించినా తిరస్కరింపబడుతుంది. [illegible] ఇప్పటికే అనేక గల్ఫ్ దేశాల్లో రామ్‌కో నిర్మాణ పరికరములు [illegible] ఆర్డర్లను అందుకోవటానికి, కొనుగోలుదారులను పొందటానికి మా అధునాతన జ్ఞానము తోడ్పడుతున్నది. ఎగుమతి ఎంతో పోటాపోటీగా జరుగుతున్న విదేశీ విపణి వీధుల్లో మేము అధిగమించవలసిన [illegible] సాంకేతిక స్థితిగతులను, కొనుగోలుదారుల అవసరాలను గురించి లోతుగా అర్థం చేసుకోగల స్తోమతు మాకు వుండటము. అక్కడి కొత్త పరిస్థితుల్ని అవగాహన చేసుకోవటానికి, తరచుగా కంపెనీ సీనియర్ అధికారులు విపణి వీధుల్ని దర్శిస్తుంటారు. అందువల్లనే మేము మా ఎగుమతి ఆర్డర్లను ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించ గలుగుతున్నాం. ప్యాకింగు నుండి [illegible] వరకు, రామ్‌కో వారి ఉన్నత ప్రమాణాలు కొనుగోలుదారుల మెప్పును పొందగలుగుతున్నాయి. ఈ విశ్వాసానికి ఆధారం మా ఆర్డరు పుస్తకాల్లోనే వున్నది!



సదరన్ ఆస్బెస్టాస్ సిమెంట్ లిమిటెడ్
39, అణ్ణా సాలై, మద్రాసు-600 002
కార్యాలయములు: బెంగళూరు ● విజయవాడ ● హైదరాబాదు ● కొచ్చిన్ ● పూనే.
ఫ్యాక్టరీలు అరక్కోణం (తమిళ నాడు), కరూరు (కర్ణాటక)

Ramco
ఆస్బెస్టాస్ సిమెంట్ రేకులు మరియు ఇతర పరికరములు

RCL SAC 10 A 78 TE

ఇది ఒక పాంథశాల

"ప్లీజ్, అలా మాట్లాడవద్దు..." బొంగురుగా ఉంది స్వరం.

ఆశ్చర్యపోతున్నట్లు చూశారు వాళ్ళు.

"ఊరికే డిస్కషన్ కోసం అన్నాను సంధ్యా! సారీ! పర్సనల్ మీనింగ్‌తో అనలేదు" క్షమించమన్నట్లు చూశాడు సునీల్.

"సంధ్యా ... ఊరుకోవూ ... ఏమిటది సిల్లీగా ?" ఆప్యాయంగా కళ్ళు తుడిచాడు విజయ్

"ఊహల్లో కూడా నేను అలాంటిది భరించలేనండీ! మీరు మాత్రం ఎప్పుడూ ఆ మొగుళ్ళలా చేయవద్దు!"

"ఛ! ఊరుకో!"

"అంతా సినిమాకి వెళ్దాం లేవండి" బలవంతంగా అందరినీ లేపాడు రవి

వాతావరణం కాస్త తేలికయింది ఇంటికి తాళం పెట్టి బయల్దేరారు

వెళ్ళాలనుకున్న సినిమాహాలు బయటే హౌస్‌ఫుల్ బోర్డ్ ఎదురయింది పబ్లిక్ గార్డెన్స్‌లో కొంచెంసేపు గడిపివద్దామని వెళ్తుంటే ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ వద్ద చిన్మయానంద స్వామి ఉపన్యాసాలు ఆ రోజు మొదలవుతున్నట్లు బోర్డ్ కనిపించింది.

"ఆయన లెక్చర్స్ రేపట్నించి అనుకున్నాను నేను వినాలి" అన్నాడు విజయ్.

"నేనూ వస్తాను" అంది సంధ్య.

విజయ్ ప్రభావంవల్లనేమో ఆమెకీ ఆధ్యాత్మిక విషయాలలో ఆసక్తి మొదలయింది.

సునీల్‌కి, రవికి ఆ లెక్చర్స్‌కి వెళ్ళాలని లేదు సోలాంగ్ చెప్పి ముందుకు సాగిపోయారు.

విజయ్, సంధ్య లోనికివెళ్ళి వెనకటి వరుసకపైన కూర్చున్నారు. అప్పటికే ఉపన్యాసం జరుగుతున్నది – ఆయన 'భజగోవిందం' శ్లోకాలు కొన్ని వివరిస్తున్నారు.

"సత్సంగత్వే నిస్సంగత్వం
నిస్సంగత్వే నిర్మోహత్వం
నిర్మోహత్వే నిశ్చలతత్వం
నిశ్చలతత్వే జీవన్ముక్తి"

మంచివారితో స్నేహం వలన, ఆశలు, భ్రమలు తగ్గుతాయి. ఆశ, భ్రమ తగ్గటం వలన ప్రాపంచిక విషయాలపై అనుబంధం తగ్గుతుంది. వైరాగ్య భావం పొందటం వలన ఆత్మానందం కలుగుతుంది. ఈ

ఆత్మానందం వలన జీవించి ఉండగానే ముక్తి కలుగుతుంది

నీలోను, నాలోను, అందరిలోను పరమాత్మ స్వరూపం ఉంది. సుఖంలోను, దుఃఖంలోను ఒకే విధమైన మనసుతో ఉండగలిగేవాడే తనలోని ఈ పరమాత్మను గుర్తించగలడు నీలోని ఆత్మ స్వరూపమే నీ లాంటి మనిషిలోను ఉంది అలాంటి ప్రేమిస్తే నిన్ను ప్రేమించుకున్నట్టే! అలాగే ద్వేషిస్తే, నిన్ను ద్వేషించుకున్నట్టే..." ఇలా సాగిపోయింది ఆయన ఉపన్యాసం

సంధ్య మనస్సంతా అనిర్వచనీయమైన ప్రశాంతత నిండినట్టే అయింది.

విజయ్ మనసులో స్వగతం ఏవేవో ప్రశ్నలు, సందేహాలు. అతనికి మతంలో పరిపూర్ణమైన నమ్మకం లేదు, అలాగని అపనమ్మకమూ లేదు "కలడు కలడనేవాడు కలడో లేడో" అన్నట్టు ఉంగి అతని మనస్థితి. చిన్న విషయాలే మననం చేసుకుంటూ, సంధ్యతో డిస్కస్ చేస్తూ గడిపాడు చాలా సేపు.

4

స్వీట్స్ తీసుకువచ్చింది నిర్మల. "ఫస్ట్ సెమిస్టర్ ఫస్ట్ క్లాసులో ప్యాసయిన సందర్భంలో" అంటూ సంధ్యకు, విజయ్‌కి, అక్కడే ఉన్న రవికి ఇచ్చింది

అంతా కంగ్రాచ్యులేషన్స్ చెప్పి సంతోషం ప్రకటించారు

"ఇంకొక ఆరునెలలు కష్టపడితే కోర్సు పూర్తవుతుంది!" అంది నిర్మల. "అసలు సెకండ్ సెమిస్టర్ చాలా కష్టం అంటారు. మీటింగ్స్‌కి వెళ్ళటం, మినిస్టర్స్ మొదలగు వారిని ఇంటర్‌వ్యూ చేయటం, రిపోర్టులు వ్రాయటం ఇవన్నీ ఉంటాయి."

"అయితే, నిర్మలగారూ ఈ కోర్సు అయితే వార్తా పత్రికలలో ఉద్యోగాలు తేలికగా వస్తాయా మీకు?"

"అలా ఏమి ఖచ్చితంగా చెప్పలేం. నా మటుకు నేను ఫ్రీలాన్స్ జర్నలిస్టుగా రాస్తూ వివిధ పత్రికలకు పంపాలని ఉంది. అయినా ఏదైనా సంస్థలో జాబ్ వస్తే కొన్నాళ్ళు చెయ్యటమూ మంచిదే—అనుభవం వస్తుంది" చెప్పింది నిర్మల

"మీకు ఈ లైను ఎలా ఎన్నుకున్నారో?"

"నాకు మొదట్నుంచీ ఫ్రాంక్‌గా మాట్లాడటం, నిర్మొహమాటంగా వ్యవహరించటం అలవాటు సమాజంలో స్త్రీ స్థానం గురించి నాకెన్నో రెవల్యూషనరీ భావాలున్నాయి. నా అభిప్రాయాలు వ్యక్తపరచటానికి నాకు తోచిన మార్గాలు తెలుసుకు రావటానికి జర్నలిస్టుగా అవటం ఉత్తమమనిపించింది. 'కలానికి' చాలా శక్తి ఉంటుంది సుమండీ!"

"మామూలుగా పెళ్ళి చేసుకొని సంసారం సాగించటంలో మీకు తృప్తి కనిపించదా?!" అడిగాడు రవి.

"ఊహూఁ... ఉద్యోగం చేయాలని, ఆర్థికంగా నిలదొక్కుకోవాలని—భర్తపైన కూడా—ఆధారపడరాదని నా కోరిక నాలుగు గోడల మధ్య ఉండి తృప్తి పడటం నా స్వభావానికే విరుద్ధం, విహంగంలా రెక్కలు జాపుతూ విహరిస్తూ స్వేచ్ఛగా గడపాలనిపిస్తుంది. పెళ్ళి అనే ఇన్స్టిట్యూషన్ మంచిదే—కాదనను! కాని మానసికారోగ్యానికి ఇంట—లెక్చ్యువల్ లైఫ్ కూడ అవసరం ప్రతి వ్యక్తికీ! నాకు నచ్చిన వ్యక్తి దొరికిననాడే పెళ్ళి చేసుకుంటాను. పెళ్ళి చేసుకున్నా ఉద్యోగం చేస్తాను— ఇద్దరమూ ఇంటి బాధ్యత సమానంగా పంచుకుంటాం— అటువంటి దాంపత్యం ప్రాక్టికల్‌గా కుదరదనుకుంటే పెళ్ళే మానేస్తాను...ఒక అపరిచిత వ్యక్తిని నాన్నగారు వరుడిగా వెతికి, కట్నం ఇచ్చి, కన్యాదానం చేస్తే నేను భరించలేను!" ఆవేశంగా ఉద్రేకంతో నిర్మల ముఖం కాంతివంతం అయింది.

మెచ్చుకోలుగా చూస్తూ వింటున్నాడు రవి—

సంధ్య, విజయ్ వాళ్ళని వదిలేసి వంటగదిలో పేరాదు ఉప్మా చేసే ప్రయత్నంలో ఉంది సంధ్య విజయ్ సాయం చేస్తున్నాడు.

"పచ్చిమిరపకాయలు, అల్లం సన్నగా ముక్కలు చేసి, ఇవ్వండి— అయ్యో ఇదేం ముక్కలండీ? ఇంత పెద్దవా?" విసుక్కుంటూ మళ్ళీ అన్నీ తరిగింది.

"జీడిపప్పు ఒలపమంటె ఇలాగా? సగం పైగా తినేశారు! ముందు మీరు అవతలకి వెళ్ళండి నేను అయిదు నిమిషాల్లో టిఫిన్ చేసి తెస్తానుగా"

"నువ్వు ఒక్కదానివీ కష్టపడుతుంటే నేను కబుర్లు చెప్తూ కూర్చోలేను-డియర్! సాయం చెయ్యనివ్వు—" మరొక జీడిపప్పు నోట్లో వేసుకున్నాడు విజయ్.

జీడిపప్పు ప్లేటు లాక్కొంది సంధ్య.

"సిగ్గు లేకపోతేసరి-సాయంట పైగా!" కోప్పడింది లతన్ని.

"మొగుణ్ణి ఇంతలేసి మాటలు అనవచ్చునా? పాపము వచ్చును బాలా, లెంపలు వేసుకొనుము త్వరగా!" నాటక ఫక్కీలో అన్నాడు

"జీడిపప్పు అంతా తినేస్తే తమరికి పాపంరాదు కాబోలు!" ఇంకా జీడిపప్పు మీద వదలలేదు సంధ్యని.

"బేలా, ఏది శాశ్వతము? జీడిపప్పు గురించి అంతగా చింతించుట అవివేకము!

* లోకం పోకడ *

"షిఫ్ట్ సిస్టమ్ కావాలి"
"సరే"
"ఓ. టి వుండాలి"
"సరే"
"ఓ టి రేటు పెంచాలి"
"ఆలోచిస్తాం"
"సెలవులు కావాలి"
"నో .. నో... అది సాధ్యం కాదు."
అందుకే కాబోలు 'సూర్యుడు'
తన సీటులోంచి లేచిపోయి
చాలా సేపయింది.
ఆకాశం వింతగా వుంది
సూర్యుడు లేక—చంద్రుడు రాక
కాల దుర్వినియోగం చేస్తున్న
గుమస్తాగిరి సీటులా
'చంద్రుడు' వచ్చే వేళయిందని
కాబోలు,
సైరన్ అరచి అరచి ఆగిపోయింది
ఓ టి ఏలాగూ వుంది
అంత టెంచన్‌గా
సీటులోకి ఎవరొస్తారు ?
ఆమూల టీ కొట్లో కూర్చొని
బీడీ కాలుస్తున్నాడు చంద్రుడు
నిదానంగా.
తను వచ్చే సూచన లాబోలు
తనకన్నా ముందుగా తన పొగ
పీటు చేరు తోంది

— జంధ్యాల నాగేశ్వర రావు

వీడి, మరిరెండు వర్షాలు ఇటు రానిమ్ము."

ఇంక నవ్వాపుకులేక పోయింది సంధ్య. ఆమె కిలకిలా నవ్వుతుంటే 'వెన్నెలజల్లు' అనుకున్నాడు విజయ్ ముగ్ధుడై.

మీ వంటవాడే వెనకటికి 'అన్నాడట' — "అన్నమయితే నేమిరా సున్నమయితే నేమిరా... అందుకే ఈ పాడు పొట్టకు అన్నమే వేద్దాం మురా..." చిన్నగా రాగం తీసింది.

"డూయెట్లు పాడుకుంటున్నారా? రావచ్చునా?" అంటూ వచ్చింది నిర్మల.

ప్లేట్లలో ఉప్మా సర్దింది సంధ్య.

"రవీ! ఇక్కడికే వచ్చి టిఫిన్ తీసుకో" కేకేశాడు విజయ్.

"ఉప్మా చాలా బాగుంది" కాంప్లిమెంట్ చేశాడు రవి, మరికాస్త పెట్టించుకుంటూ.

"ఎప్పుడూ ఇంత బాగుండదురా! ఇవ్వాళ నేను హెల్ప్ చేయటం వలన—" గర్వంగా చెప్పాడు విజయ్.

"అన్నీ అబద్ధాలు!" కోపంగా అంది సంధ్య.

"ఊరికే అన్నాను కాని అసలు మా సంధ్య చేయి పెడితే చాలు, ప్రతిదానికీ అమృతం రుచి వస్తుంది." సంధ్య కోపానికి భయపడుతున్నట్లు ప్లేటు మార్చాడు విజయ్.

"చదువుతున్నది హోమ్ సైన్సు కదా? వంట ఎందుకు రాదు!" అన్నాడు రవి.

ఇది ఒక పాంథశాల

"కలెక్టర్ చెప్పుకున్న ప్రకారం మానేసి, అమ్మని అడిగి అన్నీ తెలుసుకున్నాకే దాని వంట బాగుపడిందిలెండి రవిగారూ!" నవ్వుతూ అంది నిర్మల.

"మీకూ వంట వచ్చునా?" [illegible] అడిగాడు రవి.

"అది వంట వచ్చిన మొగాడినే చేసుకుంటుంది రివల్యూషనరీ దాంపత్యంలో అలాగే ఉంటుంది. అంతే కదక్కా?" అంది సంధ్య.

"నాకు వంట బాగా వచ్చును నిజం!" అన్నాడు రవి.

"ఒక క్వాలిఫికేషను సరిపోయింది!"

చిత్రంగా రవిని చూసింది సంధ్య. అతనికి నిర్మలపట్ల ఆకర్షణ ఉన్న విషయం తను ఇదివరకే గమనించింది, కాని ఇలా బయట పడటం ఇదే మొదటిసారి!

చటుక్కున నిర్మల వైపు చూసింది. ఎప్పుడూ సూటిగా చూస్తూ మాటకు మాట జవాబిచ్చే నిర్మల తల దించుకుని ఉంది. ముఖం ఎర్రగా అయింది. స్పూన్‌తో ఊరికే ఉప్మాని కలుపుతున్నది.

"సునీల్ రాలేదెందుకనో ఈ రోజు?" టాపిక్ మారుస్తూ అంది సంధ్య.

"నిన్ననే వాళ్ళ మీనా దగ్గిర్నుంచి లెటర్ వచ్చింది. ఈ రోజంతా ఆ లేఖను పారాయణ చేయటమే అందుకని" జవాబిచ్చాడు రవి.

"ఇంకెన్నాళ్ళని తెలే వాళ్ళ కష్టాలు — విరహాలు — ఇంకో ఆరునెలలు మరి అయితే!" విజయ్.

"ఒకరి మీద మనస్ఫూర్తిగా ప్రేమ కలిగితే ఆరు నెలలు కాదు కదా ఆరు రోజులు — ఊహూ, ఆరు గంటలు — దూరంగా గడపాలన్నా కష్టంగా ఉంటుంది!" అన్నాడు రవి.

"ఆ మాట వెనుక అర్థం ఉంది! నీకెలా తెలుసు, బ్రహ్మచారివి?"

"ఊరికే అన్నాను" తప్పించుకోబోయాడు రవి.

"అందరివీ ఫలహారాలు అయిపోయినట్లున్నాయే? వదినగారికి మళ్ళీ నాకు పెట్టటం శ్రమా—" అంటూ ప్రవేశించాడు సునీల్.

"నీకు నూరేళ్ళాయుష్షు సునీల్... ఇప్పుడే నీ గురించి మాట్లాడుకుంటున్నాం" ఆహ్వానించాడు రవి.

"నేను వెళ్తానింక..." లేచింది నిర్మల.

"అప్పుట్నుంచీ నాకూ పనుంది... బస్ స్టాండు వరకూ నేను వస్తాను" అంటూ రవి కూడా వెళ్ళిపోయాడు.

సునీల్, విజయ్ కబుర్లు చెప్పుకుంటుంటే, అక్కను గురించి ఆలోచనలో పడింది సంధ్య.

* * *

అజంతా ఎక్స్‌ప్రెస్ వేగంగా పోతున్నది. విజయ్ కిటికీలోనుంచి బయటకు చూస్తున్నాడు. ఇంకా బాగా చీకటి పడలేదు. సాయంకాలపు చల్లని గాలి ముఖాన్ని స్పృశిస్తుంటే హాయిగా ఉంది.

తమ ఎదురుగా కూర్చున్న కుటుంబాన్ని చూస్తున్నది సంధ్య. ఏదో మాట్లాడుకుంటున్నారు భార్యాభర్తలు. ఇద్దరు చిన్న పిల్లలు అందంగా ఉన్నారు. ముచ్చటగా ఉన్న ఆ పాపలను దగ్గరకు పిలిచింది సంధ్య. పెద్దపాప హుషారుగా వచ్చింది. చిన్నపాప సిగ్గుగా చూస్తూ అక్కడే కూర్చుంది.

బుట్టలోనించి బిస్కెట్లు తీసి వాళ్ళ చేతుల్లో పెట్టింది సంధ్య. "నీ పేరేమిటి?" హిందీలో అడిగింది.

"నా పేరు పూర్ణిమ. మా చెల్లి ప్రతిభ. నేను ఒకటో క్లాసు. మా చెల్లెమో లోవర్ కేజీ" అడగకుండానే అన్నీ చెప్పింది.



ఇది ఒక పాంథశాల

"తర్వాత నీపేరేమిటి ఆంటీ?" అనికూడా అడిగింది.

"గడసుపిల్లే" అని నవ్వుతూ 'సంధ్య' అని చెప్పింది.

"నీ పేరు బాగుంది!" ముద్దుగా అంది పాప.

"నీ పేరూ బాగుంది!" అంటూ పాపని ఒళ్ళో కూర్చోబెట్టుకుంది సంధ్య.

"మేము మా అమ్మమ్మగారి ఊరు వెళ్తున్నాం! అక్కడ చెరకు రసం తాగుతాను తెలుసా?"

నవ్వింది సంధ్య "చెరుకు రసం నీ కిష్టమా?"

"బంతిపూలు కూడా ఎంతో ఇష్టం. మా అమ్మమ్మ వాళ్ళ యింట్లో బోలెడు బంతిపూలు" మనోనేత్రం ముందు అమ్మమ్మగారిల్లే కనిపిస్తున్నది పాపకి "అక్కడ మన్నీ ఉంది–ఎవరో తెలుసా?"

"తెలీదమ్మా!"

"మన్నీ అంటే ఆవుదూడ. దాని మెడలో చిన్నగంటలు ఉంటాయి. పరిగెడుతుంటే ఘల్లు ఘల్లు మంటాయి. నేను దానితో ఆడుకుంటాను!"

ఏవేవో కబుర్లు చెప్తున్నది పూర్ణిమ.

"మిమ్మల్ని విసిగిస్తున్నదా? ఒట్టి వాగుడుకాయ" నవ్వుతూ అంది పాప వాళ్ళమ్మ.

సంధ్య ఒళ్ళోనించి చెంగునదూకి అమ్మ దగ్గరకు పరిగెత్తింది "అమ్మా, ఆంటీని కూడా అమ్మమ్మ వాళ్ళ యింటికి తీసుకు ఎళ్దామా?"

"అలాగే" అందావిడ.

"అంకుల్, నువ్వూ వస్తావా?" విజయ్‌ని ఓ నిమిషం ఆగి తనే "అమ్మమ్మ వాళ్ళ యింట్లో వాకిళ్ళు పొట్టిగా ఉంటాయి. మా నాన్న తలకి ఎప్పుడూ తగులుతూ వుంటాయి. నీవు నాన్న కంటే పొడుగ్గా ఉన్నావు... దూరి రావాలి! దూరగలవా?"

అంతా నవ్వేశారు ఆ మాటలకు. "తెలివైన పిల్ల" మెచ్చుకుంది సంధ్య.

కాస్సేపటికి ఆ కుటుంబం పై బెర్తుల మీదకు వెళ్ళి పడుకున్నారు.

సంధ్య, విజయ్ క్రింది బెర్తులపైన ఎదురెదురుగా పడుకున్నారు.

"నాకు పాపలంటే ఎంతో యిష్టం! మన యింటికి పాపవచ్చేది ఎప్పుడంటావు?" చిలిపిగా అడిగాడు విజయ్.

"ఎవరయినా కని, పెంచి, స్నానం చేయించి, అన్నం పెట్టి, షోకులు చేస్తే కాస్సేపు ఆడించమంటే నాకు ఇష్టమే. కాని నేనే కనాలంటే– పెంచాలంటే– ఊహుఁ, ఇప్పుడే కాదులెండి!" జవాబిచ్చింది సంధ్య.

ఆమె మాటలు వినవల్లే, "నాకు ముగ్గురు అమ్మాయిలవి, ముగ్గురు అబ్బాయిలవి ఇవ్వాలి. మన యిల్లంతా పిల్లలతో కళకళలాడాలి!"

"మొత్తం ఆరుగురేనా? కనీసం డజను యినా ఉండాలండీ!" కొంటెగా అంది.

"నేను సీరియస్‌గా చెప్తున్నాను సంధ్యా. వచ్చే ఏడు ఈ టైమ్ కల్లా ఫస్టు బేబిని ఇచ్చేయాలి నాకు" ఆర్డర్ వేస్తున్నట్లు అన్నాడు.

"ప్రస్తుతానికి డిస్క్రషన్ వాయిదా వేస్తున్నాం; నిద్రపొండి" తిరిగి ఆర్డర్ వేసింది.

"చిత్తం!" భయభక్తులు నటిస్తూ కళ్ళు మూసుకున్నాడు విజయ్

మురిపెంగా అతని ముఖాన్ని చూస్తూండగానే ఎప్పుడో సంధ్యకి నిద్ర పట్టేసింది.

(ఇంకా వుంది)


పై వారమే! కొత్త సీరియల్


రాగరేఖలు

మాధవపెద్ది పుణ్యశీలాప్రసాద్

ప్రారంభం!

never say no
to
NOVA





*Artificially flavoured

ఫాలాక్షుని డైరీ

చెట్టెక్కి కూర్చున్న ఖైదీ!

విజయవాడ డిస్ట్రిక్ట్ జైలులోని ఓ ఖైదీ ఉన్నట్టుండి ఓ చెట్టెక్కి, అక్కడ నుంచి దిగనన్నాడట. దింపడానికి ప్రయత్నిస్తే పైకి పోతానన్నాడట. కారణం ఏమనడుగుతే తనను జైల్లో పెట్టినప్పుడు తన దగ్గరున్న వస్తువులు పోలీసులు లాక్కున్నారని, అవన్నీ తిరిగియిస్తేగాని దిగేదిలేదని చెప్పి అలాగే ఆరుగంటలు చెట్టుమీదే కూర్చున్నాడట. ఇక చేసేది లేక ఆ వస్తువులన్నీ తెచ్చి అతనిముందు పెడితే అదదీ అంటూ దిగాడట — వీడు అసాధ్యుడా!

సుఖానికి డబ్బు!

సౌత్ ఆఫ్రికాలో విలియమ్ పిడ్జాన్ స్మిత్ అనే ఆయన తన భార్య నుంచి విడాకులు కోర్టుకు కోరాడట. కారణం ఏమయ్యా అంటే తన భార్య ప్రతిరాత్రీ పక్కమీద తనకు సుఖాన్నివ్వడానికి డబ్బు అడుగుతోందని, వేశ్యలా బేరం చేస్తోందని ఫిర్యాదు చేస్తున్నాడట. ఈ కేసు విచారించిన జడ్జిగారు భార్యాభర్తల మధ్య సంబంధంలో డబ్బు అడగడం నేరంగాదని తీర్పుచెప్పారట — హార్నీ!

అందంలో రహస్యం!

కేరళనుంచి కోయంబత్తూరు వస్తున్న బస్సులో ఓ యువతి అతిసుందరంగా, నాజూకుగా సన్నగా వుండి, చూడ్డానికి అద్భుతంగా వుందట. కారణం ఏమిటాని చూస్తే బొడ్డునుంచి పై భాగానికి క్రింది భాగానికి పొందుకుసగలేదు తొడలు వుంటే ప్రదేశ మంతా చాలా ఎత్తుగా వుందట. పోలీసులు ఆమెను నిర్బంధించి, ఏమిటీ వింత అని అడిగితే నేను చీరలో ప్యాంటు వేసుకున్నాను. ఏం? తప్పా అని నిలదీసిందట. చీరలో ప్యాంటు విడ్డూరమేగాని, "తప్పుకాదని ఒప్పుకున్న పోలీసులామె తుంటిమీద లాఠీతో చిన్నగా కొడితే టంగ్ మని శబ్దం వచ్చిందట. లోపల బ్రాందీ, విస్కీ బుడ్లు బోలెడు పెట్టుకుందటా — అందరాంగి — పోలీసులామెను అరెస్టుచేసి తీసుకు పోయారట.

పెళ్ళికూతురుకు కట్నం!

బిజాపూరుకు చెందిన బస్వాలా అనే గ్రామంలోని ఒకాయన కూతురును పెళ్ళి చేసుకోడానికి పెండ్లికొడుకు ముహూర్తం టైముకు తన వూర్నుంచి బయల్దేరి బస్వాలాలో దిగాడట. అదే టైముకు మరో పెళ్ళికొడుకు కూడా దిగాడట. తను పెళ్ళాడబోతున్న అమ్మాయినే పెళ్ళి చేసుకోడానికి వచ్చిన మరో పెళ్ళికొడుకును చూసి మొదటి పెళ్ళికొడుకు ఎగిరిగంతేశాడట. ఇంతా చేస్తే ఆ పెళ్ళికూతురు తండ్రి ఇద్దరు పెళ్ళికొడుకుల దగ్గరా కట్నం గుంజాడట. ఇదేమిటంటే "డబ్బు" అని "ఏం! డబ్బు చేదా?" అన్నాడట నిలదీస్తే — వాడి పాడుగా!

అంతా మనుషులే!

మన రాజ్యం ఏలుతున్న యీ పద్దెనిమిది నెలల్లో రాజద్రోహం, ప్రజాద్రోహం వంటి నేరాలారోపింపబడి నాలుగువందల యాభైమంది ఉరి తీయబడ్డారు. వాళ్ళంతా మనుష్యులు కారా? భుట్టో ఒక్కడేనా మనిషి అన్నాడట పాకిస్తాన్ జియావుల్హక్!

వడ్డీలేని వ్యాపారం!

కువైట్‌లో ముస్లిమ్ మత నిబంధనలననుసరించిన "కువైట్ ఫైనాన్స్ హౌస్" అనే ఓ బ్యాంకు ముస్లిములు స్థాపించారట. ఈ బ్యాంకులో దాచుకున్న డబ్బుకుగాని, అప్పుగా తీసుకున్న డబ్బుకుగాని వడ్డీ లేదట. ముస్లిమ్ మతంలో డబ్బు వడ్డీకివ్వరాదన్నది స్పష్టమట —

వేశ్యకి ఆదాయం పన్ను!


తన వ్యాపారాన్ని కూడా ప్రభుత్వం గుర్తించి గౌరవించాలని, ఆదాయపు పన్నులశాఖ వారు తన ఆదాయాన్ని విచారించి తనకూ ఆదాయపుపన్ను విధించాలనీ ఫ్రెంచికి చెందిన జాక్వెలిన్ ట్రొప్పర్ అనే వేశ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిందట. ఆ విజ్ఞప్తిని మన్నించిన ఫ్రెంచి ఇంటర్నల్ రెవిన్యూ శాఖ గత నాలుగు సంవత్సరాల కాలంలో జాక్వెలిన్ ఆదాయం విచారించి, తేల్చి ఆ ఆదాయానికి రెండు లక్షల యాభైవేల రూపాయలు పన్ను కట్టాలని లెక్క తేల్చి పంపిందట. ఈ పన్ను (మనడబ్బులో రెండులక్షల యాభైవేల రూపాయలు) భారానికి వెన్ను విరిగినట్లయినా, ఇంతపన్ను కట్టేటంత ఆదాయం వచ్చిందంటే గనీమాలుగు సంవత్సరాలూ మంచంమీదే వుండి వచ్చేపోయేవారిని పక్కలోనకా వుంచుకుంటూ వుండి వుండాలి. ఇది సాధ్యమా అని ఆశ్చర్యపోతూ, ప్రభుత్వానికి రంగంలో ప్రవేశం లేక, ఆదాయం ఎలా, ఎంత, ఎంతను వుంటుందో లెక్కలు కట్టడంలో పొరపడింది అంటోంది.

భార్య తన బట్టలు ఉతకలేదని ఉరి తీసుకున్న భర్త!

కొత్తాపూరుకు చెందిన దివ్యశ్‌వాలి అనే గ్రామంలో కొత్తగా పెళ్ళయిన పెళ్ళికొడుకు తన భార్యను తన బట్టలు వుతకమంటే నేనేం నీ పని మనిషినా! పని మనిషిని పెట్టుకోలేనివాడివి పెళ్ళెందుకు చేసుకున్నావూ అవటాని ఆవిడ అవమానించేసిందట. దాంతో మనస్సు విరిగి అతను దూలానికి వురేసుకుని ప్రాణాలు తీసేసుకుని, అవనికి ముందే కారణం ఓ వుత్తరంలో వ్రాసి భద్రపరిచాడట.

పని మనిషి అఘాయిత్యం!

కలకత్తాలో ఒక బ్యాంకులో పనిచేస్తున్న 26 ఏళ్ళ ఆమె తనకు ప్రభుత్వం కేటాయింపులో దొరికిన వాయిదాల పద్ధతి బంటిని శుభ్రపరచు కోడానికి తలపెట్టి, పని మనిషిని కూడా ఆరోజు తనతో వుండమన్నదట. ఇద్దరూ పనిచేస్తున్న మధ్యలో ఏదో తప్పుమాట తేడా వచ్చిందన్న కోపంతో ఆ పనిమనిషి స్పృహతో ఆమె నెత్తిన ఒక్క పెట్టు పెట్టిందట. ఒకే దెబ్బతో ఆ యిల్లాలు చనిపోయిందట.



సామెతల కథలు

ఆషాఢభూతి

అమాయకంగా ఉండి, నమ్మించి మోసపుచ్చే వాళ్ళను ఆ పేరుతో పిలుస్తుంటారు.

దేవశర్మ ఒక కపట సన్యాసి. సర్వస్వంగ పరిత్యాగిలా, ఊరూర తిరుగుతూ, ప్రజలకు గొప్ప భక్తుడిలా సూక్తులు చెప్పుతూ, చాలా డబ్బు సంపాదించాడు. ఆ డబ్బును ఒక బొంతలో దాచి, దాన్ని విడిచిపెట్టకుండా కప్పుగుని తిరుగుతూండేవాడు. ఈ పిసినారి వ్యవహారాన్ని ఒకడు పసికట్టాడు. ఆ డబ్బును ఎలాగైనా కొట్టేయ్యాలని, అతడు దేవశర్మవద్ద శిష్యుడిగా చేరాడు. ఆ శిష్యపుంగవుని పేరే ఆషాఢభూతి.

ఆషాఢభూతి గురువుగారి అడుగులకు మడుగులొత్తుతూ, అతడుచెప్పే ప్రతిదానికీ పరమానందభరితుడైపోతూ తలూపుతూ, అమాయకుడిలా నటిస్తూ, నమ్మినబంటులా ప్రవర్తిస్తూ గురువుగారి పాదశుశ్రూష చేస్తుండేవాడు.

ఒకనాటి రాత్రి, యిద్దరూ ఒకరి యింటిలో నిద్రచేసి, మరునాడు, మరొకచోటుకు వెళుతుండగా. దోవలో 'గురువుగారూ, నా తప్పును క్షమించండి, రాత్రి మనం నిద్రచేసినవారి యింటి గడ్డిపరక నా బట్టలకు అంటివచ్చినది. యిప్పుడే చూసాను. పరుల ఆస్తి గడ్డిపరకైనా ఆశించగూడదని, అపహరించకూడదనీ, మీరు చెలవిస్తుంటారు. మీ ఆజ్ఞ అయితే వెళ్ళి యిచ్చి వస్తా" నని వెళ్ళి అక్కడెక్కడో కొంచెం సేపుండి తిరిగి వచ్చాడు.


అప్పటినుండీ గురువుకు శిష్యునిపై చాలా నమ్మకం ఏర్పడింది తను మరాగాలేక మోస్తున్న తన బొంతను పట్టుకోమని శిష్యునకు అప్పగించాడు ఒక రోజునవాళ్ళు అడవిగుండా ప్రయాణం చేస్తున్నారు. చెరువొకటి కన్పించగా, తానువెళ్ళి కాలకృత్యాలు తీర్చుకొస్తానని చెప్పి బొంతను శిష్యునికి అప్పచెప్పి గురువు వెళ్ళాడు.

అక్కడ రెండు పొట్టేళ్ళు అతిఘోరంగా పోట్లాడుకుంటున్నాయి. ఆ ప్రదేశం రక్తమయముగుంది. ఆ రక్తాన్ని చూసిన నక్క ఆశాశ పోయి, రెండు పొట్టేళ్ళమధ్యపడి చచ్చిపోవటం, గురువుగారు ఆలస్యం చేసాగా, అదిచెప్పి అత్యాశకుపోగూడదని హితబోధ చేయటానికి శిష్యుణ్ణి పిల్చాడు జవాబు లేదు. విడిచిపెళ్ళిన స్థలానికి వచ్చాడు. శిష్యుడూ లేడు, బొంతాలేదు కాని ఆషాఢభూతి పేరు మాత్రం నిల్చిపోయింది మోసకారి పేరుగా.

— పద్మావతీ గంగాధర్

---

18 5–1979 శుక్రవారం మొదలు
24 5–1979 గురువారం వరకు



మేషం:— వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. వారం మధ్యలో మీ తెలివికి వస్తువులు పోవచ్చును. వికారాలు యేర్పడతాయి. వారం ఆఖరులో వృత్తి వ్యాపారాలు అనుకూలాలంగా ఉంటాయి. స్త్రీలకు — ఆరోగ్యం బాగుండదు. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

వృషభం:— ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. వారంఆఖరులో ప్రయాణాలు తగ్గించాలి. స్త్రీలకు - కుటుంబ వ్యవహారాల్లో శ్రమ పెరుగుతుంది. దైవకార్యాలు నెరవేరతాయి.

మిథునం:— వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు. స్థిరాస్తివ్యవహారాలు బాగుంటాయి. ఆర్థిక సౌఖ్యం లభిస్తుంది. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. స్త్రీలకు — ఆరోగ్యం బాగుంటుంది. శుభకార్యాల విషయంలో మాకాలత లభిస్తుంది.

కర్కాటకం:— వృత్తిలో యొవగిని విశేషంగా విస్తరం లేదు. ప్రయాస కలుగుతుంది. వారం మధ్యలో మీ కార్యక్రమాలు బాగుంటాయి. వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. స్త్రీలకు — కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంగారు.

సింహం:— మీ ఆలోచనలు ఫలిస్తాయి. వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులు కల్సుకొంటారు. వారం మధ్యలో అందోళన కలుగుతుంది. సాహసిక వ్యవహారాల్లో నష్టం రాగలదు. వారం ఆఖరులో వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. స్త్రీలకు — ఆరోగ్యం బాగుండదు. సాటివారిలో గౌరవం లభిస్తుంది.

కన్య:— మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. సాటివారితో వాద ప్రతివాదాలుతగవు. రావలసిన డబ్బు అందుతుంది. ప్రయోజనం గల సంభాషణలు జరుపగలరు. వారం ఆఖరులో మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. స్త్రీలకు — కుటుంబవ్యవహారాలు బాగుంటాయి. వడంబరం కోసం వ్యయం చేస్తారు.

తుల:— సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. మిత్రుల సహాయం లభిస్తుంది. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. వృత్తిలో సాటివారి పోటీ పెరుగుతుంది. భాగస్వామ్యంతో కలిసి చేసే వ్యాపారాలు లాభిస్తాయి. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. దైవకార్యాలు నెరవేరతాయి.

వృశ్చికం: — ఆర్థిక వ్యవహారాల్లో ముగుపాటాలు తగవు. సాటివారిలో గౌరవం లభిస్తుంది. వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. ఇతరుల నిమిత్తం శ్రమ పొందవలసి వస్తుంది. స్త్రీలకు — శుభకార్యాలు చేస్తారు. వంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

ధనుస్సు:— వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు. మీ సుంవితనమే మీకు యిబ్బందిని కలిగిస్తుంది. ఉద్యోగంలో గౌరవంబాగుంటుంది. విద్యావైజ్ఞానికరంగాల్లో మీ కృషి రాణించగలదు. స్త్రీలకు — ఆరోగ్యం బాగుంటుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మకరం:— ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. సంతోషకరమైన వార్తలను వింటారు. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. వారం ఆఖరులో మీ కార్యక్రమాలు అడావుడిగా ఉంటాయి. స్త్రీలకు — కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. సాటివారిలో గౌరవం లభిస్తుంది.

కుంభం:— ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. విదేశ ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రముఖజనంగల పరిచయాలు ఏర్పడతాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. ప్రయాణాలు లోచనలు చేస్తారు.

మీనం:— విదేశ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. చికాకులు ఏర్పడతాయి. వాటం మధ్యలో వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. బంధుమిత్రులను కలుసుకుంటారు. విదేశ ప్రయత్నాలకు తగిన ఫలితం లభిస్తుంది. రావలసిన ధనం వసూలవుతుంది. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. ఆర్థిక వ్యవహారం బాగుంటుంది.

—మహేష్

స్త్రీల సంఖ్య పెరిగింది

మన రాష్ట్రంలో పురుషుల కన్న స్త్రీల సంఖ్య ఎక్కువ అని విశ్వసనీయవర్గాలు. [illegible] ప్రస్తుతం మన రాష్ట్రంలో స్త్రీల సంఖ్య 106. దేశం మొత్తంలో పురుషుల [illegible] ప్రకారం 1827 [illegible]. [illegible] అని విశ్వసనీయవర్గాలు. స్త్రీల [illegible] రాష్ట్ర ప్రభుత్వం తీసుకొన్న చర్యల ఫలితం అని. స్త్రీలు ఎవరి సహాయమూ [illegible] ఈ వృత్తిని [illegible], ఆ [illegible] [illegible] ఇప్పుడు ఏర్పాటు చేసింది ప్రభుత్వం. [illegible] 59 [illegible] మహిళల ప్రోత్సాహం [illegible]. శ్రీశైలం, [illegible], గోదావరి లోయ ప్రాంతాలలో [illegible] ఉన్నాయి. ఈ [illegible] శ్రీ [illegible] తెలిపారు.

శ్రీ జగ్జీవనరామ్ హెచ్చరిక!

[illegible] ఏప్రిల్ 15వ తేదీన రక్షణమంత్రి శ్రీ జగ్జీవనరామ్ ప్రారంభోత్సవం చేస్తూ, [illegible] [illegible]. [illegible] [illegible] అని హెచ్చరించారు. [illegible] [illegible] అప్రమత్తులై [illegible]. ప్రతి దేశీ [illegible] [illegible] [illegible] [illegible]. ప్రభుత్వానికి అండగా [illegible] రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ [illegible] [illegible] ప్రాంతంలో [illegible] [illegible] [illegible] [illegible] పరిశ్రమలు [illegible] [illegible]. [illegible] కుటుంబ [illegible] [illegible]. [illegible] [illegible] ముఖ్యఅతిథిగా [illegible]. [illegible] చెయిర్మన్ [illegible] [illegible] ప్రాంతంలో స్వాగతం చెప్పారు.

హైదరాబాదు నోట్‌బుక్

రెండు అమృతపు గుటకలు!

ఏప్రిల్ రెండవ వారంలో జంటనగరాల సంగీతప్రియులు రెండు అమృతపు గుటకలు మింగారు. బి. హెచ్. ఇ. ఎల్. మహిళా సంక్షేమ సంఘం సాంస్కృతికోత్సవంలో ప్రఖ్యాతగాయని శోభాగుర్టూ హిందూస్తానీ గాత్రసంగీతం ఒక గుటక, రవీంద్రభారతిలో ఆనందశంకర్ సంగీత నృత్యాలు రెండవ గుటక. సుప్రసిద్ధ లలితకళా విమర్శకులు శ్రీ [illegible] అప్పట్టు [illegible] భారతత [illegible] నుంచి వెల్లువడిన మధురనాదం చెవులకు తాకి [illegible] ఆకట్టుకొని ఆనందపరవశులను చేసింది సహృదయులను. ప్రాచ్య పాశ్చాత్యసంగీతాల సమ్మేళనంతో మధుర వాద్య ధ్వని వినిపిస్తుండగా, భారతీయ నృత్యాలు కనులపండువయినాయి. వినికి బంగారుపూత పెట్టిన [illegible], ఇవి సహృదయుల హృదయాలలో చెరగనిముద్ర వేసింది. [illegible] [illegible] విని ఏదీ రాణించదు.

హైదరాబాద్‌కు ఎయిర్ బస్!

ఇకపోతే అధునాత డీలక్స్ [illegible] బాధ లేకుండా హాయిగా ఢిల్లీ, బెంగుళూరులకు వెళ్ళి రావచ్చు. ఢిల్లీ—హైదరాబాద్—బెంగుళూరు ఎయిర్ బస్సు ఏర్పాటు చేయడంతో. ఇండియన్ ఎయిర్‌లైన్స్ ఈ బస్సు సర్వీస్ ఏప్రిల్ 15వ తేదీన ప్రారంభమయింది. ఈ బస్సులో ఒక చిన్న పూరింటి జనాభా, —దాదాపు 300 మంది— ఎక్కవచ్చు. ఈ బస్సు సర్వీసు వల్ల బెంగుళూర్కి రాకపోకలకు విమానయాన సౌకర్యం కలిగింది.

శ్రీమతి జమున సత్యభామ

ఈనెల [illegible] రంగంలో ప్రవేశించిన రంగస్థల కళాకారులు అక్కడి జాగారణానికి అలవాటు పడి, రంగస్థలం అలవాటు మరచిపోవడం సహజం. రంగస్థల నటులకు లేని సౌకర్యాలు చలనచిత్ర నటుల కున్నాయి. వారికి గొంతు అక్కరలేదు. తెరమీద నటన కూడ అక్కరలేదు. గొంతుకు డబ్బింగుంటుంది. తెరమీద నృత్యానికి [illegible]. ఆవిధంగా [illegible] అదృష్టం. ఏటువంటికీ అభివాదం కొందరు నటీనటులు శ్రీ నాగభూషణం, శ్రీమతి జమున వంటి వారు. జమున స్వయంగా ఏప్రిల్ 15న తేదీన లాల్ బహదూర్ [illegible] స్టేడియంలో ప్రదర్శించిన సత్యభామాపరిణయం నాటకం దీనికి తార్కాణ. ఈ నాటకంలో పురుషపాత్రలను కూడా స్త్రీలే ధరించడం. సత్యభామగా శ్రీమతి జమున తమకీర్తి నిలుపుకొన్నారు. శ్రీకృష్ణుడుగా కాంచన, వసంతకుడుగా మమత, [illegible] రమాదేవి, రుక్మిణిగా సుజాత, జాంబవతిగా వరలక్ష్మి కలిసి కట్టుగా నటించి రాణింపజేశారు. నారదుడుగా నటించిన సుమిత్ర నారద పాత్రకు న్యాయం చేసి, [illegible] చలనచిత్ర నటీమణులు [illegible] నిరూపించారు. ప్రఖ్యాత ధ్వన్యనుకరణ విద్వాంసుడు శ్రీ నేరెళ్ళ వేణుమాధవ్ ప్రయత్నం తప్పకుండా ఉంది. ముఖ్యఅతిథి ఆర్థికమంత్రి శ్రీ రాజారాం [illegible] అభినందించారు. [illegible] [illegible] [illegible] నృత్యకళాకారుడు శ్రీ గంగాధర్ [illegible]. ఈ ప్రదర్శనం ఆంధ్రప్రదేశ్ [illegible] [illegible] [illegible] అధ్వర్యాన [illegible] [illegible] ఏర్పాటు చేశారు.

ఈ ప్రశ్న!

"నా జీతం ఎంతమో?" అని అడిగారు ఎవరు ఒకరిని. "ఆడవాళ్ళ వయస్సు, మగవాళ్ళ జీతం అడగ రాదని మర్యాద తెలియదా మీకు?" అని ఎదురు ప్రశ్న వేసి [illegible] తప్పించుకోవాలనుకున్నారు. "అడిగితే తప్పేముంది. నా జీతం 698రూపాయలు" అన్నారు. "అదేమి జీతమండీ, [illegible] [illegible] [illegible]" అని వ్యాఖ్యానించారు శ్రోతలు.

— తిరుమల రామచంద్ర

కె. డి. పి. — హైదరాబాద్

నాకు 20 సం.లు. 10 నెల.ల వయస్సు నుండి 'ప్రాంక్లైటిస్' అను వ్యాధితో బాధపడుతున్నాను. ఈ వ్యాధిని నాశనం చేసేందుకు మందులు వాడుతున్నా గాని, ... పూర్తిగా నివారణ కావటం లేదు.

నెత్తురు పరీక్ష, కఫ పరీక్ష, ఛాతి ఎక్స్‌రే — మొదలయిన పరీక్షలు చేయించి ఫలితాలను వైద్యునికి చూపించాలి.

ఇప్పుడు శరీరంలో ఎక్కడైనా అలర్జీ లక్షణాలు ఉన్నాయా అవి గమనించాలి.

పై పరీక్షల ఫలితాన్ని బట్టి చికిత్స చేయవలసి ఉంటుంది. ఏ కారణము లేకుండా రోగం రాదు! కారణాన్ని కనుగొని చికిత్స మొదలు పెడితే తప్పకుండా నివారణ మాత్రమే లభ్యమవుతుంది.

ఎస్. బి. బి. — మురపాక

నా వయస్సు 18 సం. లు. ... రోగంతో బాధ పడుతున్నాను. ... రోగాలతో ... ప్రత్యేకంగా ... నాకేమి చికిత్స (వ్యాయామం) వంటివి మంచి దంటారా? నాకేది ఏ విధంగా వాడాలి?

పూర్తి పరీక్ష చేయించుకోవాలి, ఏదైనా రోగాలు ఉన్నట్లయితే వాటికి తగిన మందులు వాడితే ఇబ్బంది ఉండదు. తగినంత ఆహారం, విశ్రాంతి, వ్యాయామం, ... కావలసి వస్తుంది?

వ్యాయామం గురించి శ్రీ ... గారికి వ్రాయండి.

జె. వి. ఆర్. — హైదరాబాద్

నా వయస్సు 24 సం. లు. రెండు సంవత్సరముల నుండి తొడలు, పిరుదులు ... దురదగా ఉంటున్నది. చాలా మందులు వాడాను. కాని ఫలితము కన్పించలేదు.

ఇది ఒక ఫంగస్ వలన ఏర్పడుతుంది.

దీనికి గ్రైసోవిన్ మాత్రలు రోజుకి ఆరు చొప్పున వరుసగా 20 రోజులపాటు వాడవలసి ఉంటుంది.

అండర్‌వేర్స్ మొదలయిన వాటిని బాగా నీళ్ళతో ఉడికించి శుభ్రపరచి తిరిగి వాడవలసి ఉంటుంది. ఈ రోగం ఉన్నవారు వారి గుడ్డలను వేరుగా శుభ్ర పరచుకోవాలి. ఒక్కొక్కసమయంలో ఈ చికిత్సను 30 రోజులపాటు పొడిగించవలసి ఉంటుంది.

ఎస్. కె. పాల్. — ...

నా వయస్సు 45 సం. లు. బరువు 75 కె.జి.లు నాకు 3 సం.ల నుండి పాదాలు తిమ్మిర్లు, నొప్పితో చాలా బాధపడుతున్నాను. పాదాలు రెండు ...

డాక్టరు సలహాలు

... మూత్రంలో చక్కెర ఉన్నదీ లేనిదీ పరీక్షించి తెలుసుకోవాలి. అలాగే రక్తంలోగ్లూకోజు ప్రమాణం ఎంత ఉన్నదీ తెలుసుకోవటం మంచిది.

ఈ పరీక్షా ఫలితాలననుసరించి వైద్యులు చికిత్స చేస్తారు.

పై ఫలితాలు ఎక్కువగా వ్యాధిని ... మొదలయిన ... వైద్యుల చేత చేయించుకోవటం, ఆహారంలో ఆకుకూరలు, పాలు ఎక్కువగా తీసుకోవటం, మలబద్ధకం రాకుండా చూసుకోవటం అవసరం.

— డా॥ కె. వెంకటేశ్వరరావు

"ప్రపంచంతో ప్రణయకలహం"

— రాబర్ట్ ఫ్రాస్ట్

ఈ శతాబ్ది ప్రజాకవి, కీ. శే. రాబర్ట్ ఫ్రాస్ట్ కవిత్వం ఆయన జీవితానికొక దర్పణం వంటిది.

"విడవిచ్చిన ఆకులు మళ్ళామళ్ళా పుట్టి రాలిపోతుంటాయి . . . ." అని రచించిన మహాకవి ప్రకృతి రహస్యాన్ని, జీవిత రహస్యాన్ని ఎంత లోతు వరకు గ్రహించాడో తెలుసుకోగలం.

అంతులేనట్లు కన్పిస్తున్న, "పునరపి జననం, పునరపి మరణం" నుంచి మానవుడికి మోక్షం సిద్ధించడమెలాగా? ఇందుకు ఫ్రాస్ట్ సూటిగా సమాధానం చెప్పడం లేదు. మోక్ష సాధనకు పూర్వం మానవుడు జనన మరణాలనే అనంత యాత్ర సాగించవలసి ఉన్నదనీ, గమ్యస్థానం అగమ్యగోచరమైనదనీ, అయినప్పటికీ ఈ యాత్ర సాగించి తీరాలని ఆయన తలపోసి ఇలా వ్రాశాడు.



"ఇది అందమైన అగాధమైన మహావనం, దీనిలో ఎన్ని ఆకర్షణలున్నప్పటికీ నా విద్యుక్త ధర్మాలు ఎన్నో ఉన్నాయి. కన్ను మూసేముందు నడవవలసిన దూరం చాలా ఉన్నది."

ఈ కర్మ సిద్ధాంతమే ఫ్రాస్ట్ విశ్వాసాలకు ఆధారం. ఆయన్ని అర్థం చేసుకోవాలంటే ఆయన్ని కర్మయోగిగా భావించాలి. ఈ అనంత ప్రయాణంలో ఉండే కష్టాలన్నీ ఆయనకు తెలుసు. అయినప్పటికీ, ముందుకు అడుగు వేస్తాడు. అంతకు తప్ప వేరే గత్యంతరం లేదు ఆయనకు. ఎందుకంటే, "అన్ని విశ్వాసాలు మానవుల బాధల నుంచే పుట్టుకొచ్చాయి. ప్రపంచంలో ఉన్నదంతా అన్యాయమే. మరి కొందరో అంటారేమో, అతడికీ అంతే. సంతోషకరమైనా సరే, విషాదమైనా సరే ఈ బాధ అనుభవించవలసిందేగా అన్నదే ప్రశ్న?" అని వ్రాశారు ఆయన.

ఫ్రాస్ట్ 1874 మార్చి 26న శాన్‌ఫ్రాన్సిస్కోలో జన్మించారు. ఆయన తండ్రి ఒక వార్తా పత్రిక సంపాదకుడు. ఫ్రాస్ట్ 11వ ఏట తండ్రి మరణించాడు. తల్లి ఉపాధ్యాయురాలుగా

అవీ...ఇవీ...అన్నీ

ఉండేది. ఆమె ఫ్రాస్ట్‌ను తీసుకొని, తన తండ్రి ఉన్న మసాచుసెట్స్‌కు వెళ్ళిపోయింది.

న్యూ ఇంగ్లండు అని ప్రఖ్యాతి వహించిన ప్రాంతంలో ఒక భాగమైన రమణీయ మసాచుసెట్స్‌లో ఫ్రాస్ట్ పెరిగి పెద్దవాడయ్యాడు. అందుచేత, ఆయన ప్రకృతి రామణీయకతను ప్రేమించాడు.

ఆయన మొట్టమొదటి పద్య గ్రంథం వెలువడడానికి 20 సంవత్సరాల పూర్వం నుంచి ఆయన ముఖ్యంగా వృత్తి వల్ల జీవించాడు. అప్పుడప్పుడు ఫ్యాక్టరీలో కార్మికుడుగాను, ఉపాధ్యాయుడుగాను, చిన్న వార్తాపత్రిక సంపాదకుడుగాను కూడా పని చేశాడు. అయితే, ప్రకృతి రమణీయకత ఆరాధించేవాడు కనుక ఏ పని చేసినా మళ్ళా మళ్ళా వ్యవసాయం వృత్తిలోకి వచ్చేవాడు.

అమెరికాలో సాహిత్యవేత్తలకు ఇచ్చే అత్యుత్తమ గౌరవంతో— పులిట్జర్ బహుమానం —

— ఆయన్ని అమెరికన్లు నాలుగుసార్లు సత్కరించారు. అమెరికన్ సెనేటు సభవారు ఆయన్ని గౌరవిస్తూ 1950లో ఒక తీర్మానం చేశారు కూడా. 1958లో ఆయన్ని కాంగ్రెసు లైబ్రరీకి కవిత్వ సలహాదారుగా నియమించారు.

1963 జనవరిలో ఈ మహాకవి శాశ్వతంగా కన్ను మూశారు.

ఫ్రాస్ట్ మానవకోటిని గాఢంగా ప్రేమించాడు. ఈ ప్రేమ చేతనే, ఆయన ఈ మానవకోటి మీద ప్రేమికునిలాగా కూడా ఆగ్రహించాడు. ఒక పద్యంలో ఆయన వ్రాసినదిది. "నా సమాధి ఫలకం ద్వారా నా చరిత్రను చెప్పవలసి వస్తే, దాన్ని క్లుప్తంగా— ప్రపంచంతో నేనాడిందొక ప్రణయ కలహం— అని వ్రాయిస్తాను."

[—కె. వి. సుబ్బయ్య]

వి వే క వా ణి

1975లో కారాగారంలో 'మీసా' క్రింద జైలులో సంవత్సరన్నర కాలం గడిపిన రాజకీయ వేత్త, విద్యాలయ నిర్వాహకుడైన శ్రీ కొమరగిరి కృష్ణమోహనరావు, హైస్కూలు బాలబాలికలకు బోధలు చేస్తూ, 'జైలు నుంచి వ్రాసిన విజ్ఞాన వ్యాసాల సంపుటం, వివేకవాణిలో మంచి ఉపయుక్తమైన నీతి చెప్పే విజ్ఞాన విశేషాలున్నాయి. మొత్తం ఆరు భాగాలుగల ఈ గ్రంథంలో 206 పుటలున్నాయి. ముఖచిత్రంగా స్వామి వివేకానందుని బొమ్మ వేశారు. అందరూ చదువదగ్గ ఈ పుస్తకం ఖరీదు 5 రూపాయలు. ప్రతులకు : జయప్రదా పబ్లికేషన్సు, 15—30 కాజీపల్లి, మచిలీపట్నం (కృష్ణా)కి వ్రాయవచ్చును.

పద్మావతీ పరిణయము

సంగీత రూపకము. అగ్నిభాంతి ప్రచురణ. రచన: శ్రీ చింతాపూడి వెంకటేశ్వర్లు, 28 పేజీలు. వెల : మూడు రూపాయలు. ప్రతులకు : శ్రీ టి. ఎస్. రావు, బుక్సు అండ్ స్టేషనరీ మర్చంట్ జగన్మోహన్ బుక్ సెంటర్, మెయిన్‌రోడ్, రాజమండ్రి : (తూ. గో. జిల్లా).

ఉదయ రేఖలు

కవితా సంకలనం : రచన : శ్రీ తిరుమల నరసింహాచార్యులు, శ్రీ పోరండ్ల మురళీధర్. 60 పేజీలు, వెల: 2 రూపాయలు. ప్రచురణ : నట రాజ కళా నికేతన్, వేములవాడ, జిల్లెళ్ళ శాఖ, కరీంనగర్ జిల్లా.

స్తోత్ర పంచకం

శ్రీ శృంగేరి శ్రీ విరూపాక్ష పీఠాధీశ్వరులు జగద్గురు శ్రీ శ్రీ నృసింహానంద భారతీయ మహాస్వామి విరచితమైన ఈ పుస్తకము శ్రీ మహాగణపతి, శ్రీ వెంకటేశ్వర, శ్రీ సింగ్రీవేశ్వర, శ్రీ మహాప్రస్థ లింగేశ్వర, శ్రీ కుమారస్తోత్రాలు ఉన్నాయి. 32 పేజీలు గల ఈ పుస్తకం వెల ఒక రూపాయి. ప్రతులకు : 1. ప్రఖ్యా సమీర కుమారదేవ, 17—ఎ, (10. 3—155), సరోజినీదేవి రోడ్డు, సికింద్రాబాద్. 2. చిగురుపాటి వెంకటశివయ్య, సెరపాలెం(పోస్టు), పత్తేనవల్లి తాలూకా, గుంటూరు జిల్లా.

శ్రీ లలితామృతలహరి

పద్య కావ్యము: రచన : విద్వాన్ పూడి వెంకటరామయ్య. 48 పేజీలు.వెల తెలియదు. ప్రతులకు. పి. శివకుమార్, 486, కొండమిట్ట, శ్రీకాళహస్తి.

శివానందలహరి

సంస్కృత మూలం : శ్రీ శంకరభగవత్పాదులు ఆంధ్రానువాదం : శ్రీ గుత్తం వెంకట సుబ్రహ్మణ్యం. 66 పేజీలు, వెల : మూడు రూపాయలు . ప్రతులకు : అనువాదకుని పేర, సాహితీ సమితి, వేదంవారి అగ్రహారం, నెల్లూరు.

డాక్టర్ కోట్నీస్ జీవన జ్వాల

రచన : శ్రీ కడియాల అమరసుందర్. 128 పేజీలు , వెల 5 రూపాయలు. ప్రతులకు, వివరాలకు : శ్రీ సి. భరతుడు, కన్వీనరు, డా. కోట్నీస్ మెమోరియల్ కమిటీ, బాటనీ డిపార్టుమెంట్, నాగార్జున యూనివర్సిటీ, గుంటూరు—522510. ప్రతులకు : జనతా ప్రచురణలు 10—1—17—2, శ్యామ్ నగర్, హైదరాబాద్ 500004.

నేతాజీ జీవించే వున్నారా?

ఇండియన్ ఫైర్ గేట్. రచయిత: శ్రీ మంతెన గంగాధరరావు, 160 పేజీలు, వెల 8 రూపాయలు ప్రతులకు రచయిత పేర, విష్ణు పబ్లికేషన్స్, ఇరగవరం—534217, తణుకు తాలూకా, పశ్చిమ గోదావరి జిల్లాకు వ్రాయాలి.

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press, Mallikarjuna Rao Street Gandhinagar, Vijayawada-3. Editor : S. Radhakrishna.



"అందగాడు"లో కమలహాసన్, శ్రీదేవి.

Regd. No. H/VJ-41 ANDHRA SACHITRA VARA PATRIKA